# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, నవంబరు 19, 2002

11వ శా. స. **IX** స. వాల్యూం -- IX సంబరు -- 1

శక సంవత్సరము - 1924, కార్తీకం - 28

**TUESDAY, THE 19th NOVEMBER , 2002**

**11 L.A. IX S. VOL-- IX No. - 1**

28- KARTIK , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( తొమ్మిదవ సమావేశము : ఏడవరోజు )
## మంగళవారము, నవంబరు 19, 2002
## సభ ఉ. గం. 8.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. ముఖ్యమంత్రి స్టేట్మెంట్
   ఏటూరునాగారం వద్ద జరిగిన బస్సు పేల్చివేత సంఘటన గురించి
3. ప్రభుత్వ తీర్మానము
   పీపుల్స్‌వార్ నక్సలైట్స్‌చే 18.11.2002న వరంగల్ జిల్లాలో బస్సు పేల్చివేతను ఖండిస్తూ

-------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, ఇన్నోసెంట్ ట్రైబల్ పీపుల్ చనిపోయారు. 30 మంది ట్రైబల్స్ నిన్న రాత్రి జరిగిన బ్లాస్టింగ్‌లో చనిపోయారు. దాని విషయమై మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం . దానిని వెంటనే యాక్సెప్ట్ చేసి డిస్కషన్‌కు అలౌ చేయాలి. ఇది మొదటిసారి కాదు, ఇంతకు ముందు కూడ అమాయక ప్రజలు చనిపోయారు. కాకతీయ ఎక్స్‌ప్రెస్‌ను తగలబెట్టారు. నిన్న బస్సును తగులపెట్టారు. ఇంకా చాల మంది హాస్పిటల్‌లో ఉన్నారు. ....

శ్రీ ఇ. దయాకర్‌రావు (వరదన్నపేట): మేడమ్ ఇంత కన్న దారుణ మైన సంఘటన మరొకటి లేదు. .....

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్): గవర్నమెంట్‌లో మీరే ఉన్నారు. అలా చెప్పడానికి మీకు సిగ్గు లేదు. .....

(తెలుగుదేశం సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం, అంతరాయం )

శ్రీ ఎం . ధర్మారావు (హన్మకొండ): మేడమ్, ఇది ఆషామాషీ విషయం కాదు. మీరు వెంటనే అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను యాక్సెప్ట్ చేయాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : మేడమ్ స్పీకర్, 30 మంది అమాయక గిరిజన ప్రజలు నిన్నటి బ్లాస్టింగ్‌లో చనిపోయారు. ఇది చాల అత్యవసరమైనది. దీని గురించి ఈ రోజు చర్చించాలి. ఇది మొదటిసారి కాదు, గతంలో కూడ ఇలాగే కాకతీయ ఎక్స్‌ప్రెస్‌ను కాల్చారు. చాల మంది అమాయక ప్రజలు చనిపోతున్నారు......

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా , గతంలో కాకతీయ ఎక్స్‌ప్రెస్‌ను ఇదే విధంగా కాల్చినపుడు ఇదే హౌజ్‌లో అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అలౌ చేసి, మిగతా కార్యక్రమాలను వదలివేసి డిస్కస్ చేసిన సందర్భాలున్నాయి. ఇది చాల సీరియస్ ఇష్యూ. మీరు అనుమతిస్తే, స్టేట్‌మెంట్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

డా. వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, వరంగల్ జిల్లా ఏటూరునాగారం దగ్గర జరిగిన సమస్య చాల తీవ్రమైన సమస్య. సభ్యసమాజం సిగ్గుతో తలదించుకోవాలి. అమాయక ప్రజలను మరీ ముఖ్యంగా గిరిజన ప్రజలను .....

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారు సబ్జెక్టులోకి వెళ్లకండి......

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఇదెంతో బాధాకరమైన విషయం . దీనికి సంబంధించి గవర్నమెంట్ వెంటనే స్టేట్‌మెంట్ ఇచ్చి, చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియా లేదా సంబంధిత రిలీఫ్‌ను ప్రకటించడం గాని చేయాలి. అదే విధంగా ఇటువంటి సంఘటనలు మళ్లీ మళ్లీ జరగకుండా ఏమేమి ఏర్పాట్లును ప్రభుత్వం చేయదలచుకొందో తెలుపుతూ వెంటనే స్టేట్‌మెంట్ ఇవ్వాలి. మొత్తం అసెంబ్లీ కన్సర్న్‌గా ఉంది. కాబట్టి ఒక కండోలెన్స్ మోషన్‌ను కూడ ఈ అసెంబ్లీ ద్వారా యునానిమస్‌గా పాస్ చేసుకొంటే బాగుంటుందని నా అభిప్రాయం .

శ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, నిన్న ఏటూరునాగారం దగ్గర జరిగిన సంఘటనలో 30 మంది అమాయక గిరిజన ప్రజలు చనిపోయారు. దాని గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం . ఇంకా చాల మంది హాస్పిటల్‌లో ఉన్నారు. చనిపోయిన వారిలో చాల మంది పేదవాళ్లు కూడ ఉన్నారు. వారి గురించి మాట్లాడాలి. హాస్పిటల్‌లో ఉన్న వారి గురించి మాట్లాడాలి. ఇంతకు ముందు కూడ ఇలాగే చేశారు. వెంటనే దీనిని తీసుకొని ప్రభుత్వం చేత స్టేట్‌మెంట్ ఇప్పించాలి. చనిపోయిన వాళ్ల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లింపు విషయంలో మిగతా విషయాల గురించి కూడ ప్రత్యేకంగా డిస్కషన్ చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అమాయక ప్రజల్ని చంపివేయడం అందరికీ చాల బాధాకరంగా ఉంది. ఇది ఎందుకు ఉత్పన్నం అవుతున్నదో ఒకసారి ఆలోచించుకోవాలి. ఉత్పన్నం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. కండోలెన్స్ మోషన్‌ను కూడ మూవ్ చేయవలసి ఉంది. గిరిజనులకు సంబంధించి ఈ రకమైన ఇబ్బందులు రావడం చాల దురదృష్టకరం. అన్ని రకాల దుర్మార్గ చర్యల్లో భాగంగానే ఇవన్నీ జరుగుతున్నాయి. కాబట్టి వీటి అన్నింటిని కూలంకషంగా చర్చించవలసిన అవసరం ఉంది . ఇటువంటి సంఘటనలు గురించి ప్రభుత్వం సరిగ్గా చర్చించకపోవడం వల్లనే ఇవన్నీ జరుగుతున్నాయని కూడ తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ......

(తెలుగుదేశం  సభ్యుల నుండి అంతరాయం  )

MADAM SPEAKER: The Adjournment Motion given notice of by Dr. Y.S.Rajasekhara Reddy garu and others regarding misuse of rice meant for food for work programme in the State and also with special reference to the rice meant for food for work which is illegally stored by the TDP leaders at a godown in Rahuluru village, Kandukuru mandal of Ranga Reddy district has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and another regarding non-disclosure of Agreements made with the World Bank and managed to get huge loans for various projects without taking the Assembly into confidence and without making it available in the web site for the public information has been disallowed.

There is another Adjournment Motion given notice of by Sri N. Indrasena Reddy and others regarding killing of innocent tribal and other passengers by PWD in the bus blast incident in Warangal distric.  This is allowed. ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వండి.

శ్రీ నోముల నరసింహయ్య : మేడమ్ 4200 వేల కోట్ల రూ.ల అప్పు  తీసుకొని వచ్చారు.  కాని ఒక్క పైస కూడ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టలేదు......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నిన్న జరిగిన .........

శ్రీ నోముల నర్సింహయ్య : అప్పుల  విషయంలో స్టేట్‌మెంట్‌ను ఇవ్వమనండి, హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోమనండి. ప్రజల్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోమనండి....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఇదేనా మీ చిత్తశుద్ధి ..........

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్ మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం .  దానిని ఎందుకు ఇచ్చామో మా అభిప్రాయం తీసుకోరా?  మా అభిప్రాయాన్ని తీసుకోవాలి. దటీజ్ ది  ప్రొసీజర్.   అరుపులు కేకలు కాదు.  మీ(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులనుద్దేశించి ) అరుపులు, కేకలకు నేను భయపడేవాడిని కాదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):  మేడమ్ చిన్న సబ్మిషన్

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఇంత కుటే అర్జంట్ అయిన విషయం ఏముంటుంది?  ఇక్కడ కూడ రాజకీయాలేనా? ప్రతి రోజు రాజకీయాలు చేసుకోవచ్చు.  కాని ఇది చాల సీరియస్ ఇష్యూ.  మనుష్యులు ఒక ప్రక్కన చనిపోతే,  మీకు బాధ లేదా? ఇంత పెద్ద సంఘటన జరిగినపుడైనా మీకు బాధ లేదా అని అడుగుతున్నాను.  ఏం మాట్లాడుతారు?  మీకు ఆవేదన ఉన్నట్లుగా లేదు.  రేపటి నుండి రాజకీయాలు మాట్లాడుకోవచ్చు ....

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : మేడమ్ మైక్ దొరికిందా కదా అని మాట్లాడటం కరెక్టు  కాదు.  మీరు నాకు పర్మిషన్ ఇచ్చారు. అయినప్పటికీ వారు మాట్లాడుతామంటే మేము ఏమి చేయలేం .

# ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

## ఏటూరునాగారం వద్ద జరిగిన బస్సు పేల్చివేత సంఘటన గురించి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఏటూరునాగారం దగ్గర చింతగూడెం వద్ద నిన్న రాత్రి 7 గం .30 ని.లకు ఈ సంఘటన జరిగింది. బస్సును పేల్చివేయడం చాల ఘాతుకమైన, అనాగరికమైన చాల దారుణమైన సంఘటన. ఈ సంఘటన పట్ల తీవ్రమైన నిరస న తెలియచేస్తున్నాను. అదే మాదిరిగా చనిపోయిన వారికి నా సానుభూతిని, వారి కుటుంబాలకు నా సానుభూతిని తెలియచేస్తూ, ఈ సంఘటనను తీవ్రాతి తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పి మీకు తెలియచేసుకొంటున్నాను. ఈ సంఘటన గురించి అన్ని పేపర్లో వచ్చింది. రాత్రి నేను పడుకున్న తరువాత , రాత్రి పదుకొండున్నర గంటలకు ఐ.జి. నాకుఫోన్ చేసి, ఇన్‌ఫర్మేషన్ ఇస్తే, నేను షాక్ అయ్యానని మీకు తెలియచేసుకొంటున్నాను. అక్కడ నుండి దీని ఇన్‌ఫర్మేషన్ రావడంలో కూడ కొంత సమయం పట్టే పరిస్థితి వచ్చింది.

దీని పూర్వాపరాల గురించి ఆలోచించుకొంటే
ఉ.8.40

దీని పూర్వాపరాలు ఆలోచించుకుంటే, తేదీ.17.11.02 న 10.45 గంటలకి exchange of fire జరగడం. ఆ విధంగా పోలీసులకు అక్కడ ఉండే PWG ఏటూరునాగారం లోకల్ గెరిల్లా స్క్వాడ్‌కి exchange of fire జరిగింది. అది ఏటూరు నాగారం మండలంలోఐలాపూర్ విలేజ్‌లో. ఇందులో 5గురు తీవ్రవాదులు చనిపోయారు. వారి వద్ద నుంచి 11 ఆయుధాలు రికవర్ చేశారు. 303 రైఫిల్సు, 2 యుఎస్ మేడ్ రైఫిల్స్, 1 DBBL, 2 SBBL, 2 రైఫిల్సు, 1 యుఎస్ కార్బన్, 1 యార్‌గైన్, 86 లైవ్ రౌండ్స్, 15 కిట్‌బ్యాగ్స్ ఈ ప్రదేశం నుంచి రికవర్ చేయడం జరిగింది. దీనిని పంచనామా చేయడం కోసం పోలీసులు, ఎమ్మార్వో మంగంపేట అక్కడకు వెళ్లారు. పోలీసు పార్టీ , ఎమ్మార్వో ఒక ఆర్టీసీ బస్సులో వెళ్లి ఏటూరు నాగారం నుంచి నాలుగున్నర గంటలకు బయలు దేరి కొత్తూరు విలేజికి చేరుకున్నారు. అక్కడ 5.05 గంటలకు అవుట్‌స్కర్ట్స్ వద్ద ఉండటం, అదే మాదిరిగా సి.ఐ. ఆ రోజు బయలుదేరి వెళ్లడం జరిగింది. మనం ఒకటి అర్థం చేసుకోవాలి. ఈ ప్లేస్‌కు పోవాలంటే చత్తీస్‌ఘడ్ బోర్డరులో ఉందిది. ఏటూరునాగారం ఎమ్మెల్యే కూడ ఉన్నారు. అది ఒక బోర్డరులో, డెన్స్ ఫారెస్టులో ఉండటం, అక్కడ పోవాలన్నా, తిరిగి రావాలన్నా చాలా శ్రమతో కూడుకున్న పని. పోలీసులు ఈ సంఘటన జరిగినపుడు ఏ విధంగా పోయారో మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా పోలీసు పార్టీ వెళ్లి తర్వాత సి.ఐ. వెళ్లడం, ఓఎస్‌డి వరంగల్ కూడా అక్కడకు వెళ్లడం, ఈ ముగ్గురూ డిఫరెంట్ టీమ్సులో వెళ్లారు. కొత్తూరు లో నైట్ హాల్ట్ ఉండి, తెల్లవారి 12.10 గంటలకి ఓఎస్‌డి, సిఐ అందరూ కలిసి కొత్తూరు నుంచి నడుచుకుంటూ ఈ స్పాట్ ఐలాపూర్‌కు పోవడం జరిగింది. ఆ విధంగా పోయాక 3 గంటల వరకూ అక్కడ ఉండి, మళ్లీ నడుచుకుంటూ తిరిగి వచ్చారు. ఆ విధంగా 4 గంటలకు ఓఎస్‌డి టీం, గ్రేహౌండ్స్ యూనిట్, ప్రెస్ రిపోర్టర్సు కొత్తూరు వదలిపెట్టి ఆర్టీసీ బస్సులో 5.15 గంటలకు ఏటూరునాగారం చేరుకున్నారు. సిఐ ఏటూరు నాగారం కొంతమంది పోలీసు టీంతో 5.45 గంటలకు బయలుదేరి, చనిపోయిన 5 మంది డెడ్‌బాడీస్‌ను ట్రాక్టరులో వేసుకుని, ఆర్టీసీ బస్సులో రావడం జరిగింది. 7 గంటలకు వారందరూ ఏటూరు నాగారం ఆసుపత్రిలో డెడ్ బాడీస్‌ను చేర్చడం జరిగింది. అయితే పోలీసులు ఆ దారిలో వస్తారని, కావాలని వారిని మభ్య పెట్టాలనే ఉద్దేశంతో ఈ ఘాతుకానికి పాల్పడటం జరిగింది. ఆ ఆర్టీసీ బస్సు నెం. AP 10Z 5909. ఈ బస్సు లక్ష్మీపురం నుంచి తిరిగి వస్తూవుంది. ఆ విధంగా ఏటూరునాగారం వచ్చి ఆ బస్సు 7.15 గంటలకు చింతగూడెం వద్ద ఏటూరునాగారానికి 20 కి.మీ. దూరంలో ఈ దుర్ఘటనకు గురైంది. ఈ ఘాతుకం చేసిన తర్వాత మళ్లీ ఆ బస్సుపై ఫైర్ చేసి, అక్కడ నుంచి ఎదురు కాల్పులు రాకపోతే వదలిపెట్టి వెళ్లిపోయారు.

ఈ సంఘటనలో ఇప్పటివరకూ లభించిన సమాచారం ప్రకారం 14 మంది చనిపోయారు. ఇంకా కొందరు ఆసుపత్రిలో ఉన్నారు. వాళ్ల సంగతి కూడా చూడాలి. స్పాట్‌లో 13 మంది చనిపోయారు. ఒకరికి సీరియస్‌గా ఉంటే ఆసుపత్రికి తీసుకువచ్చాక వారు చనిపోయారు. దీనిలో నలుగురు తప్ప మిగిలిన వారంతా సివిలియన్సే. ఒక ఎఎన్ఎం, ఒక ఐటిడిఎ టీచర్, ఒక ఆర్టీసీ డ్రైవర్, ఒక కండక్టర్. ఈ నలుగురుతో బాటు 10 మంది సివిలియన్స్ ఉన్నారు. దీనిలో 6గురు మగవాళ్లు, 6గురు మహిళలు ఉన్నారు. చనిపోయిన వారిలో 4గురు ముస్లిం మహిళలు కూడా ఉన్నారు. ఈ విధంగా అతి దారుణంగా ఈ బస్సును పేల్చివేయగా అక్కడికక్కడే 13 మంది చనిపోయారు. ఒకరు ఆసుపత్రికి వచ్చేక చనిపోయారు. ఇంకా 17 మంది ఆసుపత్రిలో ఉన్నారు. ఒకరిద్దరికి సీరియస్‌గా ఉంది. 9 మందిని వరంగల్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆ విధంగా ఈ దుర్ఘటన జరిగేక పోలీసులు చేరుకోలేక రాత్రి అంతా ఊరిలోఉండాల్సిన పరిస్థితి. పోవాలంటే 20 కిమీ. ఒకవేళ పోయినా ఎక్కడ ల్యాండ్ మైన్స్ ఉన్నాయో తెలియని పరిస్థితి. అక్కడ చూస్తే, ఊరిలోఉన్న వాళ్లే స్పాట్ వద్దకు వచ్చి, దారిలో వేరే ఆర్టీసీ బస్సు వస్తూ వుంటే, దానిని నిలబెట్టి, దానిలో వారందరినీ పంపించే ప్రయత్నం చేశారు. ఎంత భయంకరమైన సిట్యుయేషన్ అంటే, వాళ్లందరూ ఆ బస్సును తీసుకువచ్చి నిలబెట్టిన తర్వాత ఆ డెడ్‌బాడీస్‌ను, సీరియస్‌గా ఉన్నవాళ్లను ఆసుపత్రికి తీసుకువెళ్లాలన్నా, ఆ బస్సు డ్రైవరు భయపడితే, ఊరిలో వాళ్లంతా కలిసి 200 మీటర్ల వరకూ బస్సును తోసుకువెళ్లే పరిస్థితి వచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకువెళ్లాలని చెబితే తీసుకువచ్చారు. ఆ విధంగా గాయపడిన వారి ప్రాణాలను కాపాడాలంటే కూడా భయపడే పరిస్థితి అంటే, ఎంత భయంకరమైన పరిస్థితి ఆ గ్రామాలలో ఉందో మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది.

మనం చూస్తే, ఇటువంటి సంఘటనలు జరగడం ఇది మొదటిసారి కాదు. చాలా సార్లు చాలామందిని పొట్టన బెట్టుకున్నారు. ఇటువంటి సంఘటనలు ఇటీవల జరుగుతున్నాయి. పక్కనే ఉన్న ఛత్తీస్‌ఘడ్ లో కూడా చాలా మంది సర్పంచులను లోకల్‌బాడీస్‌లో చాలామందిని రాజీనామాలు చేయిస్తున్నారు. ఈ సంఘటనకు ముందు ఒక డిఎస్‌పి, ఒక సిఐ, ఇద్దరు ఎస్‌పిలు, 22 మంది పోలీసులు ఉన్నారు. వీరు గాని వేరే బస్సులో రాకపోతే వీరికి కూడా ప్రమాదం ఉండేది.

ఈ సంఘటన గురించి ఒకసారి ఆలోచిస్తే, మన రాష్ట్రంలో తీవ్రవాద సమస్య ఇటీవలి కాలంలో వచ్చింది కాదు. చాలా సంవత్సరాల నుంచి, ప్రజాజీవితంతో ఆడుకుంటున్నారు. 1968 నుంచి ఈ సమస్య మన రాష్ట్రంలో ప్రారంభమైంది. 1968లో ఒక సివిలియన్‌ను చంపేరు. అక్కడ నుంచి చాలా మందిని బలి తీసుకోవడం ప్రారంభించారు. మేజర్ సంఘటనలను చూస్తే, 1987లో తూర్పుగోదావరి జిల్లా దారగడ్డలో, ఆదిలాబాదు జిల్లా ఆలంపల్లిలో మందుపాతరలతో మట్టుబెట్టేరు. 1991 డిసెంబరు 21 న ఉస్నాబాదు మండలం రామవరం వద్ద బస్సును పేల్చి ఒక సిఐని, ఇద్దరు ఎస్‌ఐలను, ముగ్గురు కానిస్టేబుల్సును, ఒక డ్రైవరును, ఒక కండక్టరును, ఒక కంట్రోలరును, ఒక గ్రామ సేవకుని, ఒక సివిలియన్‌ను చంపడం జరిగింది. ఈ హౌసులో చాలా తీవ్రంగా స్పందించాము. కాకతీయ ఎక్స్‌ప్రెస్‌లో అతి దారుణంగా అగ్గి పెట్టినపుడు భయంకరమైన ఆవేదనతో ఆ కోచ్‌లో ఉన్న ప్రయాణీకులు అటూ ఇటూ పరుగులు పెట్టి, మొత్తం చనిపోవడం జరిగింది. అదే కాకుండా, షబ్బీర్‌అలీని మట్టుబెట్టడం కోసం రోడ్డు పక్కన ఎడ్లబండి వద్ద క్లెయిమోర్‌మైన్సును పేల్చి అక్కడి అమాయకులను, కార్యకర్తలను చంపడం జరిగింది. 1992 లో నిజామాబాదు మండలంలో పిడబ్ల్యుజి వాళ్లు బస్సును పేల్చివేస్తే, అక్కడ జరిగిన కాల్పులకు ఒక విలేఖరి, ఒక డ్రైవరు, 5 మంది చనిపోవడం జరిగింది. 1993లో మహబూబునగరు కొల్హాపూర్‌లో ఎస్‌పి పరమేశ్వరనాయుడును చంపడం, అదే విధంగా ఒక ఎస్‌ఐని, ఒక హెడ్ కానిస్టేబుల్‌ను, 6 గురు కానిస్టేబుల్‌ను చంపడం, 1994లో కరీంనగరు మహదేవపూర్ మండలంలో పెంకలగడ్డ వద్ద మందుపాతర పేల్చినపుడు, పంజాబు కమెండోలు పూర్తిగా చనిపోవడం, వారికి సహాయంగా గ్రామస్థులు వెడితే వారిని కూడా చంపడం, వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం ఊరుకొండ వద్ద కాంగ్రెసు నాయకుడు మాదాటి నరసింహారెడ్డి ని చంపాలని ప్రయత్నం చేస్తే అక్కడి ఊరులోని అమాయకులు చనిపోవడం, అలాగే ములుగులో జాకారం వద్ద సి.ఎం. బందోబస్తు కి పోతే అక్కడ కూడా కొంతమందిని పొట్టన బెట్టుకోవడం, ట్రాఫిక్ పోలీసులను బలి తీసుకోవడం జరిగింది. 1995 పార్లమెంటు

ఎన్నికలలో చింతపల్లి ఏజెన్సీ ఏరియాలో 8 మంది గిరిజనులను చంపడం, కరీంనగరు సారంగాపూర్‌లో బీర్‌పూర్ వద్ద పోలీసులుగా భావించి జీపులో ప్రయాణీకులను చంపివేయడం, కరీంనగరు జిల్లా కమలాపురం మండలం అంబాల వద్ద మాదాటి నరసింహారెడ్డి బంధువులను అమాయకులను చంపివేయడం, సింగరేణి ఉద్యోగుల కోసం జీతాలు తీసుకువెడుతూ వుంటే వరంగల్ జిల్లా భూపాల్‌పల్లి వద్ద గుంజేడు వద్ద పేలుడులో జీపులో ఉన్న చాలా మంది చనిపోవడం జరిగింది.

ఉ.8.50

ఈ విధంగా చూస్తే 1998 నుంచి జరిగిన వైలెన్సు వివరాలను మీ ముందు పెడుతున్నాను. 1998లో పోలీసు స్టేషన్సుపై 2 ఎటాక్సు జరిగాయి. ల్యాండు మైన్సు 10 జరిగాయి. సివిలియన్సు 10 మంది చనిపోయారు. పొలిటికల్ లీడర్సు 27 మంది చనిపోయారు. పోలీసు పర్సన్సు 34 మంది చనిపోయారు. రూ.6 కోట్ల 68 లక్షల ప్రాపర్టీ డ్యామేజీ జరిగింది. ఇతర నేరాలు 837 చేశారు. ఈ విధంగా ఇయర్ బై ఇయర్ చూస్తే, పోలీస్ స్టేషన్సుపై ఎటాక్సు 1998లో 2; 99లో 3, 2000లో 3, 2001లో 13; 2002లో 2 జరిగాయి. ల్యాండ్ మైన్సు చూస్తే ఈరోజు భయంకరమైన పరిస్థితి ఉంది. రోడ్సు వేసేటప్పుడు పెట్టారు. మాధవరెడ్డి గారిని ఆ విధంగా పొట్టన బెట్టుకున్నారు. రోడ్డు వేసే దారిలో ల్యాండుమైన్సు పెట్టి, ఎంత ప్రికాషన్సు తీసుకున్నప్పటికీ పేల్చి వేసి మాధవరెడ్డి గారిని చంపేరు. ల్యాండుమైన్సు చూస్తే 1998లో 10 ; 99లో 5; 2000లో 4; 2001లో 13; 2002లో 5 చేశారు. సివిలియన్సు 1998లో 133; 99లో 81; 2000లో 49; 2001లో 115; 2002లో ఇప్పటి వరకూ 42 మంది చనిపోయారు. పొలిటికల్ లీడర్సు 1998లో 27 మంది, 99లో 19 మంది, 2000లో 9 మంది, 2001లో 24 మంది, 2002లో 21 మంది చనిపోయారు. కాంపోజిషను చూస్తే, 1998లో బీజేపీ ఒకరు, 6గురు కాంగ్రెసు, 15 మంది టీడీపీ, 3 సిపిఐ, 2 ఇతరులు చనిపోయారు. 1999లో 4గురు బీజేపీ, 3 కాంగ్రెసు, 12 మంది తెలుగుదేశం వారు చనిపోగా, 2000 లో 1 బీజేపీ, 2 కాంగ్రెస్, 3 టీడీపీ, 3 సిపిఐ, ఇతరులు ఒకరు చనిపోయారు. 2001లో 2 బీజేపీ, 4 కాంగ్రెస్, 15 మంది టీడీపీ, 1 సిపిఐ, 1 సిపిఎం చనిపోగా, 2002లో 2 బీజేపీ, 7 కాంగ్రెస్, 11 మంది టీడీపీ, ఇతరులు ఒకరు మరణించారు. ఈ విధంగా చూస్తే చనిపోయిన వారిలో టీడీపీ వారే ఎక్కువ ఉన్నారు. ఆ విధంగా పనిగట్టుకుని అధికార పక్షం మీద కక్షతో చంపే విధంగా ఈరోజు ప్రవర్తిస్తున్నారు.

ఇక పోలీస్‌మెన్ విషయంలో 1998లో 34 మంది, 99లో 37 మంది, 2000లో 32 మంది, 2001లో 39 మంది, 2002లో 13 మంది చనిపోయారు. ప్రాపర్టీ రూ.6 కోట్ల 68 లక్షలు 1998 సం.లోను, రూ.8 కోట్ల 80 లక్షలు 1999 సం.లోను, 2000 వ సం.లో 35 కోట్ల 42 లక్షలు, 2001లో 13 కోట్ల 58 లక్షలు నష్టపోయాం. ఈ సంవత్సరం రూ.7 కోట్ల 56 లక్షల వరకూ ప్రాపర్టీ ధ్వంసం చేశారు. ఇతర అఫెన్సెస్ చూస్తే, 1998లో 837; 99లో 660; 2000లో 513; 2001లో 515; 2002లో 458 జరిగేయి. ఈ మాదిరిగా అనేక సంఘటనలు జరగడం, పలువురిని పొట్టన బెట్టుకోవడం జరిగింది.

ఇటీవలి కాలంలో మనం చూశాం. నల్గొండ జిల్లాలో రాగ్యానాయక్ గారిని అతి దారుణంగా చంపేరు. ఈ హౌసులో తీర్మానం కూడా ప్రవేశపెట్టాం. ఆయన ఏ నేరం చేయనప్పటికీ చంపి, తర్వాత తప్పు చేశామని చెప్పడం జరిగింది. ఆ విధంగా మాధవరెడ్డి గారిని, పురుషోత్తమరావు గారిని, రాగ్యానాయక్ గారిని, శ్రీపాదరావు గారిని– ఇటువంటి మంచి వ్యక్తులను పొట్టన బెట్టుకోవడం జరిగింది.

మర్డర్సు చూస్తే, 1990 నుంచి 2002 వరకూ చూస్తే, 1906 మంది సివిలియన్సును చంపడం జరిగింది. అందులో 139 మంది ఎస్‌సిలు, 216 మంది ఎస్‌టిలు ఉన్నారు. బిసిలు 1129 మంది ఉన్నారు. ఓసిలు 427 మంది ఉన్నారు. అంటే వీరు చంపే వాళ్లలో 75 శాతం నుంచి 80 శాతం వరకూ బడుగు, బలహీనవర్గాల వారే ఉన్నారు. ఈ రోజు వీరు సామాజిక న్యాయం అంటూ బడుగు బలహీన వర్గాల వారిని చంపడం ఏ మాత్రం న్యాయం? వీరు పోలీసులను చంపినవి చూస్తే, ఇది మొదటిసారిగా 1968లో స్టార్టయింది. అప్పటి నుంచి 2,491 మంది సివిలియన్సు చంపేరు. పోలీసులను 493 మందిని

చంపేరు. 1990 నుంచి ఈ మూవ్‌మెంటు పెరిగింది. తర్వాత బలపడి 1990 నుంచి మనుషులను చంపడం ప్రారంభించింది. 1990లో 192 మంది సివిలియన్సును, నలుగురు పోలీసులను చంపేరు. 1991లో 218 సివిలియన్సు, 50 మంది పోలీసులు, 1992లో 178 సివిలియన్సు, 56 మంది పోలీసులు, 1993లో 134 సివిలియన్సు, 37 పోలీసులు, 1994లో 106 సివిలియన్సు, 21 పోలీసులు, 1995లో 113 సివిలియన్సు, 8 మంది పోలీసులు, 1996లో 155 సివిలియన్సు, 47 పోలీసులు, 1997 లో 206 సివిలియన్సు, 51 పోలీసులు, 1998లో 198 సివిలియన్సు, 35 పోలీసులు, 1999లో 121 సివిలియన్సు, 38 పోలీసులు, 2000 లో 91 సివిలియన్సు, 33 పోలీసులు, 2001లో 150 సివిలియన్సు, 41 పోలీసులు, 2002 లో 64 సివిలియన్సు, 13 పోలీసులు చనిపోయారు. ఈ విధంగా ఈ సంఘటనలు జరిగేయి.

'' నల్లమల అడవులలో నక్సలైట్సుకు శిక్షణ ఇస్తున్నారు.'' వార్ ఆయుధ స్థావరం ఉట్నూరు అటవీ ప్రాంతం. '' కొనసాగుతున్న సభ్యులు. జనశక్తి ప్రభావం.'' ఇవన్నీ చూస్తే వీరే విధంగా చేస్తున్నారో అర్థం అవుతుంది. "Naxalites plan to prevent reforms in Telangana, exposed". "కోస్తాకు విస్తరించిన వార్. మైదానానికి చేరిన వార్. వార్ దళాలలో పెరుగుతున్న అసంతృప్తి''.

మనం బాగా యాక్షను తీసుకుంటే ఒరిస్సా సరిహద్దులకు, ఛత్తీస్‌ఘడ్‌లకు స్థావరాలు మార్చడం, అక్కడ నుంచి, ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం నుంచి చేసే పరిస్థితి. కలకత్తాలో ఆంధ్ర వార్ నేతల మకాం. పొరుగు రాష్ట్రాలకు వెళ్లి అక్కడ నుంచి చేయడం. రాయలసీమలో ఎక్స్‌ట్రీమిస్టులు ఎక్కువ పోవడం జరిగింది. ఈ రోజు రాజీనామాలు చేయమని వార్ హెచ్చరికలు చేయడం, ప్రజాస్వామ్యంపై నమ్మకం లేక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంపీపీలు, సర్పంచులను బెదిరించి రాజీనామా చేయకపోతే చంపుతామని, యాక్షను తీసుకుంటామని బెదిరిస్తూ రాజీనామాలు చేయించే పరిస్థితికి వచ్చారు. ఛత్తీస్‌ఘడ్‌లో ఈ విధంగా చేయిస్తున్నారు. మొన్న చూశాం 200 మంది రాజీనామా చేసే పరిస్థితికి వచ్చారు.

మందుపాతరలు పెట్టి ముగ్గురు ఎక్సైజు పోలీసులను బలి తీసుకున్నారు. ధర్మవరం కదిరి వద్ద It is a case of mistaken identity అని ఒక స్టేట్‌మెంటిచ్చారు. చంపడం మళ్లీ mistake of identity అని చెప్పడం జరుగుతోంది. నల్గొండ జిల్లాలో హెడ్‌కానిస్టేబుల్‌ని చంపడం, వరంగల్ జిల్లాలో ఒక యువకుడిని చంపడం, గుంటూరు జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీ మీద దాడి, మహబూబ్‌నగర్ జిల్లాలో టింబర్ డిపోను దగ్ధం చేయడం, వార్ వీరంగంలో హెడ్ కానిస్టేబుల్‌ను కాల్చివేయడం, మాజీ మిలిటెంట్‌ను చంపడం, అటవీ కార్యాలయాన్ని దహనం చేయడం, సిమెంటు ఫ్యాక్టరీపై దాడి చేయడం, విశాఖ జిల్లాలో 2 ఠాణాలను పేల్చివేయడం, ట్రెజరీ ఆఫీసును ధ్వంసం చేయడం, భారీ ఆయుధాలతో దోపిడీకి ప్రయత్నం చేయడం.

ఉ 9 . 00

భారీగా ఆయుధాలు పట్టుకోడానికి ప్రయత్నం చేయడం, 6 మంది పోలీసులను కిడ్నాప్ చేసి చిట్టిబాబు అనే అతనిని ఎంత చెప్పినా వినకుండా చంపడం జరిగింది . ఇటీవల కాలంలో జిల్లా జడ్‌పిటిసి సభ్యులను ఛైర్మన్లను చంపడం, ఇంద్రవెల్లిలో మేతర జంగు అనే ట్రైబల్ జడ్‌పిటిసిని అతి దారుణంగా చంపడం, మండలాధ్యకులను ఇద్దరిని బలిపెట్టడం, దోర్నాల మండలాధ్యక్షుడు తెలుగుదేశం పార్టీకి చెందిన గంటా కేశవ బ్రహ్మానంద రెడ్డిని అతి దారుణంగా చంపడం జరిగింది . మంత్రులపై నక్సల్ గురి . మినిస్టరుగానీ, ఎంఎల్‌ఏ గానీ గ్రామాలకు పోతూ ఉంటే ప్రజలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకుని అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి అనే ఉద్దేశ్యంతో ఈ రోజు బెదిరించుతూ, ఎవరినీ గ్రామాలకు రానివ్వకుండా వస్తే చంపివేస్తామని ఎక్కడికక్కడ ప్రకటన చేశారు . ఇటీవల కాలంలో మినిస్టర్ల పేర్లు, ఎంఎల్‌ఏల, ఎంపిల పేర్లు ఇస్తూ మిమ్ములను చంపుతాము అని బెదిరించే పరిస్థితికి వచ్చారు . ఎంఎల్‌ఏల ఇంటిపై నక్సల్స్ దాడి, గుంటూరు జిల్లాలో హై డ్రామా

ఒకటి జరగడం . హోంగార్డును హతమార్చడం, ఫైర్ ప్రైస్ షాపు డీలరును చంపడం . ఇక సివిలియన్స్ ఒకరిద్దరు కాదు . చాలా మందిని చంపడం జరిగింది .

ఇది కాక ఈరోజు మైనర్ పిల్లలను రిక్రూట్‌మెంట్ చేస్తున్నారు . అత్యంత దారుణంగా మైనర్ బాలికలను వార్‌లో బలవంతంగా చేర్చుకుంటున్నారు . మైనారిటి తీరనివారు ప్రత్యేకించి యువతులను బలవంతంగా చేర్చుకోవడం విస్మయం కలిగిస్తున్నది అని పేపర్లో వచ్చింది . గంగాపుర్ పంచాయతీలో మరిపెడ లక్ష్మమ్మ, వినోదక్కలను మైనారిటీ తీరని వయసులో బలవంతంగా చేర్పించారు . ఈ రకంగా 11 మంది పిల్లల తల్లిదండ్రులు గగ్గోలు పెట్టడం జరిగింది . బాలికను కిడ్నాప్ చేసి తీసుకుని పోతే తల్లిదండ్రులు మానవహక్కుల కమీషనుకు ఫిర్యాదు చేయడం జరిగింది . నక్సలైట్స్ అంతా టీనేజర్స్‌ను రిక్రూట్ చేస్తున్నారు అని చాలా ఆర్టికల్స్ రాయడం ఇవన్నీ చూస్తే పిల్లలు వారి హక్కులు వారికి ఉంటాయి . మానవహక్కులు పిల్లలకు కూడా ఉన్నాయి . అలాంటి పిల్లలను తీసుకునిపోయి ఏమీ తెలియని వయస్సులో ఎక్స్‌ట్రీమిస్ట్‌లుగా చేస్తున్నారు . ఒకసారి వయొలెన్స్ కమిట్ చేయించి దానిపై మళ్లీ అదే వృత్తిలోకి దించడం అదేపనిగా చేస్తున్నారు . కొంతమంది "Let down by Annalu; she escapes to freedom" వారి వద్దనుండి ఏ విధంగా బయటపడాలి అని చూడడం, వారి వద్దనుండి పారిపోయి వచ్చిన సంఘటనలు కూడా చాలా వున్నాయి . ఆ విధంగా కూడా జరిగింది . ఈ విధంగా చూస్తే అనకాపల్లి, చోడవరం పోలీసుస్టేషన్లను పేల్చివేసి అక్కడ వుండే ఖైదీలను వదిలివేయడం గానీ , మొన్న కారంపుడి వద్ద భీభత్సం చేయడం, గుంటూరు జిల్లాలో గ్రామ గ్రామానికి వెళ్లి వూరు వూరును ధ్వంసం చేస్తూ విచ్చలవిడిగా స్వైరవిహారం చేయడం ఇలాంటివన్నీ చూస్తుంటే చాలా భయంకరంగా వాళ్లు ప్రవర్తిస్తున్నారు . గోడౌన్లు పేల్చివేయడం లాంటివి చేస్తున్నారు . ఎక్కడ వి ఐపి ఉంటారో వారి గ్రామాలలో టెలిఫోన్ ఎక్స్చేంజి పేల్చివేసి గ్రామస్థులను భయభ్రాంతులను చేస్తున్నారు . ఈ విధంగా చూస్తే ఎక్స్‌ట్రీమిస్ట్‌లు ఒకసారి ..... రాజశేఖర రెడ్డిగారికి చాలా నవ్వుగా ఉంటుంది . ఏ సందర్భంగా నవ్వుతున్నారో మాకు అర్థం కావడంలేదు .

శ్రీ జక్కంపూడి రామ మోహన రావు (కడియం): నవ్వవద్దా ? వేరే విషయాలలో మాట్లాడుతూ నవ్వితే, ఏమిటండీ ఇది ?

( ఇంటరప్షన్స్ )

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఎక్స్‌ట్రీమిస్ట్‌లు చూస్తే చాలా భయంకరంగా ఉంది . ఒకసారి ఈ పీపుల్స్ వార్ వారికి సిద్ధాంతాలు లేవు .

DR. Y.S. RAJASEKHARA REDDY: Please expunge that, Madam.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : మీరు నాన్ సీరియస్‌గా వున్నారనే ఉద్దేశ్యంతో చెప్పాను తప్ప వేరే ఉద్దేశ్యం కాదు .
డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఏమిటి ?

SRI N.RAGHUVEERA REDDY: You are misusing the mike.

SRI ASADUDDIN OWAISI(Charminar): Let him withdraw that remark.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఇష్టం వచ్చినట్లు చెప్పలేదు . నేను చెప్పింది వారు ఫాలో కావడంలేదు . వేరే ఉద్దేశ్యంతో అంటే I am sorry for that. I am withdrawing that. The issue is important. ఈరోజు ఎక్స్‌ట్రీమిస్ట్‌లు చూస్తే చాలా భయంకరమైన పరిస్థితి . వాళ్లకు సిద్ధాంతం లేదు . పార్లమెంటరీ డెమొక్రసీ పైన నమ్మకం లేదు . మావో సిద్ధాంతాలను "Power flows from the barrel of the gun" తుపాకితో రాజ్యం వస్తుంది అనేదానితో చేస్తున్నారు . వాళ్ల

సిద్ధాంతాల ప్రకారం ప్రజల సమస్యలు, సోషల్, ఎకనామిక్ సమస్యలు , ప్రజలకు ఎక్కడయితే చిన్న చిన్న సమస్యలు ఉంటాయో వాటిని ఎన్‌క్యాష్ చేసుకుంటూ మిలిటరీ ప్లాటూన్స్‌ను పెట్టుకుని ఎక్కడయినా దౌర్జన్యం చేయవచ్చని భావిస్తూ ప్రజలను భయభ్రాంతులను చేస్తు ఇవన్నీ చేస్తున్నారు . 1996 నుండి ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోయాము . పోలీసులకు కూడా సిస్టమ్యాటిక్‌గా ట్రైనింగ్ ఇచ్చి, సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేస్తే తప్ప వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావనే ఉద్దేశ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ, ప్రజలలో పనులు చేసి చైతన్యవంతులను చేసి వారిని ముందుకు తీసుకుని పోయే పరిస్థితి చేశాము . దీనివలన చాలామంది తీవ్రవాదులు సరెండర్ అయ్యే పరిస్థితికి వచ్చారు . వారిని రీ హ్యాబిలిటేట్ చేశశాము . సరెండర్ అవుతున్న వారికి రీ హ్యాబిలిటేషన్ ప్యాకేజి ఇచ్చాము . ఈ విధంగా చేసినందువలన నార్త్ తెలంగాణాలో ముఖ్యంగా సిపి ఐ (ఎంఎల్ ) పీపుల్స్ వార్ అక్కడ స్థావరంగా చేసుకుని దేశమంతా వార్ మూవ్‌మెంట్ ఎస్టాబ్లిష్ చేసే పరిస్థితికి వచ్చారు . ఇటీవల కాలంలో నార్త్ తైలంగాణాలో చాలామంది సరెండర్ కావడం, కొంతమంది చనిపోవడం వలన చాలావరకు మూవ్‌మెంట్ తగ్గింది . మన రాష్ట్రాల నుండి చాలామంది ఛత్తీస్‌ఘడ్ వెళ్లడం, కొంతమంది ఒరిస్సా వెళ్లి అక్కడి నుండి యాక్టివిటీస్ చేస్తూ భయభ్రాంతులను చేస్తున్నారు . 2000 సంవత్సరంలో పీపుల్స్ గొరిల్లా ఆర్మీ ఫాం చేసి మొత్తం ప్లెయిన్ ఏరియాలలోనూ, అడవులలోకి వెళ్లి డీప్ ఫారెస్ట్‌లో ఉంటూ బెటాలియన్స్‌ను పెట్టుకుని గ్రూపులుగా ఉంటూ ఎప్పటికప్పుడు ఎటాక్ చేసే పరిస్థితికి వచ్చారు . పోలీసుస్టేషన్లపై ఎటాక్ చేయడం, ఈ ప్లాటూన్స్ అన్ని అడవులలో ఉంటూ, ఎటాక్ చేస్తూ, చివరకు వారి లీడర్లను కూడా త్రెటెన్ చేసే పరిస్థితికి వచ్చారు . ఉద్యమాల పేరు పెట్టి సామాజిక, ఆర్థిక సమస్యలకు తోడ్పడి వారి మనుగడకు ప్రజలలో విశ్వాసం కోల్పోయే పరిస్థితికి కూడా వచ్చారు . వారికి పబ్లిక్ రెస్పాన్స్ ఎక్కడా లేని పరిస్థితి ఉంది . కొన్ని కొన్ని గ్రామాలలో తిరుగుబాటు చేసే పరిస్థితి వచ్చి గిరిజన గ్రామాలలో ప్రజలు తిరుగుబాటు చేసి, మీరు గ్రామాలకు రావద్దు, మేము అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటున్నాము, మమ్ములను బ్రతకనివ్వండి అని వెపన్స్‌తో వచ్చినా భయపడకుండా తిరుగుబాటు చేసిన సందర్భాలు చాలా వున్నాయి . డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ చేస్తూ, ఐటిడిఏ, డ్వాక్రా, వన సంరక్షణ సమితులు, జన్మభూమి కార్యక్రమాల ద్వారా కొన్ని పనులు కావడం, మెడికల్ టీములుగా డాక్టర్లు అక్కడకు వెళ్లడం వలన వారు ఉనికి కోల్పోయే పరిస్థితికి వచ్చారు . ఈ రోజు ఎలాంటి సంఘటనలు జరిగినా, ఎంతమంది సివిలియన్స్ చనిపోయినా నాకు తప్పకుండా నమ్మకం ఆరోజు రాగ్యానాయక్‌ను చంపినప్పుడే చెప్పాను . చంపిన తరువాత రేపో ఎల్లుండో ఒక స్టేట్‌మెంటు ఇస్తారు అని చెప్పడం జరిగింది .

**ఉ.9.10**

ఆ విధంగా ఆలోచిస్తే, ఈ రోజు మనమంతా భయపడి పనిచేయవలసి వస్తోంది. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం మనం పని చేస్తున్నాము. ప్రజాస్వామ్య పద్ధతులలో మనం ఎన్నిక అయ్యాము. రేపు 5 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత ప్రజలకు ఏ గవర్నమెంట్ కావాలంటే, ఆ గవర్నమెంట్‌ను ఎన్నుకునే స్వేచ్ఛ వుంది. ఆ విధంగా కాకుండా, ఇంత పెద్ద ప్రజాస్వామ్యంలో ఈ రోజు గన్ ద్వారా ప్రజాస్వామ్యాన్ని స్థాపిస్తామని, ఆ విధంగా ముందుకు పోతూ ప్రజలను, ప్రజా ప్రతినిధులను భయభ్రాంతులను చేయడం ఏ విధంగా న్యాయమో ఆలోచించవలసిన అవసరం వుంది. ఈ రోజు మనమందరం కూడా కాన్‌స్టిట్యూషన్ మీద ప్రమాణం చేసి ఎం.ఎల్.ఎ.లుగా ఎన్నికయ్యాము. ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని, కాన్‌స్టిట్యూషన్‌కు ఎబైడ్ అవుతామని మనం ప్రమాణం చేసి పరిపాలన చేస్తూ వుంటే, వారు ఇక్కడకు వచ్చి బెదిరించే పరిస్థితి వుంటే ఏ విధంగా చేయాలో ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

ఈ సమస్యపైన మనమందరం ఆలోచిస్తే, ఇదే హౌజ్‌లో కాని, బయట కాని, పొలిటికల్ పార్టీస్ అన్నీ వారు మెయిన్ స్ట్రీమ్‌లోకి వస్తామని అంటున్నారు, మీరు చర్చించండి అని చెప్పిన తరువాత మనం చర్చ కూడా చేసిన విషయాన్ని మనం మరచిపోలేము. 12-2-02 నాడు కాని, 12-3-2002 నాడు కాని, 3-6-2002 నాడు కాని పొలిటికల్ పార్టీస్‌తో మీటింగ్స్ పెట్టాము. అందరి ఇష్ట ప్రకారం 3 రౌండ్స్ 5-6-02, 9-6-2002, 20-6-2002 తేదీలలో వారితో చర్చించాము. వారు

ఎంతసేపు చెప్పింది, స్ట్రగుల్ మాత్రం నెగోషియబుల్ కాదు, మేము సాయుధ పోరాటాన్ని కొనసాగిస్తాము, అయినా ప్రభుత్వంతో చర్చిస్తామని స్పష్టంగా చెప్పారు.

ఇటువంటివి అన్నీ చూస్తే, ప్రభుత్వం కాని, రాజకీయ పార్టీలు కాని, వారికి ఏ మాత్రం అవకాశం ఇచ్చినా, ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని ఇంకా ఎక్కువ డబ్బులు సంపాదించి, బాగా బలపడి, ఆ విధంగా పోరాటం కొనసాగించాలనే ఏకైక ధ్యేయం తప్ప ఇంకొకటి కనపడడం లేదని తెలియజేసుకుంటున్నాను. నిన్నటి సంఘటన చాలా దారుణం. అది ఒక గిరిజన ప్రాంతం. మారుమూల ప్రాంతానికి అధికార యంత్రాంగం పోవడమే చాలా కష్టమైతే, అక్కడ వీరు వుండి, ఇటువంటి సంఘటనలు చేస్తూ వుంటే, ఇంక ఆ ప్రాంతానికి శాశ్వతంగా మనుషులు పోలేని పరిస్థితి వస్తుంది.

అయితే, చాలా వరకూ దీనిని కంట్రోల్ చేయగలిగాము, చాలా వారకు దీనిని ఎదుర్కోగలిగాము. వీరు పక్క రాష్ట్రాలకు వెళ్లడం, దట్టమైన అడవులలోకి వెళ్లడం, అక్కడ నుంచి పోలీసు స్టేషన్లపైన అటాక్ చేయడం, ఎక్కడైనా వి.ఐ.పి.లు కాని, పోలీసులు కాని, ఎం.ఎల్.ఎ.లు కాని, వెళుతూ వుంటే వారిపైన, కడకు ప్రజలపైన మైన్స్‌ను పేల్చడం వంటి విషయాల గురించి మనమందరం ఆలోచించుకోవలసిన అవసరం వుంది. ఈ సంఘటనను అందరూ తీవ్రంగా ఖండించవలసిన అవసరం వుంది. చాలా తీవ్రంగా ఖండించడమే కాక రాబోయే రోజులలో ఇటువంటి సంఘటనల పట్ల పూర్తిగా ప్రజలలో చైతన్యం తీసుకొచ్చి, వారిని చైతన్యవంతులుగా చేసి, ఎక్కడా తీవ్రవాదులకు ఎటువంటి సహకారం ఇవ్వకుండా చేయవలసిన అవసరం వుంది.

ఈ సంఘటనలో చనిపోయిన వారికి ఒక్కొక్కరికి రు.3 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నాము, ఒక హౌజ్ సైట్‌ను ఫ్రీగా ఇస్తున్నాము, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కూడా కల్పిస్తున్నాము. పర్మనెంట్‌గా వికలాంగులైన వారికి రు.1.00 లక్ష ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాము. తీవ్రంగా గాయపడిన వారికి రు.50,000 ఇవ్వడం జరుగుతుంది.

## ప్రభుత్వ తీర్మానము

## పీపుల్స్‌వార్ నక్సలైట్స్‌చే 18.11.2002న వరంగల్ జిల్లాలో బస్సు పేల్చివేతను ఖండిస్తూ

SRI N.CHADRA BABU NAIDU:- I beg ti nive;

**" This House unanimously condemns the brutal killings of innocents in a bus blast incident by the People's War Extremists in Warangal District on 18-11-02. This House deeply condones the death of innocent people and conveys its deep sense of sympathy to the Members of the bereaved families."**

ఈ తీర్మానాన్ని కూడా అందరూ బలపరచాలని కోరుకుంటూ, చనిపోయిన గిరిజనులు, గిరిజనులకు సేవ చేసే ఎంప్లాయీస్‌కు పూర్తిగా సానుభూతిని, సంతాపాన్ని తెలియజేయవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER : Resolution moved.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చిన వారు ముందర మాట్లాడాలి కదా.

MADAM SPEAKER : I have given opportunity to the Leader of the Opposition to speak first. Kindly let him complete his speech.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, ఒక చిన్న సవరణను చేయదలచుకున్నాను. నిన్న జరిగిన ఇన్సిడెంట్ను పూర్తిగా ఖండిస్తూ, బాధితుల కుటుంబాలకు మా ప్రగాఢమైన సంతాపాన్ని తెలియపరుస్తూనే పీపుల్స్ వార్ గ్రూప్ తదితర ఎక్స్ట్రీమిస్ట్ గ్రూప్లను కూడా కోరుతున్నాము. ఈ సందర్భంగా తుపాకి గొట్టం ద్వారా స్వాతంత్ర్యం వస్తుందని, లిబరేషన్ వస్తుందనే ఆలోచనను ఒదిలిపెట్టాలి. There is no way for you except to join the mainstream. దీనిని యుటిలైజ్ చేసుకోవలసిన అవసరం వుందనే విషయాన్ని కూడా తీర్మానంలో ఇన్క్లూడ్ చేయమని కోరుతున్నాను.

(శ్రీ ఎం.వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పారు, గడచిన కొన్ని సంవత్సరాలుగా, మరీ ముఖ్యంగా గడచిన 3 దశాబ్దాలుగా ఈ తీవ్రవాద సమస్య ఎప్పుడైతే మొట్టమొదట మొదలు పెట్టబడిందో, ఆ రోజు తీవ్రవాదం రావడానికి కారణాలు ఏమైనా వున్నాయేమో కాని,ఆ రోజు ఏమైనా అంతో, ఇంతో ఫ్యూడలిజం కాని, మరొకటి కాని, భూస్వామ్యం కాని, అక్కడక్కడ భూస్వాములు కొన్ని కొన్ని ప్రాంతాలలో వుండి వుండవచ్చు, కొన్ని కొన్ని ప్రాంతాలలో అక్కడక్కడ పైశాచిక చర్యలు వున్నాయి. 30, 40 సంవత్సరాల క్రితం తీవ్రవాద సమస్య మొట్టమొదట మొదలు పెట్టబడినపుడు అది రావడానికి కొంత అనుకూలమైన వాతావరణం కాని, రావలసిన వాతావరణం కాని వుందేమో కాని, భూసంస్కరణలు వచ్చిన తరువాత, సామ్యవాదం పూర్తిగా వేళ్లూనుకున్న తరువాత సమాజంలో అట్టడుగున వున్న వారికి పైకి రావడానికి అన్ని రకాల అవకాశాలు సక్సెసివ్ గవర్నమెంట్స్ ఇచ్చిన తరువాత, నిజంగా తీవ్రవాదానికి ఈ రోజు అర్థమే లేదు.

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఈ మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారు ఎక్కువమంది చంపబడ్డారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వారు తరువాత, భారతీయ జనతా పార్టీకి, కమ్యూనిస్ట్ పార్టీలకు చెందిన వారిని కూడా ఒదిలిపెట్టకుండా అందరినీ చంపుతూనే వస్తున్నారు. ప్రజాస్వామ్యంలో భాగస్వాములైన అన్ని రాజకీయ పార్టీలను వారు టార్గెట్స్గా చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలో వుండగా కాంగ్రెస్ పార్టీ వారిని ఎక్కువగా చంపారు, తెలుగుదేశం పార్టీ వారిని తరువాత. ఈ రోజు తెలుగుదేశం పార్టీ వారు అధికారంలో వున్నారు కాబట్టి వారిని ఎక్కువగాను, తరువాత కాంగ్రెస్ వారిని చంపడం జరుగుతోంది.

ఆ విధంగా అధికార పక్షంలో వున్న వారు ఎక్కువగా నక్సలైట్ల మెయిన్ టార్గెట్స్కు గురవుతున్నారు. అటు తరువాత మిగిలిన రాజకీయ పక్షాలు కూడా. ప్రజాస్వామ్యంలో నమ్మకం వున్న ప్రతి రాజకీయ పార్టీ కూడా వారికి టార్గెట్ అవుతోంది. అధికార పక్షంలో వున్నవారు ఇంకొంచం ఎక్కువ టార్గెట్ అవుతున్నారు. దీనిని ప్రజాస్వామ్యంపై నమ్మకం వున్న వారు ఖచ్చితంగా, నిర్ద్వంద్వంగా ఖండించవలసిన అవసరం వుంది.

ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ బలహీన వర్గాలకు సంబంధించిన 75% మందిని చంపారు, వారిని చంపడం న్యాయమా అని కూడా అడిగారు. వారినే కాదు, ఫార్వర్డ్ క్లాసెస్ వారిని కూడా చంపడం న్యాయం కాదు. ఏ ఒక్కరిని కూడా చంపకూడదు. తుపాకి గొట్టం ద్వారానే స్వాతంత్ర్యం నవస్తుందనే ఆలోచనను వారు ఒదిలిపెట్టుకోవలసిన అవసరం ఈవాళ కాకపోతే రేపు అయినా, they have to leave that path. నేను ఎక్కువ సమయం తీసుకోదలచుకోలేదు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఎక్కడెక్కడైతే ఇది బాగా వేళ్లూనుకుందో, దానిని బాగానే కంట్రోల్ చేసాము, ఇది ప్లెయిన్స్లోకి

విస్తరిస్తోందని చెప్పారు. నిజమే, ప్లెయిన్స్‌లోకి విస్తరిస్తోంది. విస్తరించడమే కాదు, ఈ మధ్య కాలంలో వీరి చర్యలను చూస్తూ వుంటే మరీ ముఖ్యంగా పల్నాడు ప్రాంతంలో గత కొద్ది మాసాలుగా వీరితోపాటు నిన్న కాక మొన్న శుక్రవారం రోజున I was travelling in a train from Hyderabad to Guntur. దారిలో పల్నాడు ప్రాంతంలో కొంతమంది మా కార్యకర్తలు ట్రెయిన్ ఎక్కారు.

ఉ.9.20

వారు చెపుతున్నారు. కొంతమంది, వేళ్లపై లెక్కపెట్టగలిగినంత మంది తీవ్రవాదులు బయటి ప్రాంతాల నుంచి అక్కడకి వచ్చి ఈ ప్రాంతాలకు సంబంధించిన సామన్య ప్రజలను, గిరిజనులను, దళితులను, రెక్కాడితే కానీ డొక్కాడని వారిని, ఏ విధంగానూ, పనీ పాట లేని వారిని రెచ్చగొడుతున్నారు. రెండు, మూడు వందల మందిని వారిలో జాయిన్ చేసుకొంటున్నారు. కొన్ని గ్రామాల్లో డబ్బున్న వారిని, వ్యాపారస్థులను, భూస్వాముల ఇళ్లను దోచుకోమని చెప్పి వారిని సులభంగా రెచ్చగొడుతున్నారు. ఏ మాత్రం ఎఫర్ట్స్ చేయాల్సిన అవసరంవారికి లేకుండా ఉంది. కారణమేమంటే, గ్రామాల్లో ఉన్న బీదతనం, అతి పేదరికం. దీని వల్ల వారు ప్రజలను సులభంగా రెచ్చగొడుతూ, వందలాది మందిని వారితోబాటు తీసుకువెళ్లి గ్రామాలపై రెయిడ్ చేయిస్తున్నారు. వీటికి **'' కరువు దాడి''** అని పేరు పెట్టారు. ఇటువంటి భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. ఏ గ్రామంపై ఎప్పుడు ఎలా వీరు విరుచుకు పడతారో అని భయంతో అక్కడి ప్రజలు ఉన్నట్లు వారు నాతో చెప్పారు. దీనిని గమనించాల్సిన అవసరం ఉంది. మా ప్రాంతమైన కడప జిల్లా రాయచోటిలోనూ, ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా అయిన చిత్తూరు లోని తాంబాళపల్లి, మదనపల్లిల్లో వీరు బాగానే ఉన్నారు. ఏదో రకంగా పేద వర్గాల వారిని రెచ్చగొట్టి తీసుకు వెళుతున్నారు. ప్రతి సంవత్సరం మేము ఇంత మంది నక్సలైట్స్‌ని సరెండర్ చేయించుకొన్నామని, వారికి తగు విధమైన కాంపెన్సేషన్ ఇచ్చామని, వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడం జరిగిందని మీరు చెపుతున్నారు. కానీ, మనలను మనమే మోసగించుకొంటున్నామేమో అన్న దృకథంలో ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఎంతో మంది బ్రతుకలేని వారు, నక్సలైట్స్‌గా వారంతట వారే ముద్ర వేయించుకొని, సరెండరై ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీని తీసుకొంటున్నారు. అది నాకు తెలుసు. దీనివల్ల సమస్య తీరుతుందా? లేదా? ఏదేమైనప్పటికీ, సమస్య తీరాలి. నక్సలైట్స్ సిద్ధాంతం .... సిద్ధాంతం గురించని నేను ఎక్కువగా అనుకోవడం లేదు. నిజంగా సిద్ధాంతాలపై ఎంత మంది ఉన్నారనేది వేళ్లపై లెక్కించవచ్చు. కానీ, నేడు నక్సలైట్స్‌గా గుర్తించబడుతున్న వారిలో బ్రతుకలేక ఉన్నవారే ఎక్కువగా కనిపిస్తున్నారు. వారిని ఏ విధంగా జనజీవన స్రవంతిలోకి తీసుకురావచ్చు అన్న విషయమై ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఈ సమస్యను కేవలం లా అండ్ ఆర్డర్ సమస్యగానే గుర్తించడం వల్ల సమస్య తీరడం లేదన్న విషయాన్ని మీరు గుర్తించాలి. నేను ఇద్దరు, ముగ్గురు సీనియర్ ఐ.పి.ఎస్. అధికార్లతో మాట్లాడాను. వ్యాస్ గారితో మాట్లాడినప్పుడు.... దురదృష్టవశాత్తు ఆయన్ని కూడా తీవ్రవాదులే పొట్టన పెట్టుకొన్నారు. ఆయనతో మాట్లాడినప్పుడు, ఇది **''గ్యాంగ్ వార్''** అని అన్నారు. గ్యాంగ్ వార్ అంటే వారికో గ్యాంగ్ ఉంటుంది, మనకో గ్యాంగ్ ఉంటుంది. What he was meaning was that police is also a gang. వారికి చేతనైనప్పుడు వారిది పై చేయి ఔతుందని, మనకు చేతనైనప్పుడు, మనది పై చేయి ఔతుంది. ఈ విధమైన గ్యాంగ్‌వార్‌తో సమస్యలు తీరాయా అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. గడచిన మూడు, నాలుగు దశాబ్దాలుగా ఈ సమస్య కొనసాగుతోంది. ఈ గ్యాంగ్ వార్స్‌తో సమస్యలు తీరుతున్నాయా? తీరే పరిస్థితి నాకు కనిపించడం లేదు. వారు తీవ్రవాదం ద్వారా, **'తుపాకి గొట్టం'** ద్వారా రాజకీయాధికారం వస్తుందని అంటున్నారు. మనమేమో, దానిని వ్యతిరేకించడానికి స్టేట్ వాయిలెన్స్ జవాబు అంటున్నాము. ఇది ఒకటే చాలుతుందని నేననుకోవడం లేదు. స్టేట్ వాయిలెన్స్ జవాబు కాదు. గ్రామాల్లో నిరుద్యోగం తీర్చగలిగామా? గ్రామాలకు సంబంధించిన ఆర్థిక పరిస్థితిని వేళ్లూనేట్లు చేయాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగుపరచాలి.

పట్టణాల్లో ఒక చిన్న కిళ్లీ షాపు పెట్టుకొన్న వారు ఏ విధంగా సంపాదిస్తున్నారు, వారి పిల్లలు ఎంత బాగున్నారు, కంపటీటీవ్ ఎగ్జామ్స్‌లో వారి పరిస్థితి ఏమిటి? అదే గ్రామీణ ప్రాంతాల్లో 50,60 ఎకరాలు ఉన్న భూస్వాముల పరిస్థితి ఎట్లా ఉంది, వారి పిల్లల

పరిస్థితి ఎట్లా ఉంది కంపేర్ చేస్తే అర్థమౌతుంది. ఇక రెండు, మూడు ఎకరాలు ఉన్న వారి పరిస్థితి, చేతి వృత్తులు చేసుకొని జీవిస్తున్న వారి పరిస్థితి ఏమిటన్నది పరిశీలించండి. పట్టణ వాసుల, గ్రామీణ రైతుకూలీల పరిస్థితిని గమనించండి. పట్టణాలకు, గ్రామాలకు తేడాలు ఏ విధంగా ఉన్నాయో గమనించండి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రత్యేకమైన ఆలోచన చేయాలా లేదా అనే విషయం గుర్తుంచుకోవాలి. గడచిన కొన్ని సంవత్సరాలుగా, ఈ విషయంలో పూర్తిగా ప్రాధాన్యత ఇవ్వని పరిస్థితి కనిపిస్తున్నది. గ్రామాల్లో, పంటలు పండడం లేదు. పండిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతులు చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిగణలోకి తీసుకోవడం లేదు. ఈనాడు 'పల్నాడు' లో జరుగుతున్న **'కరువు దాడి'**కి ఇవే కారణాలు. వీటిని గుర్తుంచుకోవాలి. లేకపోతే ఇబ్బంది పడతారు. వీరు ప్రజలను పూర్తిగా చైతన్యం చేయాలంటున్నారు. గడచిన రెండు, మూడు దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూనే ఉన్నాము. సమస్య తీరడం లేదు. ఈ సమస్య తీరండం లేదని, లా అండ్ ఆర్డర్ సమస్యగా కాకుండా, సోషియో ఎకనామిక్ సమస్యగానే చూడండని మా కాంగ్రెస్ పార్టీ గడచిన కొన్ని మాసాల నుండి ఒక పెద్ద ఎఫర్ట్ చేసింది. ఇతర పార్టీల వారిని పిలిచి ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేసింది. పీపుల్స్ వార్ నుంచి ఒక మారిన ఆలోచన పంథా కనిపిస్తున్నది. ఇనీషియేటీవ్ తీసుకొమని ప్రతిపక్ష పార్టీలుగా మేము we have made it very clear earlier also. Again I take this opportunity to say that నెగోసియేషన్స్, డిస్కషన్స్‌లో పార్టిసిపేట్ చేయడానికి, మీకు వచ్చిన అవకాశాన్ని ఖచ్చితంగా వాడుకొని, మంచి అభిప్రాయం కల్గించమంటే ఒకసారో, రెండు సార్లో వారి తర ఫున కొంత మంది చర్చలకు వచ్చారు. అప్పుడే ఇజ్రాయిల్ కి సంబంధించిన ఆయుధాల గురించి మాట్లాడారు డి.జి.పి. గారు. లేకపోతే, వారంలో మరోచోట నుంచి ఎన్‌కౌంటర్‌లు పెద్దఎత్తున అదేపనిగా జయగుతున్నాయన్న ఇంప్రెషన్‌ని ఇచ్చారు. ఈ విధంగా, ఆ వచ్చిన అవకాశాన్ని ఎంతోకొంత మంది జారవిడుచుకొన్న సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ఇప్పటికి కూడా నెక్స్‌టాప్ సమస్యలకు ఒక సొల్యూషన్ ఆలోచించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచే విధంగా ప్రత్యేకమైన ప్రాధాన్యత చూపించి చర్యలు తీసుకోవడమే కాకుండా, గ్రామాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌చేయడం, ఏఏ ఏరియాల్లో వారు బాగా ఎక్కువగా ఉన్నారో, ఆ ఏరియాలకు స్పెషల్ ప్యాకేజీని ప్రకటించడం వంటి కార్యక్రమాలు చేయాలి. దాని ద్వారాఒక డైలాగ్‌కి కొంత అవకాశం కల్పించి వారిని మెయిన్ స్ట్రీమ్‌లో తీసుకోడానికి ప్రత్యేకమైన ప్రయత్నం చేయాలి. వీటన్నిటితోబాటు, చట్టాన్ని గుర్తించాల్సి అవసరం అందరికీ ఉందని తెలిసేలా, చట్టానికి సంబంధించిన మొరేల్ ఏ విధంగాను తగ్గకుండా చూసుకోవాలనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. నిన్న జరిగిన ఈ తీవ్రమైన సంఘటన పట్ల మా పార్టీ మరోసారి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నది. ఆ విధంగా చేసిన వారి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాము. మేము ప్రతిపాదించిన అమెండ్‌మెంట్‌ని తప్పనిసరిగా కన్‌సిడర్ చేయాలని, వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడం తప్ప మరో మార్గంలేదని గుర్తు చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

ఉ. 9.30

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, నిన్న వరంగల్ జిల్లాలో జరిగినటువంటి ఇన్సిడెంట్ బడుగు బలహీన వర్గాలు, ముఖ్యంగా ట్రైబల్స్ నివసిస్తున్న ప్రాంతంలో ఈ బస్సు దుర్ఘటన జరిగింది. అక్కడ బస్సును నక్సలైట్స్ పేల్చివేయడం జరిగింది. దానిలో 30 మంది వరకు చనిపోయారని పేపర్లలో వార్తను మేము చూశాము. ప్రభుత్వం 17 మంది చనిపోయినట్లుగా చెప్పడం జరిగింది. ఎంతమంది అయినా వారిని పొట్టన పెట్టుకున్న నక్సలైట్స్ యొక్క దుశ్చర్యను మేము ఖండిస్తున్నాము. అలా జరిగినందుకు విచారాన్ని తెలుపుతున్నాము. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాము. ఈ విషయంలో రాజశేఖర రెడ్డి గారు చెప్పినట్లుగా తుపాకి గొట్టం ద్వారా మార్పు వస్తుంది అనుకోవడం తప్పనీ , ఇన్ని సంవత్సరాలు ఐన తర్వాత అయినా , ఇప్పటికైనా దానిని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

నక్సలైట్స్ వారి మూవ్‌మెంట్ ప్రారంభమైన సందర్భంలో 25 సంవత్సరాల లోపు మేము మొత్తం మార్పు తెస్తామని, విప్లవం తెస్తామని ప్రచారం చేశారు. ఆ కాలం పూర్తి అయిన తర్వాత కూడా ఎవరైతే ఈ సిద్దాంతం చెప్పారో, ఈ సిద్ధాంతాన్ని

రచించారో వాళ్లు ఈ మూవ్‌మెంట్ నుండి విత్ డ్రా చేసుకోవడం, ప్రక్కకు తప్పుకోవడం చేశారు. అంటే ఈ సిద్ధాంతాన్ని ఎవరైతే రచించారో వాళ్లే ఇది సరైనది కాదని, దాని మీద విశ్వాసం లేక ప్రక్కకి వచ్చిన సందర్భంలో మిగతా వారు దానిని కొనసాగించడం , ఈ రకంగా నిరుపేదలు, అమాయకులైన వారిని బలిపెట్టడం సరైంది కాదని మేము అభిప్రాయపడుతున్నాము.

ఇది మొట్టమొదటిసారి జరిగిన సంఘటన కాదు. ఇదివరలో కాకతీయ ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన సంఘటనలో అమాయకులైన జనాలు ఎందరో చనిపోయారు. మహబూబ్ నగర్ బస్‌కు జరిగిన సంఘటన, కరీంనగర్ బస్ సంఘటనలో ఈ విధంగా అమాయకులైన వారిని బలిపెట్టారు. కొన్ని సందర్భాలలో ఒకరనుకుని ఇంకొకరిని కాల్చడం, పొరపాటు జరిగిందని ఆ తర్వాత మళ్లీ తప్పు జరిగిందని దానిని తప్పుగా గుర్తించడం జరిగింది. ఆ తర్వాత మళ్లీ తప్పు చేయడం , చెంపలు వేసుకోవడం ఇది వారికి మామూలు ఐపోయింది. వారు చేస్తున్న ఈ దుశ్చర్యలు ఏవైతే ఉన్నాయో వాటిని మానుకోవాలని చెప్పారు. వారు ప్రచారం చేస్తున్నటువంటి సిద్ధాంతం ఏదైతే ఉందో అది సరైనటువంటిది కాదు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఈ విధమైన పద్ధతిలో అధికారంలోకి వచ్చినటువంటి సందర్భాలు లేవు . మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశం . ఈ దేశంలో మార్పులు , ప్రజాస్వామికంలో చాలా మార్పులు జరిగాయి. ఎమర్జెన్సీ పీరియడ్‌ను కొనసాగించి అది పూర్తి అయిన తర్వాత బలమైనటువంటి పార్టీ అయిన దానినే ఆ సందర్భంలోనే ప్రజలు తీసి వేయడం, ఇంకో పార్టీకి పట్టం కట్టడం వంటి సందర్భాలు ఉన్నాయి. కాబట్టి నక్సలైట్స్‌ను నేను కోరుకునేది మీ సిద్ధాంతాన్ని ప్రచారం చేసుకోండి. దానిని తుపాకీ గొట్టం ద్వారా మేము మార్పు చేస్తామన్నది సరైన, సక్రమమైనది కాదని చెప్పి ఈ సందర్భంగా ఈ హౌస్ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

ఇంతకు ముందు చదువుకున్న వారు దీనిలో ముందుకు వచ్చారు. కాని రానురాను ఈ రోజు కాలేజీస్‌లో రిక్రూట్‌మెంట్ కూడా లేకుండా పోయాయి. గ్రామాలలో ఉన్న స్కూల్ డ్రాపౌట్స్, ఇంటర్మీడియట్ డ్రాపౌట్స్ చేసిన విద్యార్థులు దీనిలో చేరడం , ఒక తుపాకి పట్టుకుని హీరోయిజం టైపులో గ్రామాలలో పంచాయతీలు నిర్వహించడం , అది కూడా అనాగరికంగా పంచాయితీలు నిర్వహించి శిక్షలు వేస్తున్నామని చెప్పి అమాయకులను బలిపెట్టడం అన్నది అది సరైనది కాదు. ఇప్పటికైనా ఈ పంధాను వారు మార్చుకోవాలని తెలియజేస్తున్నాను. అదే సమయంలో రాజకీయ పార్టీలు అన్నీ కూడా, మనం అందరరం కలసి ఈ నక్సలైట్స్ జరిపిన ఈ ఇన్సిడెంట్స్‌ను ముక్తకంఠంతో ఖండించాలి. మన మంతా ఒకే వాయిస్‌తో వారి కార్యక్రమాలను ఎండగట్ట వలసిన అవసరం ఉంది. అదే విధంగా గ్రామాలలొ ఉండే ప్రజలను చైతన్యం చేయవలసిన అవసరం ఉందని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. చని పోయిన వారు ఎవరైతే ఉన్నారో వారికి రూ. 3 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం వారు చెప్పారు. ఇళ్ల స్థలాలు ఇస్తామని అన్నారు. మీరు ఇళ్ల స్థలాలను కాకుండా వారికి పక్కా గృహాలను కట్టివ్వాలని నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అలాగే ఎలిజిబిలిటీ ఉన్న వారికి అందరికీ ఉద్యోగాలను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అలాగే గాయపడిన వారికి ముఖ్యమంత్రి గారు లక్ష రూపాయలు, 50 వేల రూపాయలు ఇస్తున్నామని చెప్పారు. గాయాలైనటువంటి వారికి చికిత్స చేయించడం, దానికి వారికి ఎంత ఖర్చు అయితే అంత ఖర్చును, పూర్తిగా ప్రభుత్వమే భరించాలి. బాధ్యత వహించాలని కోరుతున్నాను.

వరంగల్ జిల్లాలో ఒక వ్యక్తి గాయపడి రెండు కాళ్లనూ కోల్పోవడం జరిగింది. అతని రెండు కాళ్లూ అతుక్కునేలా చికిత్స చేయించడానికి లక్షల రూపాయలు ఖర్చు అయినప్పటికీ అతని కాళ్లు తిరిగి అతుక్కోలేదు. అతను నడవలేని పరిస్థితిలో ఉన్నాడు. ప్రభుత్వం చనిపోయిన వారికి నష్టపరిహారం ఇస్తున్నారు. బ్రతికున్న వారికి వైద్యం విషయంలో ఎంత ఖర్చయినా ఖర్చు పెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేయాలని, ఆ విధంగా బ్రతికున్న వారికి , సీరియస్ ఇంజ్యూరీస్ అయిన వారికి డబ్బులు ఇవ్వడం

మంచిదే కానీ, వారికి వైద్యం అన్నది పూర్తిగా మనమే బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే సమయంలో ప్రభుత్వం ఈ సంఘటనల మీద కఠినంగా ఉండి వాటిని అణచివేయవలసిన అవసరం ఉంది. లా అండ్ ఆర్డర్‌లో ప్రభుత్వం తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే సమయంలో నక్సలైట్స్ మూవ్‌మెంట్‌ను బయట ఉంచి సంఘంలో ప్రజా సంఘాలని చెప్పి ఎవరైతే మాట్లాడుతున్న వారు ఇటువంటి సంఘటనలు జరిగినపుడు వాటిని తీవ్రంగా ఖండించాలి. మిగతా విషయాలలో మాట్లాతున్నపుడు మాట్లాడుతారు. ఈ సంఘటనలు జరిగినపుడు మాత్రం నోరు విప్పరు. వారు బయటకు రారు. కాబట్టి నేను ఈ ప్రజా సంఘాలను, ఈ మొత్తం సమాజం మొత్తం కూడా ఇటువంటి విషయాలు జరిగినపుడు తలదించుకునేలా వుంది. కాబట్టి ఇటువంటి వాటిని ఖండించాలని, ప్రభుత్వం ఈ మూవ్‌మెంట్‌ను ఆపాలని, మళ్లీ తిరిగి ఇలా జరగకండా చూడాలని తెలియజేస్తున్నాను. రాజకీయ పార్టీలన్నీ మరొకసారి కలసికట్టుగా ఉండి ఏకాభిప్రాయంతో ముందుకు పోయినట్లైతే తప్పకుండా మార్పు తీసుకురావడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

నేను రాజకీయ పార్టీలను కూడా కోరేది, ఒక్కొక్క పార్టీ ఒక్కోరకంగా బయట మాట్లాడటం, ఒకసారి నేను కూడా నక్సలైట్‌ను అనడం, నా కంటే నక్సలైట్స్ ఎవరు ఉన్నారనడం అది ఒక అడ్వెంచర్ అన్నట్లుగా మాట్లాడుతున్నారు. దాని వలన జరుగుతున్న ఇంప్లిమెంటేషన్ కూడా సమాజం మీద దాని ప్రభావం ఏ విధంగా పడుతుందన్నది ఎవరూ ఆలోచించడం లేదు. రాజకీయ పార్టీలు ఇప్పటికైనా ఈ సంఘటనలను కొనసాగించకుండా చూడాలనీ, అందుకు అందరూ కలసికట్టుగా ముందుకు రావలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అదే సందర్భంలో ప్రభుత్వం కూడా ఇటువంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

కొంతమంది కానిస్టేబుల్స్ మీద టార్గెట్ లోకి వస్తున్నారు. తర్వాత బదిలీ చేయబడుతున్నారు. కొన్ని సార్లు వారు సెలవు పెట్టి వారి ఊళ్లకు వెళ్లడం జరిగితే వారి వద్ద ఆయుధాలు లేవని వారిపై టార్గెట్స్ పెట్టడం జరుగుతోంది. వారు ఆ టార్గెట్ పాలవుతున్నారు. ప్రభుత్వానికి నా రిక్వెస్ట్ ఏమంటే పోలీసులు ఎవరిపైనైతే టార్గెట్స్ ఉన్నాయో వారికి ఆ పర్టిక్యులర్ ఏరియా నుంచి బైటకు వెళ్లడం జరిగినపుడు, వారికి ఇండిపెండెంట్‌గా , వ్యక్తిగతంగా లైసెన్స్‌లు ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను.

ఉ.9.40

లైసన్సు ఇచ్చినట్లయితే కొంతమంది సొంత ఆయుధలుగా కొనుక్కోడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం దగ్గర సీజ్డ్ వెపన్సు ఉన్నాయి, కేవలం పైన ఉన్నటువంటి ఉన్నతాధికారులు వాటిని 5,10 వేల రూపాయలు తీసుకుంటున్నారు. అటువంటి వాటిని కానిస్టేబుల్సుకు ఇచ్చినట్లయితే వాళ్లకి ఎప్పుడు కూడా సెల్ఫ్‌ప్రొటక్షన్ కొరకు పనికి వస్తాయి. ఈసందర్భంలో చెప్పిన వాటిని ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచించాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ట్రైబల్స్ మీద జరిగినటువంటి ఇన్సిడెంటును నేను తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వం ప్రతిపాధించిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**SRI ASADUDDIN OWAISI:** Chairman sir, on behalf of my party I totally support the resolution that has been moved by the Hon'ble Chief Minister. I would like to condemn this mindless violence. In yesterday's blast more than fourteen people have lost their lives and sixteen people are seriously injured. It is a known fact that the greyhounds' forces and police forces are moving in civilian vehicles. Day before yesterday, an encounter took place during the combing operations. Not only in this

particular operation but also in general the police and greyhounds' forces are moving in APSRTC and civilian vehicles.

It is most unfortunate that innocent civilians are caught of in this cross fire. This august House has lost so many Members i.e., both sitting as well as ex-members. This has become tit for tat game. If today some naxalites are killed in an encounter, tomorrow some police constables or inspectors are attacked and they are either injured or killed. It is a known fact that the bullet cannot be an answer for a bullet. How should we end this cycle of mindless violence?

From the last seven years, I have been a member of this august House. The officials of police department have fed many times this august House with wrong statements. It was told that these activities are finished, they have seized so many weapons, they have arrested so many naxalites and so many naxalites have been killed. The Hon'ble Chief Minister has toured various parts of the world and he has gone to various parts of the world. I am sure he must have seen as to how this type of activities and problems of insurgency are being controlled in other countries. As far as I know the activities in those countries are not only dealt with bullet but negotiations are also taking place. I would like to request the Hon'ble Chief Minister to ensure that this mindless violence should end. I can say with full responsibility that in Telangana region thousands of households have been completely destroyed and thousands of youth have lost their lives or their lives are finished. It is high time that we should find a way to end this mindlies violence. We know that people are dying on both sides. The yesterday's incident reminds us of the train accident at Moula Ali that happened twelve years ago.

I totally support the resolution that has been moved by the Hon'ble Chief Minister and I convey my condolences to the people who have lost their lives in yesterday's bomb blast. Thank you, sir.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి సంతాప తీర్మానాన్ని సిపిఐ (ఎం) పార్టీ పక్షాన సంపూర్ణంగా బలపరుస్తున్నాము. ప్రత్యేకించి తీవ్రవాదంతోటి వ్యక్తిగత హింసావాదంతోటి ఏ సమాజంలో కూడా మార్పు రాలేదు. సామాజికమైన మార్పు ఎక్కడ కూడా వచ్చిన ఉదంతాలు లేవని చెప్పి ఈసందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ రోజు జరిగిన హింస అతి దారుణంగా తయారు అయిపోయినది. పోలీసుల మనోధైర్యాన్ని పెంపొందించడం కోసం ఆ వైపు నుంచి ఏదో రకమైన మోరల్ బూస్టింగ్ సపోర్టు, నక్సల్సు వాళ్లకి సంబంధించిన పద్ధతులో వాళ్ల మొనోధైర్యం కోసం వాళ్ల క్యాడర్‌ను నిలబెట్టుకోవడం కోసం వాళ్లు. ఇది పోలీసులు మధ్యన నక్సల్స్ మధ్యన జరుగుతున్నటువంటి పోరు కానే కాదు. ఎందుకంత గట్టిగా చెబుతున్నాను అంటే నక్సల్‌బరీ ఉన్న ప్రాంతం బెంగాల్. ఆ బెంగాల్ లోనే ఈ రకమైన కిరాతక చర్యలు జరగకుండానే అరికట్టబడ్డది. అది నక్సల్సు సమస్య కాదు. నక్సల్సు అనే వాళ్లు రాజకీయ, ఆర్థిక, సామాజిక కారణాలు చేత ఉత్పన్నం అవుతున్నారు. ఆ ప్రాధికమైన అంశాల మీద పూర్తిగా డ్రైవ్ చేయడంవల్ల అరికట్టిన్నారని చెప్పి నేను భావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ చూసినాసరే యువత ఆర్థిక కారణాలు, నిరుద్యోగ కారణాలు, అనేక రకాలు అయిన సమస్యలతో సతమతమవుతున్న పరిస్థితులలో పెడతోవపడుతున్న పరిస్థితి వున్నది. అందుకని ఈ విషయాలు కూడా మనం గమనంలోకి తీసుకొని ఆలోచించి తగిన పరిష్కార మార్గాన్ని కనుక్కొవలసి అవసరం వున్నదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజశేఖరరెడ్డిగారు యాడింగ్ ఇచ్చారు దానిని కూడా చేరిస్తే బాగుంటుందని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను. చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగావకాశలు ఇస్తామన్నారు. మోర్ ద్యాన్ 50 శాతం డిజేబులు వచ్చినటువంటి క్షతగాత్రులకు కూడా మీరు ఇస్తామన్న ఎక్‌గ్రేషియా సరిపోదు. ఇప్పటికే కొంతమందిని మేము పరిశీలన చేసినాము, కదలలేని పరిస్థితులలో తిండి లేని పరిస్థితిలలో స్టార్‌వేషన్ పరిస్థితి వున్నది. ఆ రకంగా డిజేబుల్సు కూడా సాధ్యమై చేయగల్గిలతే ఏదో ఒక ఉద్యోగఅవకాశలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. చినపోయిన వారి కుటుంబాలకు మా పార్టీపక్షాన ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ గుమ్మడి నరసయ్య(ఎల్లందు): అధ్యక్షా, నిన్న వరంగల్ జిల్లాలో ఏటూరునాగారం దగ్గర జరిగిన ఘటన చూసినప్పుడు ఎవరైనా చలించడం సహజం . ఈ చర్యలు దుర్మార్గమైనటువంటిది ఈ ఘటనను మా పార్టీ సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు,రాజశేఖరరెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి క్షతగాత్రులకు సహాయకారిగా ఉన్నది అనేది చాలా సంతోషమైన విషయం . ఈ పీపుల్సు వార్ అనుసరిస్తున్న విధానల ఎడల కొన్ని సంవత్సరాల నుండి ఎవరు అధికారంలో ఉన్న వైఫల్యం చెందుతున్నారు అంటే చాలా విచారంగా వుంది. నక్సలిజం పెరగడానికి కారణాలు ప్రభుత్వాల వైపు నుండి కూడా ఉన్నాయి అనేది మనం గుర్తుంచుకోవాలి. ఈ రోజు వ్యవస్థ మారాలి అని పీపుల్స్ వార్ అంటున్నారు. అట్లాగే ప్రభుత్వం కూడా ఉన్నటువంటి వ్యవస్థను బాగు చేయాలి అంటుంది, మారడం ఏమిటి, బాగుచేయడం ఏమిటి? అనే దానికి వచ్చినప్పుడు ప్రభుత్వాలు ఇప్పటి దాకా ప్రజలకు సంబంధించిన విషయాలు పరిష్కరించడంలో, మేము చాలా సాధిస్తున్నాము, చాలా అభివృద్ది చెందాము అంటున్నారు. కాని ఎక్కడ వేసిన గొంగళి అక్కడ వేసినట్లులాగానే నిరుద్యోగం పెరిగిపోతుంది, దారిద్ర్యం పెరుగుతా వస్తుంది, నీటివనరులు డెవలప్‌చేయడం లేదు, వెనుకబడిపోయాము. వాళ్లు వ్యవస్థ మారాలి అంటున్నారు, ఏ పరిస్థితులలో మారోలో అర్దం కావడం లేదు. పోడు భూములు నరుక్కొని సాగు చేసుకుంటున్న వాళ్లకు పోడు భూములకు పట్టాలు ఇవ్వమని అంటున్నాము. వాళ్లు చేసుకొనే కూలికి కనీస వేతనాలు సక్రమంగా అమలు చేయమంటున్నాము.

ఉ.9.50

అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం, చదువు, ఆరోగ్య సౌకర్యాలు కల్పించటమే అనుకుంటున్నాము. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవటానికి కావలసిన సహాయం చేయమంటున్నాము. ఈ పద్ధతిలో ప్రజలను ఆర్థికంగా అభివృద్ధిచేయటానికి తోడ్పడితే వ్యవస్థ మారినట్లుగా మేము అనుకుంటున్నాము. కాని వారు ఏమంటున్నారు? ఇక్కడ ఉన్నటువంటి ధనిక వర్గాన్ని నిర్మూలించటం, వారిని అణచివేయటం చేస్తామని వర్కర్సను నిర్మూలించే పద్ధతిలో చేస్తున్నారు. ఇది ఒక సినిమా టైప్ అయినది. హీరోలు యాక్షన్ చేస్తుంటే ప్రేక్షకులు చూస్తున్నట్లుగా ఉన్నది. ప్రజలను చైతన్యవంతులను చేయటం, ప్రజలయొక్క సమస్యలను దృష్టిలో పెట్టుకుని వాటిని పరిష్కరించటం జరగాలి. ఇది ఒకటి, రెండు సంవత్సరాలనుండి కాదు 1969లో నక్సల్‌బరి స్టార్ట్ అయినప్పటినుండి ఉన్నది. అందులోనుండి బయటపడిన నక్సల్స్ ఉన్నారు. కాని కొందరు ఇంకా దీనినుండి బయటపడలేదు. కాకతీయ ఎక్స్‌ప్రెస్ సంఘటనగాని, ఎమ్.ఆర్.ఓ. ఆఫీసు పేల్చి వేసిన సంఘటనగాని, పోలీసు అధికారులను చంపిన సంఘటనలవల్లగాని వ్యవస్థలో మార్పు రాదు. ప్రజా అవసరాలు, వెనుకబడి ఉన్న ప్రజలను ముందుకుతీసుకువెళ్లటం, వారి కోర్కెలు తీర్చే పద్ధతిలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం, ఆ ప్రాంతాలను అబివృద్ధి చేయటానికి కావలసిన ఏర్పాట్లు చేయటంవంటి కార్యక్రమాలు నిర్వహించినప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుంది.

ఒకసారి చెన్నారెడ్డిగారి టైమ్‌లో నిషేధం ఎత్తివేసి వారికి అవకాశం ఇచ్చారు. మరలా వచ్చిన ప్రభుత్వం నిషేధం ప్రకటించినది. నిన్న, మొన్నటివరకు ఈ ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమని ముందుకువచ్చారు. చర్చల్లో ఎవరు విఫలమయ్యారు, ఎందుకు విఫలమయ్యారు అనేది తెలియదుగాని ప్రభుత్వం కూడా ఆలోచించుకోవలసిన అవసరం ఉన్నది. ఎక్స్‌గ్రేషియా ఇస్తే సహాయం చేసినట్లు అవుతుందేమోగాని వారి ప్రాణాలు తిరిగి తెచ్చి ఇవ్వగలమా? వారి ప్రాణాలు నిలబెట్టగలమా? కాంగ్రెస్, తెలుగుదేశం, సి.పి.ఐ, సి.పి.ఐ. (ఎం), సి.పి.ఐ. (ఎం.ఎల్), బి.జె.పి. వారు మనుషులే, చనిపోయిన గిరిజనులూ మనుషులే. ఈవిధంగా మనషులను మనుషులు చంపుకుంటూ పోతుంటే ప్రాణాలు కోల్పోయినవారికి ఏ పద్ధతిలో సహాయం అందచేసినా అది మనకు సంతృప్తి ఇవ్వదు. అయినప్పటికీ ఇటువంటి సహాయం అందించాలి, ఆదుకోవాలి. అటువంటి కుటుంబాలను ఆదుకోవటంలో ముందుండవలసిన అవసరం ఉన్నది. అట్లా ఆలోచించటం కరెక్టే. ఈ చంపుకోవటం ఎప్పుడు పోతుంది? వారిని ఏమి చేయాలి? ఈ ప్రశ్నలకు జవాబులు వెతకవలసిన అవసరం ఉన్నది. వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటినుండి నేను చూసిన ఘటనలు, నాకు ఉన్న అనుభవంతో కొన్ని విషయాలు చెబుతాను. పోలీసులు ఇళ్లలో ఉన్నవారిని కూడా పట్టుకుపోయి

కాల్చి చంపుతున్నారు. వారిని నిర్మూలించేందుకు వీరు, వీరిని నిర్మూలించేందుకు వారు చేస్తున్న యుద్ధంలో సామాన్యులు, మామూలు జనం ఆగమైపోతున్నారు. కాకతీయ ఎక్స్‌ప్రెస్ తగులబెట్టినప్పుడు వారికి శత్రువులైనవారెవరూ చనిపోలేదు. ఎవరికోసమైతే పోరాడుతున్నామని చెబుతున్నారో ఆ సామాన్య జనం చనిపోయారు. గిరిజనులకు హక్కులు కల్పించాలని, వారి ప్రాంతాలు అభివృద్ధి కావాలని అంటున్నారు. ఏ రకమైన అభివృద్ధి? ఒక ప్రాజెక్ట్ చేపడదామంటే ఆ ప్రాంతానికి వెళ్లే అవకాశమే లేదు. రోడ్డు పోద్దామంటే కాంట్రాక్టర్, అధికారులు పోలేరు. అటువంటప్పుడు ఏ పద్ధతిలో అభివృద్ధిలో కావాలంటున్నారు? ఈ పద్ధతిలో జనాన్ని చంపుతున్నారు. ఎవరి కోసం ఈ ఉద్యమం? ఇది ఎవరి విధానం? కమ్యూనిజం అంటే జనాన్ని చంపటం కాదు. జనాల్లో విశ్వాసాన్ని చూరగొని వారిని చైతన్యవంతులను చేసి, వారి సమస్యల కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం అని నేను అనుకుంటున్నాను.

సి.ఎం.గారు లెక్కలు చెప్పారు. వారి పార్టీలో జనం ఎంతమంది చనిపోయారో లెక్కలు చెప్పారు. జనాన్ని , ప్రజలను దుర్మార్గంగా హత్య చేయటం మేము చూశాము. ఈ దుర్మార్గపు విధానాలను విడనాడాలి. అదే సమయంలో ప్రభుత్వంవైపునుండి, పోలీసులవైపునుండి సంయమనం పాటించాలి. ఇంట్లో ఉన్నవారిని చంపటం తగదు. ఉదాహరణకు బెల్లి లలిత, అడ్వకేట్ పురుషోత్తం, టీచర్ హజం అలీ, గద్దర్‌లపై జరిగిన సంఘటనలు. గద్దర్ ఇంట్లో ఉన్నప్పుడు కాల్చివేయటం అనేది పోలీసులు చేయించిన సంఘటనే అనేది చాలా క్లియర్‌గా అర్థమౌతోంది. ఇటువంటి పద్ధతులు వీరు అనుసరిస్తూ పోతుంటే అటువంటి పద్ధతులు వారు అనుసరిస్తున్నారు. వీరిద్దరి మధ్యా జనం చనిపోతున్నారు. జనానికి రక్షణ లేకుండా పోతోంది. ఇరువైపులనుండి ఇటువంటి విధానాలకు స్వస్తి చెప్పి వీరందరూ కలసి ప్రజలను అభివృద్ధిచేయటానికి, వీరికి రక్షణ కల్పించటానికి ప్రయత్నం చేయాలి. మరొక్కసారి ఆ దుర్ఘటనను ఖండిస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు మా పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి(నర్సంపేట): అధ్యక్షా, రాత్రి ఏటూరునాగారం మండలం చింతగూడెం ప్రాంతంలో పీపుల్స్‌వార్ ఘాతుకానికి అమాయక గిరిజనులు బలికావటాన్ని మా తెలుగుదేశం పార్టీ తరపునుండి ఖండిస్తూ గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈనాడు ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు, వివిధ రాజకీయపార్టీలు ఒక్కసారి ఆలోచించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. నక్సల్‌బరి ఉద్యం ఆనాడు ఏ కారణాలవల్ల ప్రారంభించబడింది, ఈనాడు ఈ నక్సల్‌బరి ఉద్యమం ఏ దిశలో పోతోందనేది నక్సల్‌బరిలో పాల్గొంటున్న నాయకులు కూడా ఒక్కసారి ఆలోచించుకోవాలి. 1963-64 ప్రాంతంలో శ్రీకాకుళంలో ఈ నక్సల్‌బరి ఉద్యమం ప్రారంభమైన విషయం మనందరకు తెలుసు. ఆ రోజు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, జమీందారీ వ్యవస్థను దృష్టిలో పెట్టుకుని, బడుగు మరియు బలహీనవర్గాలవారికి జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని మేధావి వర్గానికి సంబంధించినవారు వారిని కాపాడాలనే ఉద్దేశంతో, అరాచకాలను అరికట్టాలనే ఉద్దేశంతో, ఒక సదుద్దేశంతో నక్సల్‌బరి ఉద్యమం ప్రారంభించిన విషయం మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి.

ఉ.10.00

ఆ రోజున బడుగు, బలహీన వర్గాల ప్రజలను, ముఖ్యంగా దళితులను, ట్రైబల్స్‌ను అణగదొక్కి, వారికి అన్ని విధాలా అన్యాయం చేసి అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్న జమీందారులకు బుద్ధి చెప్పి వారి దుశ్చర్యలను అణచి వేయడానికి బాగా చదువుకున్న వర్గానికి చెందిన మంచి మంచి డాక్టర్లు ఇంజనీర్లు మొదలైన వారితో కూడిన ఒక మేధావి వర్గం ఇటువంటి నక్సల్‌బరీ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగింది. అనాడు తప్పు చేసిన వారిని తమ ప్రవర్తన మార్చుకొమ్మని పదే పదే హెచ్చరించడం జరిగేది తప్ప వెంటనే అలాంటి వారిపై చర్య తీసుకోవడం జరిగేది కాదు. అలా ఎన్నిసార్లు హెచ్చరించినా పెడచెవిన

పెట్టిన వారిపై మాత్రమే వారు యాక్షన్ తీసుకోవడం జరిగేది. కాని ఈనాటి నక్సల్‌బరీ ఉద్యమ కారుల వల్ల జరుగుతున్న సంఘటనలు పూర్తిగా హింసాత్మకంగా మారిపోయాయి. ఆ ఉద్యమంలో పని చేస్తున్న వారికి ఆనాటి వ్యవస్థ మీద కాని ఉద్యమం మీద కాని పూర్తిగా అవగాహన లోపించడం వల్లనే ఇటువంటి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. అలాంటి హింసాయుత చర్యలకు పాల్పడుతున్న వారు ఒక్కసారి ఆలోచించుకోవలసిన అవసరముందని విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ఏమాత్రం విశ్వాసం కాని అవగాహ న గాని లేకపోవడం వల్లనే ఇలాంటి కిరాతక చర్యలకు పాల్పడుతున్నారు తప్ప నిజంగా వారి కిరాతకాలకు అమాయకులైన వారు, సామాన్య ప్రజానీకం బలవుతున్నవిషయం వారు గుర్తించాలని మనవి చేస్తున్నాను. వారు చేస్తున్న దుశ్చర్యలు ప్రజల పాలిట గొడ్డలిపెట్టుగా పరిణమించి అమాయకులైన బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు బలి కావడమనేది వారి ఉద్యమస్ఫూర్తికి విరుద్దమని వారు గమనించవలసిన అవసరముంది. ఈనాడు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైనగ్రామీణ ప్రాంతాలలో జరిగే అభివృద్ధిని అడ్డుకోవడం, ఆయా గ్రామాలలో అల్లకల్లోలం సృష్టించి అక్కడి ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురి చేసి వాటిని అభివృద్ధి చెందనీయకుండా వెనుకబడిన ప్రాంతాలుగానే ఉండేవిధంగా వారు ప్రవర్తించడం ఆ నక్సల్‌బరీ ఉద్యమానికి విరుద్ధమని వారికి గుర్తు చేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలనన్నింటిని అభివృద్ధి చేసి అక్కడ మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలన్న ఆలోచనతో తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుండగా గ్రామీణ ప్రాంతాలు వెనుకబడి వుంటేనే తమకు మనుగడ వుంటుందన్న ఉద్దేశంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ఆ గ్రామాల దరిచేరనివ్వకుండా వాటిని అడ్డుకునే విధంగా ఈ నక్సల్స్‌చర్యలు వుండడం చాలా దురదృష్టకరమని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.ఈనాడు వారు జరుపుతున్న హింసాత్మక సంఘటనలన్నీ కూడాఏవిధంగా వుంటున్నాయంటే తమ ఉద్యమానికి అడ్డు వచ్చారనో, పోలీసు ఇన్ఫార్మర్లనో నెపం మోపి వారు బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీలు, ఎస్టీలు అన్నది కూడా ఏమాత్రం చూడకుండా వారిమీద అనవసరంగా విరుచుకుపడుతున్నారు. ఆమధ్య జరిగిన కాకతీయ ఫాస్ట్ ప్యాసెంజర్‌పై జరిపిన దాడి సంఘటన నుండి నేటి ఏటూరు నాగారం బస్ సంఘటన వరకు కూడా వారు ప్రజల్లో తాము కోల్పోయిన పట్టును తిరిగి సాధించడానికి అవలంబిస్తున్న దుస్సంఘటనలేనని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అయితే ఇలాంటి సంఘటనల వల్ల ప్రజల్లో తాము కోల్పోయిన విశ్వాసాన్ని కాని పట్టును కాని తిరిగి పొందలేరని ఇటువంటి సంఘటనలు ప్రజల మనోభావాలను మరింతగా దెబ్బ తీస్తాయన్న విషయాన్ని వారు గమనించాలని కోరుతున్నాను. నిన్న దుస్సంఘటన జరిగిన చింతగూడెం, తుపాకుల గూడెం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అక్కడ రోడ్డు వేయడానికి కూడా శాంక్షన్ చేసింది. అయితే అక్కడ రోడ్డు పని జరగకుండా వుండడం కోసం ఆ రోడ్డు కాంట్రాక్టర్‌ను పని చేయించకుండా అడ్డుకోవడంతో ఆ ప్రాంతంలోని గిరిజన ప్రజలు మాకు రోడ్డు రాకుండా అడ్డుపడుతునారన్న వుద్దేశంతో వారిపై తిరుగుబాటు చేసి వారిని బహిష్కరించడమే కాకుండా వారంతట వారే ఆ రోడ్డును ఏర్పాటు చేసుకున్న విషయాన్ని నేను ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా ప్రతి సంవత్సరం అక్కడ జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగాఅక్కడికి వచ్చే ప్రజల ఉపయోగం కోసం దాదాపు పది, పదిహేను గ్రామాలను కలిపేటటువంటి ఒక బ్రిడ్జిని ప్రభుత్వం కట్టించే విషయంలో కూడా వారు అడ్డుపడినప్పుడు ఆ ప్రాంతంలోని డ్వాక్రా గ్రూపు మహిళల ప్రోత్సాహంతో ఆ బ్రిడ్జిని పూర్తి చేసిన విషయం కూడా వారు ఒకసారి ఆలోచించవలసిన అవసరముంది. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను వారు ఎంత చిన్న కుటుంబం నుండి వచ్చినా వారు బడుగు బలహీన వర్గాల వారని చూడకుండా, దళితులు, గిరిజనులని కూడా చూడకుండా దారుణంగా చంపుతూ పోవడం ఎంతవరకు సమంజసమో ఒకసారి వారు ఆలోచించుకోవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను. స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు పార్టీని స్థాపించినఅనంతరం ప్రజల్లో రాజకీయ చైతన్యం వచ్చి కులమత, వర్గ భేదాలు లేకుండా బడుగు, బలహీన వర్గాల ప్రజలు, దళితులు, గిరిజనులు అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారికి రాజకీయ అవకాశాలు రావడం, అలా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేయాలన్న తలంపుతో ఎమ్ పిటి సిలుగా, జడ్ పి టి సిలుగా ఎమ్ పి పిలుగా సర్పంచులుగా ఎన్నికై ప్రజలకు సేవ చేస్తున్న అలాంటి వారిని వారు ఎస్సీలని కాని ఎస్టీలని కాని బీసీలని కూడా చూడకుండా అతి దారుణంగా చంపి వేయడం వల్ల ఆ కుటుంబాల వారు నిరాశ్రయులైతే వారిని ఆదుకునే దిక్కెవరని నేను వారిని ప్రశ్నిస్తున్నాను.

గతంలో కూడా నిరాడంబరుడు, సౌమ్యుడు అయిన ఒక గిరిజన ప్రజాప్రతినిధి అయినటువంటి రాగ్యానాయక్‌ను అతి దారుణంగా చంపి ఆ తరువాత ఆయనను చంపడంలో పొరపాటు జరిగిందని క్షమాపణలు చెప్పడం ఎంతవరకు సమంజసమని కూడా నేను అడుగుతున్నాను. అదేవిధంగా వరంగల్ జిల్లాలో ఒకరనుకొని ఒకరిని చాలామందిని పొట్టన పెట్టుకోవడం జరిగింది. ఇలా ఎంతమంది అమాయకులను పొట్టన పెట్టుకుంటారు? ఇప్పుడు జరిగిన సంఘటన గురించి కూడా రేపో ఎల్లుండో పొరపాటున చేశామని క్షమాపణ చెబుతూ స్టేట్‌మెంట్లు ఇస్తారు. ఈవిధంగా దారుణంగా చంపడం .... ఆ తరువాత క్షమాపణలు కోరడం .. ఇలా ఎందుకు చేస్తున్నారో ఒకసారి ఆలోచించుకోవాలని కోరుతున్నాను.ఈనాడు ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం చేపట్టి అధికారులనే ప్రజల వద్దకు పంపి అన్ని గ్రామాల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అభివృద్ధి పరుస్తున్న సందర్భంలో వారు ప్రభుత్వ కార్యాలయాలను, ప్రభుత్వ భవనాలను పేల్చివేసి అక్కడి అధికారులు తమ బాధ్యతలను విధులను నిర్వర్తించకుండా అడ్డుకుంటున్నారు. కేవలం తుపాకీ ద్వారానే రాజ్యాన్ని సాధిస్తామని చెబుతున్నారు. కాని నేడు తుపాకీకన్నా, అణుబాంబు కన్నా ప్రజాస్వామ్యమే మిన్న అని ప్రపంచంలోని అన్ని దేశాలు గుర్తించి ఆ బాటలో నడుస్తుంటే గ్రామాలలోని ప్రజల తిరస్కారానికి గురయిన కొంతమంది చదువులేకుండా జులాయిగా తిరిగే వ్యక్తులను ఇలాంటి వుద్యమంలోకి ఆకర్శించడం నేడు నక్సలైట్లు చేస్తున్న పని. వాళ్లు మైనరా, మేజరా అని కూడా చూడకుండా ఇలాంటి వారిని తమ గ్రూపులో చేర్చుకుంటున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని తెల్లదేవరపల్లిలో 14 సంవత్సరాల మైనర్ బాలికను అచ్చంపేట గెరిల్లా దళంలో చేర్చుకోవడమే ఇందుకు నిదర్శనం. ఇలాంటి మైనర్‌లను తమ వుద్యమంలో సమిధలుగా వుపయోగించుకొని వారిని బలిపశువులుగా చేస్తున్నారు. మా వరంగల్ జిల్లాకు సంబంధించి ఇద్దరు ఎంపిపి, జడ్‌పిటిసిలనే కాకుండా చాలామంది ప్రజాప్రతినిధులను హతమార్చడం జరిగింది. నా నియోజకవర్గానికి సంబంధించి అతి సాధారణ కుటుంబం నుండి వచ్చి ప్రజలకు సేవ చేయాలన్న తలంపుతో రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీలో చేరిఖానాపురం ఎంపిపిగా ఎన్నికైన మేడి రాములు అనే వ్యక్తి ని వీరు అతి దారుణంగా చంపడం జరిగింది. ఈ విధంగా ప్రజా సేవ చేయాలన్న తలంపుతో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన అతి సాధారణ కుటుంబాల నుండి వచ్చిన వారు వాళ్లు ఎస్సీలా, ఎస్టీలా, బీసీలా అన్న తేడా లేకుండా నిర్ధాక్షిణ్యంగా పొట్టన పెట్టుకుంటున్నారు.

ఉ 10.10

అదే విధంగా చిన్న కుటుంబం నుంచి వచ్చిన ఎంపిపి బక్క సాంబయ్యను కూడా దారుణంగా చంపడం జరిగింది. ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో సంఘటనలున్నాయి . వాళ్లు తమ సిద్ధాంతాలకు విరుద్ధంగా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. బస్సు దుర్ఘటనలో మరణించిన వ్యక్తులకు ఈరోజు ముఖ్యమంత్రిగారు ఒక్కొక్కరికి రూ. 3 లక్షలు ఎక్స్‌గ్రేషియా, అదే విధంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రకటించడం ఎంతో ముదావహం. దాన్ని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ సంఘటనలో వికలాంగులైన వాళ్లకు ఒక లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా కూడా ప్రభుత్వపరంగా ప్రకటించడం జరిగింది. ఈ వికలాంగులకు సంబంధించి ముఖ్యమంత్రిగారికి ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. వీళ్లు జీవన భృతిని ఏర్పరుచుకోవాలంటే అవకాశాలుండవు, పెద్ద కుటుంబం వుంటుంది కాబట్టి ముఖ్యమంత్రిగారు కొంచెం సానుభూతితో ఆలోచించి, ఈ వికలాంగులైన వారికి విద్యార్హతలనుబట్టి కనీసం అటెండర్ స్థాయి ఉద్యోగమైన ఇప్పించవలసిన అవసరం వుందని మనవి చేస్తూ, ముఖ్యమంత్రిరు దయచేసి ఈ సభలోనే దానిపై నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. నక్సల్బరీ వ్యవస్థలో వున్న వారు తిరిగి మరొక సారి ఆలోచించుకోవలసిన అవసరం ఎంతైనా వుందని, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను గుర్తించి, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో వారు కూడా భాగస్వామ్యం తీసుకుని ప్రజల మన్నలను పొంది, ఈ వ్యవస్థ ద్వారానే ప్రజా ప్రతినిధులుగా ముందుకు రావలసిన అవసరం వుందని, దాని ద్వారానే ప్రజలకు మంచి చేసిన వారవుతారని మనవి చేస్తున్నాను. ఈ ఆంధ్ర రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే విప్లవ గ్రూపులు, ఫ్యాక్షనిజం లేకుండా వుండవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈరోజు వెనుకబడ్డ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఎటువంటి డిస్టర్బెన్స్ వుండ కూడదు. ఈ వెనుకబడ్డ ప్రాంతాలలో ఈరోజు డిస్టర్బెన్సెస్ వుండడం మూలంగా ఇండస్ట్రియలిస్టులు, వ్యాపారవేత్తలు అక్కడికి వెళ్లలేకపోతున్నారు. ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే అక్కడ పరిశ్రమల రావలసిన అవసరం వుంది. కాబట్టి ప్రజాస్వామ్యం

మీద గౌరవం వున్న ప్రజాప్రతినిథుల కోరికను మన్నించి, ప్రజల కోరికను మన్నించి నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని ఈ సభాముఖంగా విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ పి. వీరయ్య(ములుగు): అధ్యక్షా, ములుగు నియోజకవర్గం, ఏటూరు నాగారం మండలంలో గల చింతగూడెం –సింగారం గ్రామాల మధ్యన జరిగిన బస్సు పేలుడు దుర్ఘటన చాలా చింతించదగ్గది, విచారకరమైనది. ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు, సివియర్ ఇంజూరీస్ అయిన వారి కుటుంబాలకు, అదే విధంగా స్వాక్షికంగా దెబ్బతిన్న వారికి ముఖ్యమంత్రిగారు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా వారి కుటుంబాలకు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా ను. అదే విధంగా ఇంజూరీస్ అయిన వాళ్లను సాధారణ ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గాకుండా మనకున్నటువంటి నిమ్స్ ప్రభుత్వ హాస్పిటల్‌లో అడ్మిట్ చేసి వారికి మెడికల్ ట్రీట్‌మెంటు ఇప్పిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వపరంగా ఇవ్వడమే గాకుండా వాళ్ల పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువు చెప్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చనిపోయిన వాళ్ల కుటుంబాలలో వున్న పిల్లలలో, కుటుంబంలో ఒకరికి తప్పనిసరిగా ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం . ఏటూరునాగారం నుంచి తుపాకుల గూడెం వరకు దాదాపు అంతా మట్టి రోడ్డే వుంది, బి. టి. రోడ్డంటూ ఏమీ లేదు. ఒకరకంగా చూస్తే ములుగు ప్రాంతంలో 40, 50 కిలోమీటర్ల వరకు ఈ మట్టి రోడ్ల మీదే నడిచి వేరే ప్రాంతానికి పోయే పరిస్థితి వుంది. దీన్ని దృష్టిలో వుంచుకుని, ఇలాంటి వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేకమైన ప్యాకేజీని ప్రకటించి, ఆప్రాంతాన్ని త్వరితగతిన అభివృద్ధి చేయవలసిన ప్రభుత్వం మీద వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ ప్రాంతంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా చాలా తక్కువగా వున్నాయని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. కాబట్టి వ్యవసాయానికి సంబంధించి ఆ ప్రాంతంలో వుండే నీటి వనరులను సద్వినియోగం చేసుకోవడానికి ప్రాజక్టుల నిర్మాణం చేపడితే అభివృద్ధి చోటు చేసుకుని ఇలాంటి సంఘటనలు, కార్యక్రమాలు జరగకుండా వుంటాయని, ఆ దిశలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ ప్రాంతంలో ఎటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయో ప్రభుత్వానికి తెలుసు. కాబట్టి ప్రభుత్వమే చొరవ తీసుకుని చర్చల ద్వారా గాని, ఏదో రకంగా వారు జనజీవన స్రవంతిలో కలిసిపోయేలా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీదే వుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈనాడు జరిగిన సంఘటనను దృష్టిలో వుంచుకుని, మళ్లీ అటువంటివి పునరావృతం గాకుండా ఈ ప్రాంతం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ఒకటిన్నర సంవత్సరం క్రితం ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేసినటువంటి దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించినట్లయితే ఆ ప్రాంతం కొంత అభివృద్ధి చెందడానికి అది దోహదపడుతుందని గుర్తు చేస్తూ, ఆ ప్రాంతంలో వున్న వనరులు, మౌలికసదుపాయాలు ఆ ప్రాంత అభివృద్ధికి దోహద పడేలా ఒక ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని కోరుతున్నాను. అన్ని రంగాలలో ఆ ప్రాంతం అధమ స్థాయిలో వుంది, అక్కడ నివశిస్తున్న వారంతా కూడా దాదాపు గిరిజనులే. ఇప్పటికీ గిరిజనులు బయటకు పోవాలంటే 40, 50 కిలోమీటర్లు మట్టి రోడ్ల మీద నడిచి పోయే పరిస్థితి వుంది. కాబట్టి వెనుకబడిన ఈ ప్రాంతం అభివృద్ధికి ప్రత్యేకమైన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి, తగు న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని గుర్తు చేస్తూ, సిఎం గారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రభుత్వం ప్రకటించి నటువంటి ఎక్స్‌గ్రేషియా గాని, ఉద్యో భద్రత గాని, హాస్పిటల్ వైద్యం మొదలైన వాటికి సంబంధించి సరైన చర్యలు తీసుకుని, వాళ్లకు తగు న్యాయం చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. నిన్న జరిగినటువంటి బస్సు పేలుడులో మరణించిన అమాయక గిరిజనుల కుటుంబాలకు నేను ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఇలాంటి ఘాతుక చర్యలకు పాల్పడుతున్న తీవ్రవాద ఉద్యమాన్ని కూడా

తీవ్రంగా ఖండిస్తున్నాను. దాదాపు మూడున్నర దశాబ్దాల క్రితం కొన్ని సిద్ధాంతాల ప్రాతిపదికపై నక్సల్బరీ ఉద్యమం పుట్టింది. బాగా చదువుకున్న వాళ్లను, ప్రొఫెసర్స్‌ను, చైతన్యం గల వారిని ఆ ఉద్యమం ఆకర్షించింది. ఆరోజు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి సమసమాజం కోసం, సామాజిక న్యాయం కోసం, బడుగువర్గాల కోసం పని చేస్తామని బయలుదేరిన వాళ్లు కాలక్రమేణా తమ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చేశారు. గత కాలంలో వున్న ప్రభుత్వాలు బడుగువర్గాలను అభివృద్ధి చేయలేదని, సామాజిక న్యాయం ఇవ్వలేకపోయిందని, దాని కోసం మేము పోరాడుదామని చెప్పి ముందుకు వచ్చి ఆ ఉద్యమం ప్రజల సానుభూతిని పొందగలిగింది. కొత్త వాళ్లను, బాగా చదువుకున్న వాళ్లను ఆకర్షించగలిగింది. కాని ఈనాడు ప్రభుత్వం బడుగు వర్గాలకు న్యాయం, మారుమూల ప్రాంతాల అభివృద్ధి, కనీసం 40, 50 కిలోమీటర్లు నడిచినా గమ్యం చేరని ప్రాంతాలకు రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుండడం వల్ల అలాంటి సిద్ధాంతాలకు , అలాంటి ప్రచారాలకు కాలం చెల్లిందని మనవి చేస్తున్నాను. ఈనాడు తమ మనగడ కోసం కొత్తవాళ్లను చేర్చుకోవడం జరుగుతోంది. అయితే జరిగినటువంటి అభివృద్ధిని గమనించి కొంతమంది జనజీవన స్రవంతిలో కలిసిపోవడం జరుగుతోంది. కాని మిగిలిన కొంతమంది తమ సిద్ధాంతాలను వదలిపెట్టి తప్పుడు మార్గంలో పయనిస్తున్నారు. దాని ఫలితంగా ఈనాడు ప్రభుత్వ ఆస్తునల మీద, ప్రైవేటు ఆస్తుల మీద, పోలీసు స్టేషన్ల మీద వాళ్లు దాడులు చేయడం మనం చూస్తున్నాం . ఈరోజు బస్సు పేలుడులో మరణించిన వారిని చూస్తే, అందులో ఎవ్వరూ కూడా పెత్తందార్లు గాని, ఫ్యూడలిస్టులుగాని లేరు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా అందులో 75,80 శాతం మంది అమాయకులైన దళితులు, గిరిజనులే వున్నారు. మమ్ములను పోలీసులకు పట్టించడానికి ఇన్‌ఫార్మర్లుగా పని చేస్తున్నారని కొంతమందిని, అడిగిన డబ్బులు ఇవ్వలేదని మరి కొందరిని, ఎదురు తిరుగుతున్నారని ఇంకొంత మందిని ఈవిధంగా చంపుతున్నారే తప్ప తమ సిద్ధాంతాల ప్రాతిపదికపై ఈరోజు నక్సల్బరీ ఉద్యమం పని చేయడం లేదని మనవి చేస్తున్నాను.

ఉ. 10.20

అదేవిధంగా గ్రామాలలో చూసినట్లయితే మేము ఇన్‌స్టెంట్ జస్టిస్ – అక్కడికక్కడే న్యాయం చేస్తాం, మేము చెప్పిన వాటికి మిగిలిన వాళ్లంతా కట్టుబడి వుండాలి అంటున్నారు. వాళ్ల పద్ధతే అక్కడ అమలు జరగాలి. సర్పంచులుగాని, ప్రజా ప్రతినిధులుగాని రాజకీయాలను వదలివేయాలి, లేకుంటే చంపివేస్తామని కొన్ని చోట్ల చంపివేయడం కూడా జరుగుతున్నది. దానికి భయపడే పరిస్థితి తప్పితే నిజంగా వారిపై సానుభూతి లేదని మనవిచేస్తున్నాను. అయితే ఈరోజున నక్సలిజంలో స్వచ్ఛందంగా చేరే వారు లేనప్పుడు పొలాలలో పని చేసుకొనేవారికి లేదా పశువులను కాచేందుకు పోతున్న అమాయకులైన పిల్లలకు మాయ మాటలు చెప్పి, చిల్లర డబ్బులు ఇచ్చి వారిని ఆకర్షించి దళంలో చేర్చుకోవడం జరుగుతోంది. అదేవిధంగా ఈనాడు వ్యక్తులను, సంస్థలను వదలిపెట్టి కొత్త కార్యక్రమాన్ని చేపట్టడం చూస్తున్నాం . గతంలో నక్సలిజం లేదు అని అనుకొన్న గుంటూరు జిల్లాలో, పల్నాడు ప్రాంతంలో ఈమధ్యన నక్సలైట్స్ యాక్టివిటీస్ విపరీతంగా పెరిగాయి. కొత్త పద్ధతి ఏమిటంటే గ్రామాలకు గ్రామాలనే లూటీ చేసి, దోపిడీ చేసి లక్షలాది రూపాయల విలువైన ఆస్థులను కొల్లగొట్టే పరిస్థితిలో నక్సలైట్లు వున్నారు. ఉదాహరణకు మోజెంపాడు, వేమవరం గ్రామాలలో నెల రోజుల క్రితంనుంచి జరిగిన సంఘటనలు మీ దృష్టికి తెస్తున్నాను. అమాయకులైన పేదవాళ్లను, రైతులను, రోజువారీ కష్టపడితే తప్ప కుటుంబం వెళ్లని వాళ్లను కూడా బాధపెట్టి దోపిడీ చేసి, ఎదురు తిరిగిన వాళ్లను కొట్టి, చివరికి చిన్న పిల్లలను కూడా కొట్టిన సంఘటనలను మోచెంపాడు గ్రామంలో చూసాం . మీరు అన్నీ దోచుకుపోతున్నారు, చివరకు నా పుస్తకాలు కూడా తీసుకుపోతున్నారు, రేపు ప్రొద్దున బడికి వెళ్లాలి, నా పుస్తకాలైనా ఇవ్వండి అని 8 ఏళ్ల పిల్ల అడిగితే ఆ అమ్మాయిన కూడా కొట్టి పక్కకు నెట్టిన పరిస్థితి ఉంది. అదేవిధంగా ఒక ఇంట్లో దోపిడీ చేస్తుంటే ఆ ఇంటి ఆడబిడ్డ అడిగింది, ఎందుకు మీరు ఇవన్నీ తీసుకువెడుతున్నారు, తీసుకుపోతే తీసుకుపోండి కాని మా ఊరిలో చాలా మంది పేదవారు వున్నారు, మేము కూడా చిన్న వ్యాపారస్థులమే, మా ఊరిలోని పేదవారికి పంచిపెట్టండి అని అంటే మా ఇష్టం వచ్చినట్టు చేయడానికి వచ్చాం, నువ్వు మాకు చెప్పే అవసరం లేదు అని ఆడ బిడ్డ మీద కూడా చేయి చేసుకొన్న సంఘటన మోజెంపాడు గ్రామంలో చూసాము. అందువల్ల నేను మనవిచేసేది ఇలాంటి సంఘటనలను ఖండించాలి. కేవలం ఖండించడమే కాదు, తగిన విధంగా వ్యవహరించవలసిన బాధ్యత ప్రజా ప్రతినిధులందరిమీదా వుందని మనవిచేస్తున్నాను. మనం భయపడి ఊరుకొంటే మంచిది

కాదు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు, మనందరం కలిసి గ్రామాలకు వెళ్లవలసిన అవసరం ఉంది. ప్రజలకు మనో ధైర్యాన్ని ఇవ్వవలసిన అవసరం ఉంది. వారందిరినీ సంఘటితం చేసి ఇలాంటి అరాచకాలను ఆపవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. పల్నాడు వీర పల్నాడు, పల్నాడు ప్రజలు భయం ఎరుగని ప్రజలు, పట్టుదల కలిగిన ప్రజలు, పౌరుషం కలిగిన ప్రజలు. అయితే ఈనాడు అకస్మికంగా జరిగే దాడులకు, అర్ధ రాత్రి జరిగే దోపిడీలకు భయపడుతున్నారు. అక్కడ ఈనాడు జరిగుతున్న అభివృద్ధిని మనం చూస్తున్నాం . దానిని కూడా నిరోధిస్తే ప్రజల సానుభూతి వుండదని మనవిచేస్తున్నాను. ఈనాడు అభివృద్ధి పనులు జరుగుతుంటే పనులను జరగనివ్వకుండా నిరోధించే పరిస్థితులు ఉన్నాయి. వాళ్ల యొక్క మనుగడ కోసం, డబ్బు సంపాదన కోసం అధికారుల దగ్గర, కాంట్రాక్టర్ల దగ్గర, ప్రొఫెషనల్స్ దగ్గర కూడా డబ్బు గుంజే పరిస్థితి వుంది. దానితోపాటు నక్సలైట్ల పేరుతో కొంత మంది నకిలీ నక్సలైట్లు ఫోన్ల ద్వారా బెదిరించి లక్షలాది రూపాయలు దోపిడీ చేస్తున్న విషయాన్ని గురించి కూడా కూలంకశంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. సమాజంలో ప్రజల అభిమానం, సానుభూతి వీళ్లకు లేదు అనే వాస్తవాన్ని ప్రజలకు తెలియజేసి, ప్రజలలో నమ్మకం కలగజేసినట్లయితే , అధికార యంత్రాంగం పట్టుదలగా పనిచేసినట్లయితే ఇలాంటి వాటిని అరికట్టే అవకాశం ఉంది. ఈరోజున ప్రజా ప్రతినిధులను చంపినా, బస్సులను పేల్చివేసినా, అమాయకులు బలైనా మనందరం ఆలోచించాలి. ఇలాంటి నక్సలైట్లను అరికట్టకపోతే, నక్సలిజాన్ని ఆపకపోతే ప్రమాదం . ప్రజలకు ఈనాడు రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. అందుకోసం మనందరం ఆలోచించి పని చేయవలసిన అవసరం ఉంది. మనందరం మాటలు చెప్పడమే కాకుండా తిరిగి గ్రామాలకు వెళ్లాలి, ప్రజలకు నమ్మకం కల్పించాలని తెలియజేసుకొంటూ మరొకసారి ఈ తీర్మానాన్ని బలపరుస్తూ , ఈ దుశ్చర్యను ఖండిస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి) : అధ్యక్షా, ఈరోజు వరంగల్ జిల్లా ఏటూరు నాగారం వద్ద జరిగిన హింసాత్మక దుశ్చర్యను ఖండిస్తున్నాము. గిరిజన ప్రాంతాలలో వున్న గిరిజనులను, అనేక రకాలైన కూలీ నాలీ పనులు చేసుకొని బ్రతికే గిరిజనులను పొట్టన పెట్టుకోవడం చాలా అమానుషం . దీనిని ప్రతి ఒక్కరూ ఖండించవలసిన అవసరం ఉంది. నేను ఈ సభ ద్వారా, మీద్వారా నక్సలైట్లను ప్రశ్నిస్తున్నాను, ఎక్కడ మొదలైంది ఈ ఉద్యమం, దేని కోసం మొదలైంది, ఎక్కడికి వెళ్లాం అనేది ఈరోజున ఒకసారి సమీక్షించుకోవలసిన అవసరం వచ్చిందని మనవిచేస్తున్నాను. ఆనాడు భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా, భూస్వాములకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం, పేద ప్రజలకోసం ప్రారంభించామని చెప్పబడిన ఈ ఉద్యమం ఈరోజున పేద ప్రజలను, అమాయకులను, హరిజన, గిరిజన,బలహీన వర్గాల ప్రజలను పొట్టన పెట్టుకొన్న సంఘటనలు అనేకం జరిగాయి. అనేకసార్లు ఈరకంగా చేసి తప్పు జరిగిపోయిందని ప్రకటించుకొంటే సరిపోదు. చనిపోయిన పేద ప్రజల కుటుంబాల అవస్థను చూడవలసిన అవసరం ఉంది. ఈరోజున నక్సలైట్లు సమాజంలో మార్పు తీసుకురావాలనుకొంటే వారు ప్రజలలోకి వచ్చి, ప్రజలను చైతన్యవంతం చేసి, ప్రజా ఉద్యమాల ద్వారా సమస్యలను పరిష్కారం చేసుకొనే అవకాశం ఉంది. కాని తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం లభిస్తుందన్న ఆలోచనతో హింసకు పాల్పడి అనేక మందిని బలి తీసుకోవడం ఏరకంగానూ సమంజసం కాదు. నేను నక్సలైట్లను ఒకటే కోరుతున్నాను, మీరు ఏ అభివృద్ధి గురించి, ఏ పేద ప్రజల సంక్షేమం గురించి మాట్లాడుతున్నారో ఆ పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని గ్రామాలలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు చేయడం జరుగుతోంది కాబట్టి అందుకు మీరు సహకరించవలసిన అవసరం ఉంది. మీరు సహకరిస్తేనే వెనుకబడిన ప్రాంతాలలో సంక్షేమ కార్యక్రమాలు సంపూర్ణంగా అమలు జరుగుతాయి, ఆ ప్రాంతాలు అభివృద్ధి కావడానికి అవకాశం ఉంది. కాని ఇలాంటి కార్యక్రమాల అమలుకు మీరు సహకరించవలసింది పోయి ఆ ప్రాంతానికి ఎవరూ రాకుండా, అధికారులు రాకుండా, పోలీసు యంత్రాంగం రాకుండా, ఎం .ఎల్.ఏ. లు రాకుండా , ప్రజా ప్రతినిధులు రాకుండా అడ్డుపడితే అభివృద్ధి ఎట్లా సాధ్యమౌతుంది? నిజంగా ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే, పేద ప్రజలు బాగుపడాలంటే సంక్షేమ పథకాలను అమలు

చేయాలి.   ఈనాడు కేంద్ర ప్రభుత్వం కూడా అనేక పథకాలను అమలుచేయడం జరుగుతోంది. సర్వశిక్ష అభయాన్ – అంటే అందరికీ విద్య, అందరూ ఈరోజున విద్య నేర్చుకొన్నట్లయితే తప్పకుండా అభివృద్ధి జరుగుతుంది, దోపిడీకి వ్యతిరేకంగా పేద ప్రజలు పోరాటం చేసి దోపిడీని ఎదిరించే అవకాశం వుంది  కాబట్టి అందరికీ చదువు రావాలనే ఉద్దేశంతో  కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని  ఒక టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి అందరికీ చదువు చెప్పించే ప్రయత్నాలు చేస్తున్నాయి. అందుల్ల మీరు కూడా పేద ప్రజలందరినీ, హరిజనులు, గిరిజనులు,  మారుమూల ప్రాంతాలలో , అటవీ ప్రాంతాలలో  వున్న పేద ప్రజలందరినీ చదివించడానికి ప్రయత్నం చేయండి. వారంతా చదివి చైతన్యవంతులైతే ఈ  దోపిడీని ఆపగలుగుతారు.  ఆ రకంగా వాళ్లకు సహకరించమని కోరుతున్నాను.  అట్లాగే ఈనాడు ప్రధాన మంత్రి సడక్ యోజన ద్వారా 500 మంది మనుషులున్న ప్రతి పల్లెకూ టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి రోడ్లు వేసే కార్యక్రమం ఈనాడు అమలుజరుగుతున్నది.  దానికి మీరు సహకరించండి. ఆ రకంగా నక్సలైట్లు సహకరించినట్లయితే అన్ని గ్రామాలకు రోడ్లు ఏర్పడతాయి. ఈ రకంగా గత 50 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి పనులు ఈనాడు  జరగడానికి అవకాశాలు వస్తున్నాయి.  అందుకు మీరు  సహకరించండి, జన జీవన స్రవంతిలో కలవడానికి ప్రయత్నం చేయండి.  అదేవిధంగా ఈనాడు గ్రామాలలో మంచినీటి సరఫరా పథకాలను చేపట్టి అందరికీ మంచినీటిని ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఉ.10.30

అనేక కార్యక్రమాలు తీసుకుని అభివృద్ధి  జరుగుతున్న సమయంలో అందరూ సహకరించాలి .  సమగ్రాభివృద్ధికొరకు ఈనాడు  గ్రామాలలో అనేకరకాలుగా  పథకాలు వస్తున్నాయి . వాటిని స్వాగతించండి. గ్రామ సభలు జరుగుతున్నప్పుడు  అధికారులు ఈ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ  కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సక్రమంగా అందేటట్లుగా అక్కడ వుండి సహకరించి చేసినట్లయితే, నిజంగా  పేద ప్రజలు అయిన హరిజన, గిరిజనులు , బాగుపడతారు . అనేక గ్రామాలు అభివృద్ధి లేకుండా, అల్లాడుతున్నాయి . రాష్ట్రప్రభుత్వం తీసుకున్న  వెలుగు కార్యక్రమం వల్ల  అభివృద్ధి చెందడానికి అవకాశం వుంది .  ఇవన్ని పథకాలు సక్రమంగా అమలు అయ్యేటట్లు నక్సలైట్లు సహకరించాలి . అంతేగాని, అభివృద్ధిని ఆపకూడదు .  అందరిని, అమాయకులను చంపుకుంటూ, ఏదో ఉద్ధరిస్తామని , తుపాకి ద్వారా రాజ్యాన్ని సాధిస్తామని అనుకోవడం తప్పు .  ఈనాడు నక్సలైట్లు తుపాకి ద్వారా రాజ్యాన్ని సాధిస్తామని అంటె – పోలీసు వారు నక్సలైట్లను కంట్రోలు చేయడానికి వారు చేసే హింస వల్ల కూడా బీద ప్రజలు చస్తున్నారు .  అటు చూసినా వారు చంపుతున్నారు – ఇటు చూసినా వీరు చంపుతున్నారు .  దీని వలన పేద ప్రజలు అమాయకులు  ఎక్కువ మంది చనిపోతున్నారు .  కాబట్టి, హింసను ఆపవలసిన అవసరం వుందని నేను కోరుకుంటున్నాను .  మొన్న తోటి శాసనసభ్యులు శ్రీ రాగ్యానాయక్‌గారు, కాంగ్రెసు పార్టీ సభ్యుడు , ఎంఎల్ఏ అయినప్పటికి ఆయనను చంపడం జరిగింది . ఆయన ఎన్నో పదవులలో వున్నాకూడా ఆయనకు ఇళ్లు కూడా లేదు .  అంత మంచి వ్యక్తి – బీద వాడిని చంపారు . అన్యాయం .  మా జిల్లాలో  ఒక అమాయక వ్యక్తిని, సామాన్య మనిషిని చంపడం జరిగింది .  సురేందర్ అనే వక్తిని (కామారెడ్డి) మంచివాడిని చంపడం జరిగింది .  ఆరోజు ప్రజలు అంతా కూడా కన్నీరు పెట్టుకున్నారు .  పట్టణానికి వస్తే దేవుడిలాగా చూసేవారు .   చాలా మంది ప్రజలు శోకించడం జరిగింది .  అనేక మంది అమాయకులను పొట్టన పెట్టుకుని ఏమి సాధిస్తాము ?  దీనికోసం – హింసను ఆపడానికి తప్పకుండా ఆలోచించాలి .ఈ రోజు సమాజంలో కలిసి, పేద ప్రజల అభివృద్ధి కొరకు, అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకోవాలి .  నక్సలైట్లు జనజీవనస్రవంతిలో కలిసి ప్రజలను చైతన్యపరచే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని నక్సలైట్లను ఈ సందర్భంగా కోరుకుంటున్నాను .  ముఖ్యమంత్రిగారు తమ సంతాప తీర్మానంలో క్షతగాత్రులైన వారికి వైద్య సౌకర్యం గురించి మాట్లాడారు .  వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో కాకుండా

మ్స్‌లో చేర్పించి పూర్తిగా కోలుకునేవరకు వుంచాలని, ముఖ్యమంత్రిగారితో కోరుతున్నాను . ఆ విధంగా చికిత్స జరిపించాలని కోరుతున్నాను . చనిపోయిన కుటుంబాలకు కాకుండా, కాలు, చేయి పోయిన వికలాంగులకు, పేదవారికి , వారు ఏ విధంగా పనని చేసుకోగలుగుతారో వారికి ఉపాధి కల్పించి, ఆదుకోవాలని కోరుతున్నాను . వారికి ఇళ్లస్థలాలు, ఇళ్లు కట్టించే కార్యక్రమం చేపట్టాలి . అప్పుడు బీద ప్రజలు బాగుగా వుండడానికి అవకాశం వుంటుంది . ముఖ్యమంత్రిగారు తమ సంతాప తీర్మానంలో నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలువాలని ఖచ్చితంగా కోరాల్సిన అవసరం వుంది . ముఖ్యమంత్రిగారు ప్రకటించిన సహాయక చర్యలు ఈరోజు నుంచే ప్రారంభం కావాలి . అక్కడి వున్న పేద ప్రజలకు ధైర్యం కల్పించాలి . ఏమి జరిగినా ప్రభుత్వం వుంది – ప్రజాస్వామ్య వ్యవస్థ వుంది – తప్పకుండా ఆదుకుంటారని ఆశ వారిలో కలిగించాలి . ఆ వైపు చర్యలు తీసుకోవాలి . సమాజంలో ఈనాడు ప్రభుత్వాలు చేసినటువంటి కార్యక్రమాలను కూడా ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వున్నారు . ఈనాడు చాలా మంది నక్సలైట్లు లొంగిపోతున్నారు . ఇద చాలా పెద్ద సంఖ్యలో జరగాలి . యువకులు నక్సలైట్ల వైపు పోకుండా చూడాలి . కాబట్టి, యువకులకు పూర్తిగా ఉపాధి కల్పించాలి . యువకులను తీసుకెళ్లి నక్సలైట్లుగా మారుస్తున్నారు . చిన్నవారిని తీసుకెళ్లి ఆ రకంగా చేయడం పద్ధతి కాదు . ఈ రకమైన ఆలోచన మానుకోవాలి . పేద ప్రజలకు మేలు జరిగే విధంగా నిక్సలైట్లు జన జీవన స్రవంతిలోకి రావాలి . హింసను విడనాడాలని ఈ సందర్భంగా వారిని కోరుతూ, ఈనాడు మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కె . విజయరామారావు – అధ్యక్షా, 14 మంది అమాయకులు బలి అయినటువంటి సంఘటన – దీనిపై నిరసన వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను . ఆ ప్రాంతం మొదటి నుండి కూడా వెనుకబడిన ప్రాంతం . ఆ ప్రాంతం దట్టమైన అడవిగా గోదావరి ప్రక్కన వుంది . రాకపోకలకు చాలా కష్టమైన ప్రాంతంగా వుండేది . చిన్నప్పటి నుంచి నాకు ఆ ప్రాంతం తెలుసు . అక్కడ వుండె ప్రజలందరు కూడా షెడ్యూల్డు తెగలకు చెందిన వారు వున్నారు . అటువంటి వారు బస్సులో వెళ్తుంటె, ఒక పవర్‌ఫుల్ ఎక్స్‌ప్లోజివ్‌తో పేల్చి పోలీసు వారిని చంపాలనే ఉద్దేశ్యంతో, వారిని అంతం చేయడం చాలా అమానుషం . ఏ కారణం అయినప్పటికి, ఏ సిద్ధాంతం అయినప్పటికి దీనిని పూర్తిగా ఖండిస్తున్నాము . స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనం ప్రజాస్వామ్య పద్ధతిని ఎంపిక చేసుకున్నాము . స్వాతంత్ర్యం వచ్చిన విధానం చూసినట్లయితే, ఆహింస, శాంతియుత పోరాటాలతో అతి శక్తివంతమైన ప్రభుత్వాన్ని మనం పక్కకు దింపి స్వయం పరిపాలన ఏర్పాటు చేసుకోవడం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను .
ఉ.10.40

1950లో మనం రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాము. ఆ రోజున చేసుకున్న రాజ్యాంగంలో ఆ రాజ్యాంగానికి అనుగుణంగానే ఈ సభ ఈ రోజున ఇక్కడ ఉంది. అందులో కొన్ని ముఖ్యమైన హక్కులను మనం ఏర్పాటు చేసుకున్నాము. న్యాయపరంగా ఏదయినా ఉంటే తప్ప, రాజకీయంగా అందరికీ జీవించే హక్కు ఉంది. అదే విధంగా ఎవరి అభిప్రాయం వారు చెప్పుకునే హక్కు, ఎవరి సిద్ధాంతాలు వారు ప్రచారం చేసుకునే హక్కు, అందరూ కలసి ఒక అసోసియేషన్‌గా, ఒక పార్టీగా, సంస్థగా ఏర్పడి, వారి వారి ఆలోచనలను ప్రజలలోకి తీసుకుపోయే హక్కు ఉంది. ఖజీజ్ఞ్ఞి౹ాచటట్చరుఖఛ్జ్ఞా ఇబ్ఛిజఋజూజూడరీజ్ఞీజ్ఞ్ఞాచటరుఖటగా ఈ వ్యవస్థ పని చేస్తున్నది. ఇటువంటి వ్యవస్థలో పని చేస్తున్న పార్లమెంట్ కానీ అసెంబ్లీ కానీ ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వాలు కానీ, ఏ సమస్య వచ్చినా దానిని పరిష్కరించుకోడానికి మనకు తగిన వీలు కలిగించేట్లు మన రాజ్యాంగం ఉందని తెలియచేస్తున్నాను. అయితే నిన్న రాత్రి జరిగిన సంఘటనను చూసినట్లయితే, వ్యవస్థ మీద నమ్మకం ఉంటే అటువంటి సంఘటనలు జరగడానికి అసలు అవకాశమే ఉండదు. కొంత కాలం క్రితం ఈ ప్రభుత్వం కానీ అంతకు ముందు గల ప్రభుత్వాలు కానీ కొంత వరకూ ఎన్నో విషయాల మీద, ప్రజా సమస్యల మీద స్పందించాయి. బీదరికం, రాజకీయ వివక్షత, సామాజిక, ఆర్థిక అసమానతల విషయం గురించి కానీ మనం ప్రతిస్పందించాము. సభలో చర్చలు జరిగాయి. చట్టాలు చేసుకున్నాము. అభివృద్ధి చెయ్యడానికి సర్వ

ప్రయత్నాలూ చేస్తున్నాము. ప్రజాస్వామ్యమే ప్రజల సమస్యలకు సరైన సమాధానం. ఈ విధానంలో మనం ఈ రోజున ప్రయత్నం చేస్తున్నప్పుడు, అక్కడక్కడా కొన్ని ఇబ్బందులు ఉండవచ్చును. ఈ సమస్య మొదటి నుంచీ, ముఖ్యంగా ఈ ప్రభుత్వం సోషియో-ఎకనమిక్ ప్రాబ్లమ్‌గా గుర్తించింది. కేవలం పోలీసు సమస్యగా ఎప్పుడూ అనుకోలేదు. సోషియో-ఎకనమిక్ సమస్య అనుకుంటే, గత 10,15 సంవత్సరాలను మనం తీసుకువచ్చిన మార్పులు చూస్తే, సమాజంలో గల సమస్యలకు డెమాక్రటిక్ రెస్పాన్స్ అని ఒకసారి మీకు గుర్తు చేస్తున్నాను. పటేల్-పట్వారీ వ్యవస్థ రద్దు విషయంలో కానీ బీద ప్రజలకు తక్కువ ఖర్చుతో బియ్యం ఇవ్వడంలో కానీ ప్రజల దగ్గరగా పరిపాలనా వ్యవస్థ ఉండేలా, మండల వ్యవస్థ ఏర్పాటులో కానీ లేక ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్దిదారులకు సరిగ్గా ఇళ్ల నిర్మాణంలో కానీ వారి జీవన భృతి కోసం ప్రభుత్వం అందచేసే సహాయం కానీ, these are all responses. ల్యాండ్ రిఫార్మ్స్ విషయానికి వస్తే 1972లో చేసుకున్నాము. ఎల్.ఆర్.టి. అంతకు ముందే చేసుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఈ విధంగా ఏ ఏ సమస్యలయితే ప్రజలలో అలజడి, అసమానతలకు కారణాలుగా ఉన్నాయో, ఆ సమస్యలకు ప్రజాస్వామ్యపరంగా మన వ్యవస్థలో పొందుపరచినట్లు సంస్థాగతంగా రెస్పాండ్ అవుతున్నాము. చాలా వరకూ ఈ సమస్యలను తేల్చుకుంటున్నాము. గత ఆరేడు సంవత్సరాలలో చూస్తే, ఏవయితే వెనుకబడిన మండలాలు ఉన్నాయో వాటిని గుర్తించడం , వెనుకబడిన ప్రాంతాలకు గాను ప్రత్యేకంగా ప్యాకేజ్ ఇవ్వడం, ఈ కార్యక్రమాలన్నీ కూడా యువతలో గల అశాంతిని, సిద్ధాంతపరంగా అప్పుడు మొదలు పెట్టిన ఒక మూవ్‌మెంట్‌ను మనసులో పెట్టుకుని కాకుండా, న్యాయపరంగా ఉన్న ప్రజల సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు. ఇవన్నీ జరుగుతున్నాయి. ఇది ఇట్లా ఉండగా ఎప్పుడో 1968లో నక్సల్‌బరి మూవ్‌మెంట్ మొదలయింది. అంతకుముందు 1948లో కూడా తెలంగాణా ఆర్మ్డ్ స్ట్రగుల్ అప్పుడు కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. అయితే ఏ ఏ దేశాలను ఆదర్శంగా తీసుకుని ఈ మూవ్‌మెంట్స్ మొదలయినాయో, సోవియెట్ యూనియన్ కానీ మావో ఆలోచనా విధానంగా మొదలయిన నక్సలైట్ మూవ్‌మెంట్ కానీ ఈ రోజున ఆ దేశాలలో జరుగుతున్న పరిణామాలను ఒకసారి గుర్తిస్తే, ఇదే అసెంబ్లీ నుంచి ఈ అసెంబ్లీని బాతాఖానీ క్లబ్‌గా వర్ణించి రిజిగ్నేషన్ ఇచ్చి, అడవులకు వెళ్లిన నాగిరెడ్డిగారి ఆలోచనా విధానం చూస్తే, ఈ రోజు గమనిస్తే , చంద్రపుల్లారెడ్డిగారు, ఇంకా తరువాత వచ్చిన నాయకులు కానీ ఒకరి తరువాత ఒకరు హేతుబద్ధంగా ఆలోచించి, ఇది విధానం కాదు, సామాజిక మార్పులకు ఎక్కడయితే డెమాక్రటిక్ స్పేస్ ఉంటుందో, అక్కడ తుపాకీ కాల్చి మనం ఏమీ సాధించలేము అన్న విషయం, ఆ మూవ్‌మెంట్‌లో పుట్టి పెరిగిన వారే నిరూపిస్తున్నారు. ఇప్పుడే నర్సయ్యగారు చెప్పారు. ఆ విధంగా కొంత మంది మారి, మెయిన్ స్ట్రీమ్‌లోకి వచ్చి, ఎన్నికయి, ఇక్కడ మనలో కూర్చుని, సమస్యల గురించి మాట్లాడడం, పరిష్కారాలకు ప్రయత్నం చెయ్యడం మనం చూస్తున్న విషయం అని తెలియచేస్తున్నాను. ఇతర దేశాలలోకూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయి ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన దృష్టాంతాలు చాలా ఉన్నాయి. ఫ్రాన్స్‌లో, ఇటలీలో, జర్మనీలో కమ్యూనిస్ట్ పార్టీ ఉంది. మన దేశంలో పశ్చిమ బెంగాల్‌లో ఉంది. ఈ రోజున ప్రపంచాన్ని చూస్తున్నాము. కనుక democracy gives enough space for all problems and for all views. అయితే ఇది ఎన్ని సార్లు చెప్పినా కూడా ఈ విషయం తెలిసి కూడా ఇంకా'' ఆర్మ్స్ లేకుండా మేము ఏమీ సంపాదించలేము, ఈ లక్ష్యాన్ని సాధించలేము'' అని మంకు పట్టు పట్టుకుని వెడుతున్నారు. ఈ మధ్య టాక్స్‌లో నన్నూ, సీతారాంగారిని మాట్లాడమంటే మాట్లాడాము. ఈ అసెంబ్లీ , ఈ ప్రభుత్వం, రాజ్యాంగంలో ఉన్నటువంటి ముఖ్యమైన విషయాన్ని right to assemble peacefully without arms అనే విషయాన్ని గురించి చర్చించే అధికారం మనది ప్రజాస్వామ్యం కాకపోతే, మా ఇద్దరికీ ఈ ప్రభుత్వం కానీ, ఈ అసెంబ్లీ కానీ ఇస్తుందా అని ప్రశ్నిస్తున్నాను. ఈ విషయం మాట్లాడితే నెగోషియబుల్ కాదన్నారు. అంటే ఆయుధాలను వదలి, ఆయుధాలు లేకుండా పీస్‌ఫుల్‌గా నెగోషియబుల్ కాకపోతే ఏ విధంగా చర్చలు కొనసాగించాలి? ఆ విషయం కూడా చర్చిద్దాము, మళ్లీ రండి అని వారికి చెప్పాము. కానీ వారు రాలేదు. ఈ రోజు ఒక ముఖ్యమైన విషయం మీ ముందు ఉంచుతున్నాను. ప్రజాస్వామ్యాన్ని మనం నమ్ముతున్నాము. రాజ్యాంగబద్ధంగా మనం ప్రతిజ్ఞ తీసుకున్నాము. అటువంటప్పుడు ఒక విషయం రాజ్యాంగానికి వ్యతిరేకం అని తెలిసి కూడా నిర్దిష్టంగా, ఏకగ్రీవంగా ప్రజలు ముక్త కంఠంతో, పబ్లిక్‌లో బోల్డ్‌గా ఒప్పుకోకపోతే ఈ సమస్యను అరికట్టడం కష్టం. లోపల ఒక విధంగా, బయటకు ఒక విధంగా మనం మాట్లాడుతున్నాము. దీనికి ప్రధాన కారణం భయం. ఇక్కడ గల ప్రతి మెంబర్‌కి కానీ జిల్లాపరిషత్‌లో పని చేసే మెంబర్, జెడ్.పి.టి.సి సభ్యునికి కానీ, గ్రామ సర్పంచ్‌లకు కానీ ఏ పార్టీకి చెందిన

వారయినా కానీ ఎవరికీ ధైర్యంగా మాట్లాడే అవకాశం ఈ రోజున లేదు. ఎందుకంటే ప్రాణ భయం. ఏ అఘాయిత్యం చేస్తారోనని భయం. ఇటువంటి పరిస్థితులకు డెమాక్రసీలో ప్లేస్ లేదు. ఎన్నికయిన ప్రభుత్వం ఉంది. శాసన సభ ఉంది. మనసులో భయం పోగొట్టి, ధైర్యం చెప్పే అవసరం, మాటలతో కాదు, చట్టాలు చేసి, వాటిని అమలు చెయ్యడంతో వస్తుంది.
ఉ.10.50

ఒక ఉదాహరణ చెబుతాను. ఐర్లెండ్ ఉంది. ఇంగ్లండ్ ఉంది. అక్కడ కూడా ఈ విధమైన మూమెంట్స్ ఉన్నాయి. బ్రిటన్ కంటే డెమాక్రసీలో మునిగి తేలి దానిని జీర్ణించుకున్న దేశం ఈనాడు ఇంకొకటి లేదు. వారు దీనిని ఏ విధంగా సాల్వ్ చేసుకుంటున్నారు అంటే రెండు మార్గాలున్నాయి. బులెట్ ఫర్ బులెట్ సమస్యకి పరిష్కారం ఎప్పటికీ కాదు. ప్రభుత్వానికి బాధ్యత ఉంటుంది. We cannot take law into our hands. కాబట్టి మనకు ఉన్న వెపన్ చట్టం. ఆ చట్టాలు గట్టిగా ఉన్నాయా, లేవా ఆ చట్టాలు Whether they address to the problem accurately. Whether the respond to the problem correctly అన్న విషయం ఆలోచించవలసిన బాధ్యత ఈ సభ పైన ఉందని చెప్పి మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఏ ఒక్క చట్టం చేసినా డ్రెకోనియన్ అనే మాట వినపడుతూ ఉంటుంది. We have every responsibility to protect the rights of the people - everybody including the rights of the people who oppose us. కాబట్టి మనం చట్టాలు చేసుకునేప్పుడు ఈ సభ యొక్క రిజాల్వ్ ప్రజలలోకి పోవాలంటే, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలోకి పోవాలంటే our intention should be clear. ఒక చిన్న చట్టం చేసుకున్నప్పుడు దానిని మనం చాలా చోట్ల ఇది డ్రెకోనియన్ లా కాకుండా ఉంది. ఇది హ్యూమన్ రైట్స్‌కి వ్యతిరేకం. కాకుండా ఉండేటట్టు చూడవలసిన అవసరం వుంది. అటువంటి హ్యూమన్ రైట్స్‌కి వ్యతిరేకమైన లా చేయవలసిన అవసరం లేదు. కాబట్టి ఈ రోజు ఈ ఇన్సిడెంట్ జరిగింది అని చెప్పడం కాదు. మన యొక్క రిజాల్వ్ ఏదైతే ఉన్నదో దానిని ప్రజలకు వినిపించవలసిన అవసరం వచ్చింది. ఇక్కడ బ్యాన్ పెట్టారు. బ్యాన్ పెడితే తప్పు అని చెబుతున్నారు. బ్యాన్ పెట్టవలసిన అవసరం ఏముంది There is no need to do it if they are prepared to give up arms. ఒకవైపు ఈ మెయిన్ స్ట్రీమ్‌లోకి రమ్మని ఇన్‌వైట్ చేశారు. ఎంతో మందికి రీహాబిలిటేషన్ చేశారు. ఎంతో మందికి భూములు పంచి పెట్టారు. ఒక డోర్ ఓపెన్ చేసి పెట్టాము. If you change please come down. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. కాబట్టి నేను మరొకసారి మనవి చేసేది ఏమంటే మనం ధైర్యంగా మాట్లాడాలి. రెండవది అవసరమైన చట్టాల ద్వారానే దీనిని మనం న్యాయసమ్మతంగా పరిష్కరించుకోగలుగుతాము. దీనిని సోషియో ఎకనామిక్ ప్రాబ్లమ్‌గా చూస్తున్నాము. అది కొనసాగించాలి. అదే విధంగా ఇన్నోసెంట్ పీపుల్‌ని ఈ విధంగా సమిధలుగా చేయవద్దని చెప్పి వారికి గట్టిగా చెప్పవలసిన అవసరం ఉంది. ఏదైనా ఉన్నా కూడా పోలీసులు వారు కూడా They are doing their duty. Hundreds of them are dying.

కాబట్టి ఈ చర్యను ఖండిస్తూ దీనికి సరైన డెమాక్రటిక్‌గా, రెస్పాన్సిబుల్‌గా ప్రభుత్వం మనం అందరము కలిసి చేయాలని , చేస్తున్నటువంటి కార్యక్రమాలకు పూర్తిగా బలం చేకూర్చాలని, మన సభ కూడా ఆ విధంగా ఉండాలని మనసారా కోరుకుంటూ చనిపోయిన వారి ఫ్యామిలీస్‌కు మా అందరి సానుభూతి తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI K. VIDYADHAR RAO: Sir, I strongly condemn the incident of bus blast that occurred between Chintagudem and Singavaram by the P.W.G extremists through land mine. It is hear rending to note that innocent girijans were travelling in that bus. Not only I condemn it but I am sure that the whole House condemns it. Not only this House but the society and the human race will condemn it totally with one word that it is a barbarous act.

We see today the countries of the Eastern Bloc, the giants of Russia and China, are slowly moving towards an open economy and from communism to a democratic system. When this is the trend, certain section of the people is bent upon bringing in a revolution through the barrel of the gun. They have to realize that it is just not possible. When nations have failed that a group of people can

bring a revolution through barrel of gun is just not possible and will not be tolerated. If you see for a moment, and as rightly pointed out by my earlier speakers when the Naxalbury movement was started in West Bengal or when it spread to Srikakulam you would find that it was started with an ideology by the then leaders, late Kanyal or Charu Mazumdar. There was a section of the people who felt that this movement had been started because certain section of the people have been exploited because of their innocence, because of their under-development, because of their lack of contact with the civilization and also the aristocratic people or the feudal society who were bent to suppress the common man. But, today, if you compare that with what has happened in Andhra Pradesh you will realize that it has to be seen very carefully and with a word of caution. They have formed a nexus all along the eastern region of India right from the peninsula upto Nepal. From Andhra Pradesh to Nepal they have formed a link wherein they are trying to come in the way of development of the nations - not just one State of Andhra Pradesh. Such activities do not only obstruct the development of the State but also tarnish the image of the nation thereby causing a hindrance to the economic development. If they believe in only trying to take up the cause of exploitation of the poorer sections or their socio-economic conditions this is not the way. As many have said socio-economic conditions also have to be taken into consideration. In a way I agree with them but also I differ with them in some respects. Today, the incident has to be analyzed whether it is purely limited to socio-economic conditions or an act of a band of people who do not have respect for the civilization, for the society, for the Constitution but who just believe in blackmail and extortion of money and killing of innocent people. It is clearly seen that these people have no belief in the development of the poor or the up-keep of the innocents. Had they believed in the development of the poor or democratic values or development of the downtrodden they would not have done such things. You see the killings of the innocent people, killing of the peoples' representatives and people like late Magunta Subbarami Reddy. He was known for helping the people in need. The late Sri D. Sripada Rao, an innocent man and who was very humble in nature whom all of us know was killed. Sri Raghya Naik, an innocent girijan and who has nothing to do with any feudalistic activity or any act of exploitation was killed. The late P. Purusotham Rao or my former Cabinet colleague the late A. Madhava Reddy who was a man of friendly nature and who had believed in one thing i.e., coming to the rescue of the needy were killed. Such people were murdered without giving an opportunity also. Today, the killing of the innocent girijans, backward class people and the Scheduled Caste people indicates that this group of people has no belief in principles or development of the society. They have only one target that is, exploitation to their benefit with indiscriminate looting of the people. Today, what has happened in Guntur district? If you compare it with the past acts that we read in history then, what is the difference? I see no difference. They have looted the village. If they have any system of ideology or the ideology with which the Naxalism was started in Naxalbury or Srikakulam, whether this incident would stand to comparison or reason? No. It does not stand to comparison or reason. Now, people say of socio-economic conditions. As rightly observed by one of the Hon'ble Members, Mr. Narasaiah, Proper health care has to be given to the girijans. Communication systems have to be developed. Living conditions have to be improved . Minimum basic requirements have to be provided. I totally agree with him. At the same time he has also rightly observed that they are being prevented to be created. The Government officials have been prevented to go there. Elected people's representatives have been prevented to go there. Roads have been prevented to be laid. The Government activity for development of the degraded forest and also creating socio-economic benefit to those landless poor in the form of Vana Samrakshana Samithis has not been permitted. The assigned lands, which have been taken over by the Government under the land ceiling, have not been allowed to be distributed or cultivated by the girijans. Schools are not permitted to function. Today you see those who have been killed. One was a teacher. One was a nurse. An ANM was killed. She was a poor lady. What was her fault? She was serving in an area where ordinary people were scared to go. She had sacrificed her life for the sake of the poor and for the sake of the girijans. What was the fault of her? It is have been posted there and to have come forward bravely to go to the rescue of the downtrodden there? On one side when such attempts are being made these people are trying to spoil them. What all we are talking of? We are talking of two groups of gang war. I would like to know and I would like the society to re-examine or reconsider. I would like those people - who call themselves as human rights commission - to examine and examine and examine and reconsider once again whether the barbarous act of the P.W.G could be compared with anything. Could it be taken as an act for socio-economic development?

I strongly believe that the undeveloped areas have to be developed. The benefit of the civilization and the privileges in the urban areas should be extended to the remotest areas. The basic amenities have to be provided. I appeal to the Chief Minister. As the Council of the Ministers we are in the forefront of developing the backward areas and the undeveloped areas. But, at the same time, this act of blasting of the innocents by the naxalites cannot be treated as an act for socio-economic develpment. They have to be death with as per the Constitution. They have to be brought to the mainstream. There is no question about it. If that is not done, then, it is the society that is going to suffer.

As I said today, this activity has spread. It is not limited to one State alone. It has spread over the area starting from Andhra Pradesh to Nepal. In Andhra Pradesh the State Government is doing all it can just to contain this lawlessness as per the provisions of the Constitution. But, unfortunately, it is somehow being neglected or treated with soft pedal. I would use the word soft pedal in the context of neighbouring States because whenever pressure is built up in Andhra Pradesh these people are moving towards the neighbouring States. It is high time that the Government of India realizes that this is not one State's issue alone. It is the issue which has to be , viewed in totality and action taken in totality because the economic development of the State in particular and the country in general is at stake. The investors will consider seriously before investing whether the States are safe for investment. So, it is necessary that Government of India considers this as a serious issue and root out this lawlessness from Andhra Pradesh to Nepal, break the link and crush them. I feel that the Government, at while giving socio-economic development to the needy in the backward areas should create accessibility to the civilization and help them develop on all fronts. Such acts by this band of lawless people should be put down stubbornly.

This Government is prepared to negotiate for peace. In a democratic system as we know a revolution cannot be brought through the barrel of gun. At the same time, we do believe that we have to negotiate to resolve issues. But, on what terms and on what conditions? As rightly pointed out by my colleague, Mr. Vijayarama Rao it has to be through nutral understanding abiding by the laws and the provisions of the Constitution. If they are willing to abide by the Constitution this Government is open to negotiate and bring them back into the mainstream of the society. But, at the same time, the Government should not show soft pedal or tolerate such lawlessness.

ఉ. 11.00

డా. కె. లక్ష్మణ్ (వరంగల్):- అధ్యక్షా, నిన్న వరంగల్ జిల్లాలోని ఏటూరు నాగారం మండలంలో జరిగిన సంఘటనలో అమాయకులైన గిరిజనులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనను భారతీయ జనతా పార్టీ తరపున నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని నేను సమర్థిస్తున్నాను. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా పిలవబడే భారతదేశం ఈ రోజు కూడా దాన్ని నిరూపిస్తున్నది. ప్రజాస్వామ్యం ద్వారానే ఈ దేశంలో నెలకొన్న మౌళికమైన సమస్యల పరిష్కారానికి దోహద పడుతుంది. ఈ సాయుధ పోరాటం ద్వారా సమస్యలకు పరిష్కారం దొరుతాయనే అపోహలో కొంత మంది కొట్టుమిట్టాడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్యం ద్వారానే ఈ సమస్యలకు మార్గం ఏర్పడుతుందనే విషయాన్ని ప్రజలు నిరూపిస్తున్నారు. ఎక్కడో కాదు మన దేశంలో ఇటీవల కల్లోలిత రాష్ట్రంగా పరిగణిస్తున్న జమ్మూ, కాశ్మీర్‌లో కూడా ఉగ్రవాద సంస్థలు ఏదో రకంగా ప్రజాస్వామ్యాన్ని నీరుకార్చడానికి ఎంత పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేసినా కూడా అక్కడి ప్రజలు ప్రజాస్వామ్యానికి పెద్ద పీట వేసి ఉగ్రవాద సంస్థను, ఉగ్రవాద కార్యకలాపాలను అత్యంత విలువైన ఓటు ఆయుధం ద్వారా తిరస్కరించారు. ప్రజాస్వామ్య విలువలను జమ్మూ కాశ్మీర్ ఎన్నికలు నిరూపించాయి. అక్కడ ఏ పార్టీ గెలిచిందనేది ముఖ్యం కాదు, ఎవరుగెలిచారనేది ముఖ్యం కాదు. చివరకు ప్రజాస్వామ్యం గెలిచిందని చెప్పి జమ్మూ, కాశ్మీర్ ప్రజలు నిరూపించి ప్రపంచాన్నంతటిని కూడా ఈ రోజు ఆశ్చర్యచకితులను చేశారు . జమ్మూ, కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య పంథాలో ఆలోచనా విధానం వుంది. అదే రకంగా గతంలో పంజాబు ప్రజల ఆలోచనా విధానం చూశాము. అదే విధంగా పెడదారి పట్టిన అక్కడి ప్రజలు కొంత మంది చివరకు జాతీయ జీవన స్రవంతిలోకి వచ్చి ప్రజాస్వామ్యయుతంగా ఈ రోజు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, పంజాబులో వున్న సమస్యల పరిష్కారం కోసం కూడా ఆ విధంగా ప్రజలు ముందుకు వస్తున్న విషయాన్ని గమనిస్తూ వున్నాము.

అంతే కాదు ఇటీవల ఎల్.టి.టి.ఇ.లాంటి సంస్థలు కూడా ఏ పంథాని ఎంచుకుని గెలుచుకున్నారో, ఆ పంథాని వదిలి వేసి ఈ రోజు మౌళికమైన సమస్యల విషయంలో ప్రజాస్వామ్యం ద్వారానే, చర్చల ద్వారానే పరిష్కారమని చెప్పి విశ్వసించి ఆ విధంగా వారు జాతీయ జీవన స్రవంతిలోకి వచ్చారనేది మనం గమనిస్తూ వున్నాము.

ఉ.11.10

అటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్రంలో కూడా మౌలిక, సామాజిక సమస్యలు వుంటే , ప్రజాస్వామ్య పంథాలోనే వాటి పరిష్కారం సాధ్యమవుతుందని తెలియజేస్తున్నాను. ఈ సమాజంలో పెడదారిని పట్టినవారికి, సాయుధ పోరాటం ద్వారానే సమానత్వం సాధిస్తామని చెబుతున్న వారికి యిది కనువిప్పు కావాలి. ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా చూసినట్లయితే జాతీయ జీవన స్రవంతిలో వారు ఏవిధంగా ముందుకు వస్తున్నారో గమనించి, అదే పంథాలో వీరు కూడా జన జీవన స్రవంతిలో కలవవలసిన అవసరం వుంది. ఈరోజు అమాయకులైన పేదల ప్రాణాలను హరించినంతమాత్రాన సమస్యలు పరిష్కారం కావనే విషయం మనం తేటతెల్లం చేయవలసిన అవసరం వుంది. ఈరోజు బుల్లెట్ కంటే అతి విలువైన బ్యాలెట్ ద్వారా ఇది సాధ్యమవుతుందనే విషయం అన్ని రాజకీయ పార్టీలు, రాజకీయాలకు అతీతంగా పెడదారి పడుతున్న యువతకు తెలియజేయవలసిన అవసరం వుంది. ఆ సమయం నేడు ఆసన్నమైంది. అటువంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా వుండాలంటే రాజకీయ పార్టీలన్నీ అధికారంలో వున్నప్పుడు ఒక రకంగా, అధికారంలో లేనప్పుడు మరొక రకంగా కాకుండా, ప్రజాస్వామ్యాన్ని బలపరచే రీతిలో, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే రీతిలో మెలగవలసి వుంటుంది. మన ఆలోచనలు, పథకాలు కూడా అందుకు అనుగుణంగా వుండాలి. సభ్యసమాజం తలవంచుకునే రీతిలో ఈ సంఘటనలు కొనసాగుతున్నాయి. ఈ సమాజంలోని ఆలోచనాపరులు, మేధావులు అందరూ ముందుకు వచ్చి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసి వుంది. పెడదారి పడుతున్న యువతకు వీరు మార్గదర్శకత్వం వహించాలని, అందుకోసం వారంతా ముందుకు రావాలని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఆ దిశలో యింకా ఉధృత స్థాయిలో కార్యక్రమం చేపట్టవలసిన అవసరం వుంది. పేదరిక నిర్మూలన కోసం, ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలను రూపుమాపడం కోసం ప్రజలను చైతన్యవంతులను చేసి, ప్రజలు తమ హక్కుల పరిరక్షణ కోసం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే విధంగా చేయడం కోసం ప్రభుత్వం వేదికలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలి. గ్రామీణ యువత తెలిసీ తెలియని అమాయకత్వంతో, సాయుధపోరాటం ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందనే అభిప్రాయంతో వుంటారో, అటువంటి వారికి కనువిప్పు కలిగే రీతిలో మేధావులు ముందుకువచ్చి వారికి కనువిప్పు కలిగే రీతిలో విజ్ఞప్తి చేయవలసిన అవసరం వుంది. ఇటువంటి సంఘటనలను అందరూ తీవ్రంగా ఖండించాలి. భవిష్యత్తులో యిటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండే విధంగా కార్యక్రమాలు చేయాలని కోరుతూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ వున్నాను. సభ్యులు విజ్ఞప్తి చేసిన విధంగా ఐవైపై, బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం మొదలైనవి చేపట్టవలసిందిగా కోరుతున్నాను. కేవలం ఇళ్ల స్థలాలు కేటాయించడానికి మాత్రమే పరిమితం కాకుండా వారికి గృహ వసతి కల్పించవలసిందిగా కోరుతున్నాను. చనిపోయిన వారి కుటుంబసభ్యులకు రు. 3 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని వ్యక్తులకు ఉద్యోగం కల్పించడాన్ని బలపరుస్తున్నాను. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని భారతీయ జనతాపార్టీ తరఫున తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, గత రాత్రి జరిగినటువంటి దుర్ఘటన, పీపుల్స్ వార్ యొక్క అనాగరిక చర్యకు, అనాలోచిత చర్యకు తార్కాణంగా నిలుస్తుందనటంలో ఏమాత్రం సందేహంలేదు. పెద్దలు చెప్పినట్లుగా ఈ ఉద్యమం ఏ కారణాల వల్ల, ఏ పరిస్థితుల్లో ప్రారంభించబడిందో, ఆనాటి పరిస్థితులు ఈనాడు వాస్తవంగా లేవు. అందువల్ల అప్పటి తీవ్రవాద ఉద్యమ స్వరూపం కూడా పక్కదారి పట్టి సిద్ధాంతాలకు, విలువలకు తిలోదకాలిచ్చి కేవలం వారి మనుగడ కోసం అనాలోచిత వ్యవహారాలకు అనుగుణంగా నడుస్తోంది తప్ప నక్సల్‌బరీ ఉద్యమం యొక్క ప్రధాన సిద్ధాంతాలను అది మర్చిపోయింది. ఆ ఉద్యమానికి సంబంధించిన వ్యక్తులు కానీ, ఆ ఉద్యమం కావాలనుకుంటున్న వారు కాని ఈనాడు ఆ ఉద్యమంలో లేరు. దాని ప్రతిఫలమే

ఈనాటి ఈ పేద ప్రజల యొక్క దారుణ మారణ కాండకు దారితీసింది. ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల వల్ల వారి మనుగడకు ముప్పు వచ్చి , వారి ఉద్యమం నీరుకారి ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఈ రకమైన సంఘటనలకు పాల్పడుతున్నారు. అయినా ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని, మారుమూల ప్రాంతాల అభివృద్ధిని ఏ రకంగా గత ఐదారు సంవత్సరాలుగా వేగవంతం చేసిందో, అదే విధంగా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకునే వారి పట్ల ఖచ్చితంగా, తీవ్రంగా ప్రవర్తిస్తోంది. అందువల్లనే ఈనాడు నకిలీ నక్సలైట్స్ ఆలోచనా రహితమైన నక్సలైట్స్ ఉద్యమం పేరు చెప్పుకొని ఇటువంటి దారుణ పరిస్థితులు సృష్టించి, వారి స్వార్థ ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. అది ప్రజలు గమనించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రజలు వారికి సహకరించడం లేదు. ఒకప్పుడు వారు దీన పరిస్థితిలో వున్నందున, తీవ్రవాదులకు కొంతవరకు సహాయం దొరికిన మాట వాస్తవం . గత ఆరేడు సంవత్సరాలుగా వారి స్థితిగతులు మెరుగుపడడం వల్ల, వారి ప్రాంతాలు అభివృద్ధి కావడం వల్ల, మైదాన ప్రాంతాల ప్రజలతోబాటు వారి ప్రాంతాలలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు జరగడం, వాటిని వారు గమనించడం వల్ల , గిరిజనులు నక్సలైట్ల చర్యలను వ్యతిరేకించడం , వారికి సహకరించకపోవడం జరిగింది. అందువల్ల నక్సలైట్స్ తమ ఉనికిని కాపాడుకోవడం కోసం యిటువంటి కార్యకలాపాలకు కారణభూతమవుతున్నారు. సభ్య సమాజం హేయంగా భావించే యిటువంటి అమానుష చర్యలను అందరూ తీవ్రంగా ఖండించాలి. ముఖ్యంగా రాజకీయ పార్టీలన్నీ ఒకే మాట మీద నిలబడాలి. ప్రజల మద్దతును సాధించడంలో రాజకీయాలకు తావు యివ్వకుండా ఒకే మాటపై వ్యవహరించాలి. అధికారంలో వున్నప్పుడు ఒక రకంగా, అధికారంలో లేనప్పుడు మరొక రకంగా కాకుండా ప్రజాస్వామ్య పరిరక్షణకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు మెలగాలి. దాన్ని దృష్టిలో పెట్టుకోకుండా అవసరార్థం మాట్లాడుతే అనార్థాలు జరిగే అవకాశం వుంది. ఇటువంటి తప్పుడు కార్యక్రమాలకు పాల్పడే శక్తులను , ఏ రాజకీయ పార్టీ కూడా ప్రజాస్వామ్య వ్యవస్థలో ముందుకు తీసుకురాకుండా, వారికి ఏరకమైన సానుభూతిని తెలియజేయకుండా వుండాలి. వారు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ముందుకు వస్తే చర్చలు చేయవచ్చు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో వారికి సహాయం చేయవచ్చు. కానీ వారిని సమర్థించే వారు కూడా వుండడం దురదృష్టకరం . ఈ దారుణ కాండను తీవ్రంగా ఖండిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు క్షతగాత్రులకు, మరణించిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడాన్ని ప్రభుత్వ పరంగా సమర్థిస్తున్నాను. ఇప్పుడు అక్కడ ఆసుపత్రులలో వున్న క్షతగాత్రులకు మంచి వైద్య సదుపాయాలు సమకూరే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని అన్ని విధాల అవకాశం కల్పిస్తూ వున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి కె. పుష్పలీల(ఇబ్రహీంపట్నం): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. అదేవిధంగా వారికి కృతజ్ఞతలు కూడా తెలియజేస్తున్నాను. ఈసంఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రిగారు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడమే కాకుండా , ఉద్యోగాలు యివ్వడమే కాకుండా , వికలాంగులకు ఎక్స్‌గ్రేషియా యివ్వడం, చిన్నగాయాలు తగిలిన వారికి కూడా రు. 50 వేలు యిస్తున్నందుకు సభ తరపున , మా తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.
ఉ.11.20

అధ్యక్షా, రాత్రి జరిగిన సంఘటన చాలా బాధాకరమైన విషయం . వరంగల్ జిల్లా ఏటూరునాగారం వద్ద జరిగిన బస్సు కాల్చివేత సంఘటనలో 20 మంది అమాయక గిరిజన ప్రజలు బలికావడం చూస్తూ ఉంటే, ఈ రోజున మనం ఎంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నామో అర్థమవుతుంది. దీనికి సంబంధించి ఈనాడు సభలో అందరూ మాట్లాడారు. గతంలో నక్సలిజం ఉద్యమం యొక్క స్వరూప స్వభావాలేమిటి, ఆనాడు నక్సలైట్లుగా మారడానికి దారి తీసిన కారణాలేమిటి, ఇప్పుడు ఆ ఉద్యమం తీరు, వారు చేస్తున్న చర్యలేమిటో ఒకసారి చూసినట్లయితే, ఎంతో తేడా కన్పిస్తుంది. నిరుద్యోగులకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ, వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకోలేక పేదరికంలోనే మగ్గుతూ, ఈ నక్సలిజం వైపు ఇంకా కొంత మంది యువతీయువకులు ఆకర్షితులై, తమ మాన, ప్రాణాలను కోల్పోవడమే కాకుండా, తమ కుటుంబాలకు దూరంగా చాల ధైన్యమైన, దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నారు.

ఒక మహిళా శాసనసభ్యురాలుగా నేను నా బాధను వ్యక్తం చేస్తున్నాను. నక్సలైట్ల విధ్వంసక చర్యల వల్ల ఎవరయితే అమాయకులు చనిపోతున్నారో , ఏమి తెలియని వారి యొక్క భార్యలు వితంతువులుగా మారిపోవడం ఎంతో బాధ కల్గిస్తున్నది. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఇటువంటి సంఘటనలకు సంబంధించిన దృశ్యాలను చూపిస్తున్నప్పుడు బిడ్డలు కోల్పోయిన తల్లిదండ్రులను, భర్తలను కోల్పోయిన భార్యలు, సోదరుల్ని కోల్పోయిన అన్నదమ్ములు, నాయకులు తమ నాయకుడిని కోల్పోయినపుడు, బంధువులు పడుతున్న రోధనను చూస్తూ ఉంటే, నిజంగా హృదయాన్ని కలిచివేస్తున్నాయి. దీనికి గల కారణాలను అన్వేషించి, ఈ రకమైన చర్యలను అడ్డుకోవడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకొనబడుతున్నాయి. అయితే ఈ సమస్య పరిష్కారానికి ఒక్క ప్రభుత్వమే స్పందించాలి, ప్రభుత్వంలో ఉన్నవారే చేయాలని చెప్పడం ఎంతవరకు సమంజసం అని నేను ప్రశ్నిస్తున్నాను. ఒకప్పటి నక్సలైట్ల సిద్ధాంతం, ఇప్పటి నక్సలైట్ల సిద్దాంతానికి చాల తేడా ఉంది. ఇప్పటి నక్సలైట్లు పేదలు, అమాయకులు, దళితులు, గిరిజనులను కూడ హతమారుస్తూ విధ్వంసానికి పాల్పడుతున్నారు. గతంలో ఏ సిద్ధాంతం ఆశించారో, ఈరోజు అది దారి తప్పింది. ఈనాడు వాళ్లు తప్పుడు దారిలో వెళ్లుతూ అమాయక ప్రజలకు నష్టం కల్గిస్తున్నారు. ఈనాడు ప్రపంచ దేశాలన్నీ శాంతిని కోరుతున్నాయి. అందరూ శాంతిని కోరుకుంటున్నాం . ఎక్కడా, ఎవరికి ఇలాంటి పరిస్థితి రాకూడదని కోరుకొంటున్నారు. ప్రజాస్వామ్య దేశాలన్నీ ఈనాడు శాంతి కొరకు అనేక పద్ధతులను అవలంభిస్తూ, ముందుకు పోతున్నాయి. తుపాకుల ద్వారా రాజ్యాన్ని సాధించలేము. ఇప్పటివరకు ఆ విధంగా తుపాకుల ద్వారా రాజ్యాన్ని పొందిన సంఘటనలనూ కూడ చూడలేదు. ప్రస్తుతం నక్సలైట్లు అవలంభిస్తు న్న విధ్వంసక చర్యలతో అటు ప్రభుత్వాన్ని, ఇటు ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులను కల్పిస్తున్నారు. ఈనాడు ప్రభుత్వానికి చెందిన అనేక ఆస్థుల్ని, భవనాల్ని పేల్చివేస్తున్నారు. ముఖ్యంగా నా నియోజకవర్గంలోని దండు మైలారం ప్రాంతంంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను ధ్వంసం చేశారు. ప్రభుత్వం అంటే ఎవరు? ప్రభుత్వ ఆస్థులంటే ఎవరివి? అవన్నీ ప్రజలకు అవసరమయ్యే వివిధ కార్యక్రమాలకు సంబంధించినవి. బస్సుల్ని, రైళ్లను, అనేక ప్రజోపయోగ ఆస్థులను ధ్వంసం చేస్తే ప్రజల అవసరాలు ఎలా తీరుతాయని ప్రశ్నిస్తున్నాను. ప్రజలు ఎంతో శ్రమటోడ్చి, ఒక్కొక్క రూపాయి ఖర్చు పెట్టి ప్రభుత్వ భవనాలను నిర్మిస్తే, వాటిని పేల్చివేయడం ఎంతవరకు సమంజసమో వాళ్లు ఆలోచించుకోవాలి. ఒక్కొక్కసారి పీపుల్స్‌వార్ వాళ్లు బంద్‌లకు పిలుపు ఇస్తుంటారు. బంద్‌ల సమయంలో సామాన్య ప్రజానీకం
పరిస్థితి చూస్తుంటే వర్ణనాతీతం . గ్రామాల ప్రజలు , పేద ప్రజానీకం వారి రోజు వారీ కార్యక్రమాలు నిర్వహించుకోవడం కొరకు పట్టణాలకు రావలసి ఉంటుంది. అయితే ఇటువంటి బంద్‌ల వల్ల రవాణ వ్యవస్థ లేక ఎన్నో అవస్థలకు గురవుతూ ఉంటారు. ఇక మహిళలు, గర్భవతుల పరిస్థితి చెప్పలేం . వైద్య కోసం పట్టణాలకు వచ్చే వారి బాధలు చెప్పలేం. ప్రజలకు మేము ఏదో చేస్తున్నామని చెప్పుకొంటున్నారు. ఇదేనా మీరు ప్రజలకు చేస్తున్న మేలు? ప్రజలకు నష్టం కల్గించడం ఎంతవరకు సమంజసం అని నేను ప్రశ్నిస్తున్నాను.

అధ్యక్షా, మా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం . గత 50 సంవత్సరాలుగా అభివృద్ధి అనేది లేదు. ఈనాడు అక్కడ చూస్తే ఈ ప్రభుత్వం తీసుకుంటున్న వివిధ చర్యల వల్ల ఎంతో అభివృద్ధి సాధించింది. అక్కడ అనేక ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. గ్రామాల్లో రోడ్లను, లింక్ రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతున్నది. అయితే నక్సలైట్ల దుశ్చర్యల వల్ల అక్కడి ప్రజలు రెండు రకాలుగా నలిగిపోతున్నారు. అక్కడ నక్సలైట్లతో మాట్లాడితే ఇటు పోలీసులతో ఇబ్బంది, ఇక్కడ పోలీసులతో సన్నిహితంగా ఉంటే, అటు నక్సలైట్ల నుండి ఒత్తిడులు. అదే విధంగా అక్కడి అధికారులను పనులు చేయనీయకుండా, ప్రజా ప్రతినిధులను పనిచేయనీయకుండా అనేక రకాల చర్యలకు పాల్పడుతున్నారు. వీరి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టుగా ఉంటున్నాయి. అడ్డు గోడగా నిలుస్తున్నాయి.

అంతేకాకుండా ఈనాడు నక్సలైట్లు తమ ఉద్యమం వైపు మహిళలను కూడ లాక్కొంటున్నారు. మహిళల అభివృద్ధి కొరకు ఈనాడు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఉండగా, మరో ప్రక్క మహిళలను కూడ ఈ ఉద్యమంలోకి రప్పించడం వల్ల మహిళలు కూడ ఈనాడు ప్రశాంతంగా లేరు. వీరి చర్యలను నిరసించే మహిళలు తమ తల్లిదండ్రులను, కొడుకుల్ని , భర్తలను కూడ కోల్పోతున్నారు. ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసి ఏమి సాధిస్తారు? మనం వారికి భయపడకుండా ధైర్యంగా ముందుకు పోవాలి. ఇది ప్రజాస్వామ్యం . ప్రజాస్వామ్య పద్ధతిలో వారిని రమ్మనమండి. ప్రభుత్వం కూడ ఈనాడు వారిని ఆహ్వానిస్తున్నది. వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకొని వచ్చే విధంగా ప్రభుత్వం చర్చలకు పిలుస్తున్నది. ఇవన్నీ చేస్తున్నప్పటికీ, ఇంకా నిరశిస్తూ, ప్రభుత్వం మాకు అనుకూలంగా లేదని చెప్పి, ప్రభుత్వం చేసే ప్రతి దాని నిరశిస్తూ మాట్లాడటం ఎంతవరకు సబబు అని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం చేస్తున్న విషయాలు తమకు వ్యతిరేకంగా ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వంతో చెప్పుకోవాలి. ఈనాడు ఏవయితే భూములుంటాయో, వాటిలో ఎర్ర జెండాలను పాతిపెడుతూ, పేద ప్రజలకు ఉద్దేశించిన భూములను కూడ వారికి దక్కనీయకుండా చేస్తున్నారు. ఆ భూములను పేద వారికి పంచి పెట్టాలి. వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న వాటిని పేద ప్రజలకు లీజుకు ఇచ్చి, వ్యవసాయం చేసుకోండని ప్రభుత్వం చెపుతూ ఉంటే, వాటిని కూడ పేద ప్రజలకు అందకుండా చేస్తున్న పనులు చూస్తుంటే అర్థం కాకుండా ఉంది.

ఇంతకు ముందే గౌరవ సభ్యులందరూ మాట్లాడారు. ఈ సమస్య నిర్మూలన కొరకు ఎవరో ఒకరు చేస్తే జరిగేది కాదు. ఈ విషయమై, వారిలోనూ, ప్రజల్లోనూ చైతన్యం తీసుకొని రావాలి. ఈనాడు నక్సలిజం అనేది అభివృద్ధికి గొడ్డలి పెట్టు అని అందరూ గ్రహించాలి అని మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. ఇక్కడ ఉన్న నాయకులు, పార్టీలకతీతంగా, విద్యార్థులు, యువతీ యువకులు అందరూ దీని గురించి ఆలోచించి తగు విధమైన చర్యలు తీసుకోవాలి. ప్రజలు కూడ ప్రభుత్వంతో ఈ విషయమై సహాయ సహకారాలందించాలి. అప్పుడే ఈ నక్సలిజాన్ని మనం పూర్తిగా నిర్మూలించన వాళ్లమవుతాం . ఈనాడు మహిళలతోబాటు, వారికి ఇష్టం ఉన్నా, లేకపోయినా మైనర్ బాలికలను కూడ తమ ఉద్యమంలోకి లాక్కొని వారి చేత పనులు చేయించుకుంటున్నట్లుగా మనం పేపర్లో చదవడం, టి.వి. ఇంటర్వ్యూలో చూడటం జరుగుతున్నది. వీటిని చూస్తుంటే చాల బాధ కల్గుతున్నది. ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్న వారి కుటుంబాల పరిస్థితి ఏమిటో ఒకసారి వాళ్లు ఆలోచించుకోవాలి. వారి కుటుంబాల పట్ల సభ్య సమాజం ఏ విధంగా వ్యవహరిస్తున్నదో నక్సలైట్లు తెలుసుకోవాలి. వారి పిల్లలు తమ చదువులను చదువుకోలేక, తోటి విద్యార్థులు తమ పిల్లల పట్ల ఏ విధంగా ఉంటున్నారో ఒకసారి ఆలోచించుకొంటే, పరిస్థితులు అర్థమవుతాయి. ఇటువంటి ఉద్యమాల వల్ల వాళ్లు ఏమి సాధించలేరని తెలుసుకోవాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో మీరు రండి, ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలు ఏవైనా చేయదలచుకొంటే, వాటి గురించి ప్రభుత్వంతో చర్చించి, పనులు చేయించుకోండి. ఆ విధంగా ప్రజలకు మీరు చేదోడు వాదోడుగా ఉంటే బాగుంటుంది. ప్రభుత్వం చేస్తున్న పనుల్లో మీకు నచ్చనిది ఏదైన ఉంటే, దాని గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చి, పనులు చేయించుకోండి. ఆ విధంగా ప్రజల గురించి పాటుపడండి కాని, ఈ విధంగా ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి, అమాయక ప్రజల్ని బలి చేయడం మంచిది కాదని తెలియచేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మన:స్ఫూర్తిగా ఆమోదిస్తున్నాను. నక్సలిజం సమస్య నిర్మూలనకు ప్రతి నాయకుడు పార్టీలతో నిమిత్తం లేకుండా అందయా దీనిని ఎదుర్కోవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రజల్లోనూ, యువకుల్లోనూ మార్పు తీసుకొని రావాలి. వాళ్లలో చైతన్యం తీసుకొని రావాలి. ఈనాడు నక్సలైట్ల సానుభూతిపరులు ఉన్న గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయి. కాబట్టి ఈవిషయాన్ని సానుభూతిపరులు గ్రహించి, మీరు మా గ్రామాలకు రావద్దు, మీ అవసరం మాకు లేదు, మా అభివృద్ధి పనులు మేము చేసుకొంటాం అని ఎప్పుడైతే నక్సలైట్లతో చెప్పగల్గుతారో, అప్పుడే వారి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిరాంటకంగా కొనసాగుతాయని కూడ వారు తెలిసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉ.11.30

కాబట్టి ఈ నక్సలైట్లు చేస్తున్న విధ్వంసక చర్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం నివారించే చర్యలు చేపడుతున్నప్పటికీ, ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల సహకారం అవసరం. అంతే తప్ప ఏ ఒక్కరితోనూ ఇది సాధ్యపడదని తెలియజేస్తూ నాకీ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఆర్. పాపారావు (సిరిసిల్ల):- అధ్యక్షా, నిన్న రాత్రి 8 గంటల ప్రాంతంలో జరిగిన ఈ దుర్ఘటనలో చనిపోయిన 20 మంది, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ముఖ్యంగా ఇటువంటి సంఘటనలు గతంలో జరగడం, మనం సానుభూతి తీర్మానాలను చేయడం, ఇలా ఇంకెన్ని తీర్మానాలు చేసే పరిస్థితి దాపురిస్తుందోనని భయం వేస్తోంది. పెద్దలు వాణిజ్య శాఖామంత్రి విజయరామారావు గారు మాట్లాడినట్లు, అలాగే గుమ్మడి నరసయ్య గారు కూడా చక్కగా మాట్లాడేరు. సభ్యులు వారి వారి అభిప్రాయాలను చక్కగా చెప్పారు.

కాని అధ్యక్షా, అసలు ఈ సమస్యకు మూల కారణం ఏమిటి? ఈ నక్సలైట్ల సమస్య ఎందుకు పుట్టుకొచ్చింది? దానిని నివారించడానికి గత ప్రభుత్వం గాని, ఇప్పటి ప్రభుత్వం గాని చేపట్టిన చర్యల గురించి చెప్పుకోవలసిన అవసరం ఉంది. కేవలం రోడ్లు వేసినందు వల్ల, ఇంజనీరింగు కాలేజీలు పెట్టినందువల్ల, హైటెక్ సిటీ కట్టినందువల్ల ఈ పేదరికం పోతుందని, సాంఘిక అసమానతలు పోతాయని, ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని అనుకోవడం పొరబాటు. ఇప్పుడు ఈ వ్యవస్థలో ధనవంతులు ధనవంతులు గాను, పేదవాళ్లు, పేదవాళ్లు గామా ఉండిపోయే పరిస్థితి ఉంటే, ఎన్ని పంచవర్ష ప్రణాళికలను మనం వేసుకున్నా, ఏ విజన్ ప్రకారం బడ్జెట్లలో కేటాయింపు చేసుకున్నా, పేదరికంలో పేదవాడు అలా మగ్గుతూనే ఉంటాడు. ధనవంతుడు కోట్లు సంపాదించుకుని, 10 కోట్ల నుంచి 100 కోట్లు, 100 కోట్ల నుంచి 1000 కోట్లు అలా సంపాదించుకోవడమే తప్ప వాస్తవంగా పేదవాడి గురించి కనీసం వారికి ఇళ్లు కట్టుకోడానికి గాని, కట్టడానికి బట్ట కోసం గానీ, తినడానికి తిండి కోసం గానీ ప్రయత్నించే పరిస్థితి లేదు. పేదవాడికి మంచి చదువు చెప్పించి, అతడి ఆదాయం పెంచే ప్రయత్నం చేస్తే తప్ప, కొంతమంది నక్సలైట్లు, పోలీసులు చనిపోయినంత మాత్రాన, చట్టాలు చేసినంత మాత్రాన మార్పు వస్తుందని అనుకోవడం పొరబాటు. పోలీసులు చనిపోయినా, ప్రజలు చనిపోయినా, నక్సలైట్లు చనిపోయినా ఏడ్చేవాళ్లు వాళ్ల బిడ్డలూ, కన్న తల్లిదండ్రులూ కుటుంబ సభ్యులే. ఎవరి ప్రాణాలైనా ఒకటే. సామాజిక అసమానతలను తొలగించడానికి, ఉన్నవాళ్లు లేని వాళ్ల మధ్య అంతరాలను, తేడాలను తగ్గించడానికి ప్రభుత్వాలు కృషి చేసినపుడే శాంతిభద్రతలు పెరిగే అవకాశం ఉంటుంది. భూస్వాముల గురించి, గతంలో సిద్ధాంతపరంగా ఎక్స్ట్రీమిజం వచ్చినపుడు ఐడియోలాజికల్గా చాలామంది విద్యావంతులు, ప్రకాశ్రెడ్డి గారు చెప్పినట్లు, విప్లవంలో పాల్గొన్నప్పటికీ, అప్పటికీ ఇప్పటికీ తేడా ఉన్నప్పటికీ, వాస్తవంగా దానికి కారణం వెనుకబాటు తనమే. నిరుద్యోగం వల్ల యువత పెడదారి పడుతున్నారు. ప్రభుత్వం ఎన్నో స్కూల్సు పెడుతున్నారు. బలవంతంగా పిల్లలను స్కూల్సులో చేర్పించినా, 10 వ తరగతి, ఇంటర్మీడియెట్, బిఎడ్, ఎంఎలు పాసై కూడా రిక్షాలు, ఆటోలు నడుపుకుంటూ ఉద్యోగాలు లేకుండా గల్ఫ్ దేశాలకు అప్పులు చేసుకుని పోతున్న వెనుకబడిన వారు తెలంగాణా నుంచి అనేక మంది ఉన్నారు. ఇటువంటి నిరుద్యోగ యువత ఈ దారి పట్టడం మనం చూస్తున్నాం.

ముఖ్యంగా సాగునీటి సమస్య. ప్రజలకు నీరందించలేకపోవడం వల్ల వ్యవసాయానికి, ఇతర పనులకు నీరు లేకపోవడం వల్ల వారు నిరాశానిస్పృహలకు గురవుతున్నారు. మనం నీతులు చెబుతున్నామే తప్ప వాటిని ఆచరించడానికి ప్రయత్నించకపోవడం వల్ల ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. దీనికి మూల కారణాన్ని కనుగొని, దానిని నివారించినపుడే మనం సంపూర్ణంగా ఈ సంఘటనలు పెరగకుండా కొద్దోగొప్పో చేయగలం.

పేదవాడి ప్రస్తుత పరిస్థితి ఏమిటి? పేదవాడికి గుండె ఆపరేషన్ కావాలంటే రూ.లక్షా యాభై వేలు కావాలి. ఒక పేదవాడికి గుండె ఆపరేషను కావాలంటే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రావాలి. దాని కొరకు ఎమ్మెల్యేల చుట్టూ తిరిగి లెటర్సు పెట్టి 200 మందికి ఉత్తరాలు రాస్తే ఎవరూ దగ్గరకు కూడా రాలేదు. సహాయం అందక వందల మంది చనిపోయారు. ఎటువంటి వైద్యం అందిస్తున్నాము పేదవాడికి? వరల్డు బ్యాంకు అప్పులతో బిల్డింగ్సు కట్టి, ఆసుపత్రుల నిర్మాణం చేసినప్పటికీ పేదవాడికి ఆ సౌకర్యం అందుతోందా? పేదవాడు అప్పులు చేసైనా సరే ప్రైవేటు నర్సింగ్ హోమ్సు వైపు వెడుతున్నారంటే ప్రభుత్వ ఆసుపత్రులపై అపనమ్మకం వల్ల ఇటువంటి పరిస్థితి వస్తోంది. ఇళ్ల స్థలాలు లేక, ఇళ్లు లేక అనేక రకాలుగా ఇన్ని చట్టాలు చేసినప్పటికీ, విజయరామారావు గారు చెప్పినట్లు, చట్టాలను ఆచరణలో పెట్టడంలో మాత్రం మనం విఫలం అవుతున్నాం. గత ప్రభుత్వాన్ని గాని, ఇప్పటి ప్రభుత్వాన్ని గానీ నిందించడం కాదు. వాస్తవంగా వాటిని అమలు చేయడంలో అధికారుల అవినీతి గాని, ఇతరత్రా గానీ కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. హాస్టల్సులో కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతూవుంటే వాటిని నివారించలేకపోతున్నాం. ఇలా వేలాది కోట్లు దుర్వినియోగం అవుతూవుంటే పేద వాడికి న్యాయం జరగకపోవడం వల్ల ఇది ఉద్యమాలకు కారణం అవుతోంది. అందువల్ల ప్రభుత్వం సక్రమంగా ప్రయత్నం చేయాలి. చిత్తశుద్ధితో పకడ్బందీగా చర్యలు తీసుకుని, అవినీతి అధికారులపై తగు చర్యలు తీసుకోవడం అవసరం.

'చైతన్య' పథకాన్ని పెట్టాం గిరిజనుల కోసం. 3 సంవత్సరాల నుంచి దాని ప్రయోజనాలను గిరిజనులకు ఇవ్వలేకపోతున్నాం. బావులకు, బోర్‌వెల్సుకు కరెంటు మోటార్లు ఒక్క గిరిజనుడికి కూడా ఇవ్వలేకపోయాం. అధికార్లను అడిగితే బడ్జెటు లేదంటున్నారు. ఈ దిశలో ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వానికి ఈ విధంగా సూచన చేయడం జరుగుతోంది. భూస్వాముల గురించి రిఫారమ్సు అంటున్నారు. ధనస్వాముల విషయం ఏం చేస్తున్నారు? కేంద్ర ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వం గాని ఏం చర్యలు తీసుకుంటోంది? డబ్బు, ఆర్థిక వ్యత్యాసాలు, అంతరాలు ఏ విధంగా తొలగిపోతాయి? ఇన్‌కంటాక్సు పెట్టినా ఎగవేయడానికి చట్టాలున్నాయి.

ఉ 11 . 40

కాబట్టి ఏ విధంగా అసమానతలు తొలగించి, ధనం కొరకు ఎవరు ఎక్కువ సంపాదించాలి అనే పరుగుపందెం తగ్గించినపుడే ఆర్థిక అసమానతలు , అశాంతి తొలగి, ప్రస్తుతం తెలంగాణాలో 1 లక్ష 70 వేల మంది యువకులు నిరుద్యోగులుగా ఉండి చెట్టుగుట్టలు పట్టి తీవ్రవాదం వైపు మొగ్గు చూపుతున్నారు అంటే దీనికి మూలకారణం ఆలోచించాలి . వీటికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి, అక్కడి సమస్యలు వీలున్నంతవరకు పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలి . ఈ ఉద్యమం ఈ నాడు ఇతర జిల్లాలకు పాకి, గుంటూరు జిల్లాలో కూడా జరుగుతున్నది . అక్కడ కూడా వెనుకబాటు తనం ఉంది . దీనిపై గట్టిచర్యలు చేపట్టాలి . ఆర్థిక అసమానతలు పోయినప్పుడే నక్సలిజం పోతుంది తప్ప 10 మంది చనిపోతే, 20 మంది పుట్టుకువచ్చే అవకాశం ఉంది కాబట్టి ఆ విధంగా ఆలోచించాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ): అధ్యక్షా, వరంగల్ జిల్లా ఏటూరునాగారం చింతగూడెం సమీపంలో పీపుల్స్ వార్ నక్సలైట్లు పేల్చిన బస్సు దుర్ఘటనలో మృతి చెందడం పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తూ, 21వ శతాబ్దంలో మనిషిని మనిషి చంపడం, నరకడం, హింసించడం చాలా అమానుషమైన, అనాగరికమైన దారుణ మారణ హింసను మానవతావాదులు, శాంతి కాముకులు, ప్రజాస్వామ్య వాదులు ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో గర్హించవలసిన సమయం ఆసన్నమయిందని మీద్వారా తెలియజేస్తున్నాను . ఈ దేశం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు చాలా ముఖ్యం . పూజ్య బాపూజీ చెప్పారు . ఎక్కడ శాంతి ఉందో, ఎక్కడ భద్రత ఉందో ఎక్కడ రక్షణ ఉందో ఆ సమాజం మాత్రమే సుసంపన్నమై

వర్థిల్లుతుంది అని చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను . ఇప్పుడు యావత్ భారతదేశాన్నే కాకుండా యావత్ ప్రపంచాన్ని కలచివేస్తున్న కలవరపెడుతున్న అతి ప్రధానమయిన సమస్య తీవ్రవాద సమస్య . ఇది ఎంతకు బరితెగించింది అంటే అతి ప్రజాస్వామిక దేశమయిన భారతదేశంలో అత్యున్నత శాసనసభ స్థానమయిన పార్లమెంటు మీద దాడి చేశారు అంటే తీవ్రవాద విధానం ఎన్ని ఘోరకృత్యాలకు పాల్పడుతుందో ఆలోచించాలని మనవిచేస్తున్నాను . ఇంతకుముందు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు 1990 నుండి 2002 వరకు 1906 మందిని నక్సలిజం పొట్టన పెట్టుకుంది . ఇందులో పీడిత తాడిత బడుగు బలహీన వర్గాలకు సంబంధించి వారు 70 శాతం మంది ఉన్నారని గుర్తు చేసుకుంటే ఎంతమంది మహిళలు తమ భర్తలను పోగొట్టుకున్నారు, తల్లులు తమ బిడ్డలను పోగొట్టుకున్నారు ఎంతమంది పసుపు కుంకుమలను పోగొట్టుకుని దీనాతిదీనంగా, వర్ణనాతీతమైన బాధలు అనుభవిస్తున్నారనేది ఒకసారి నక్సలైట్ సోదరులు ఆత్మావలోకనం చేసుకోవలసి ఉంది . నక్సలైట్లు చేసే పనులు చాలా విచిత్రంగా ఉంటున్నాయి . ఉద్యోగులను, రాజకీయవాదులను, వ్యాపారస్థులను భయభ్రాంతులను చేసి, భయంకరమైన వాతావరణం సృష్టించి కోట్ల రూపాయలు గడించడం వారు చేస్తున్న పని . ఎంతోమందిని రాజీనామా చేయమని భయంకరమైన వాతావరణం కలుగజేసి ప్రజలలో మానసికంగా ఘర్షణకు, సంక్షోభానికి కారణం అవుతున్నారు అనేది వారు ఆలోచన చేయాలని కోరుతున్నాను . ఈ మధ్యకాలంలో ఒక బస్సు తగుల బెట్టారు . దానిమీద ఒక స్లోగన్ అంటించారు . '' నేను ప్రతిదినం 5, 6 మందికి ఉద్యోగం కల్పిస్తున్నాను . దాదాపు నూరు మందికి సహాయపడుతున్నాను . నన్ను కాల్చడం సమంజసమా '' అని ఒక నిర్జీవమైన వస్తువు బాధపడుతుంది అంటే ప్రాణం ఉన్న జీవులు ఈ చర్యల వలన ఎంత బాధపడుతున్నారు ఆలోచించాలని తమరిద్వారా గుర్తు చేస్తున్నాను . బ్రిడ్జిలు ధ్వంసం చేయడం, ప్రభుత్వ ఆస్థులను, టెలిఫోన్ భవనాలను దగ్ధం చేయడం వంటి జాతీయ సంపదను నాశనం చేయడం వలన ప్రతి పైసా పేదప్రజల మీద పడుతున్న విషయం ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను . వారికి అభివృద్ధి పట్ల సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆసక్తి లేదు . ఎక్కడ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయో అక్కడ ప్రజలలో స్ఫూర్తి, చైతన్యం వస్తుంది, అక్కడ తమ ఆదాయం తగ్గిపోతుంది అని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, వన సంరక్షణ సమితులు వంటి వాటికి అడ్డు తగులుతున్నారని మీకు గుర్తు చేస్తున్నాను . 1970 దశకంలో నక్సల్స్‌కు ఒక ఐడియాలజీ ఉండేదని పెద్దలు చెబుతున్నారు . ఎక్కడ సంఘ విద్రోహులు ఉంటారో, ఎక్కడ గుండాలు, రౌడీలు వుంటారో వారిని సంహరించారు . 90 వ దశకంలో వాళ్ల పరిస్థితి మారింది . అమాయకులను, ఉత్తములను, సమాజసేవ చేయాలనే తపన, ఆలోచన ఉండేవారిని సంహరిస్తున్నారు . ఉదాహరణకు మాధవ రెడ్డి, రాగ్యానాయక్, శ్రీపాద రావు, పురుషోత్తమ రెడ్డి, వంటి వారిని చంపుతున్నారు అంటే నక్సలైట్స్ ఎటువైపు ప్రయాణం చేస్తున్నారో ఆలోచించాలని కోరుతున్నాను . ఈ సభద్వారా నక్సల్స్‌కు సూచన చేస్తున్నాను రాముని రామబాణం కన్నా, కృష్ణుని సుదర్శన చక్రం కన్నా, ఈశ్వరుని పాశుపతాస్త్రం కన్నా అత్యంత శక్తివంతమైనది ఒక మంచి మాట , మంచి ఆలోచన, మంచి భావన ఒక మాట చెప్పాలంటే అహింస . దానిని ఆధారం చేసుకుని ప్రియతమ మహాత్మా గాంధీ సువిశాల భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను . ఈ శతాబ్దంలోనే మానవతా వాది, మహనీయురాలు మదర్ థెరిసా ఒక విషయం చెప్పింది . '' నేను ఈ ప్రపంచాన్ని జయిస్తాను దయతో, కరుణతో, ఆదరణతో, ఆప్యాయతతో '' . బాంబులతో కాదు, అణుబాంబులతో కాదు . తుపాకి గొట్టం ద్వారా దేనిని సాధించలేము, అభిమానం ద్వారా సాధించగలము అని సోదరులకు చెబుతూ వారు జనజీవన స్రవంతిలోకి, మెయిన్‌స్ట్రీంలో కలవాలని కోరుతూ, ప్రజా సంఘాలు, మానవ హక్కుల కమీషన్లు వారి వారి బాధ్యతలు ప్రతిబింబించే విధంగా ఇటువంటి దారుణ మారణ హోమం పట్ల వారు స్పందించాలని కోరుతున్నాను . ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది . అంకితభావంతో, నిజాయితీతో ఉంది . ప్రతి సమస్యను పరిష్కరించడానికి, చర్చలలో పాల్గొనాలని వారిని కోరుతూ, అదే సమయంలో నక్సల్స్‌కు సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టాలి, యువత పెడదారి పడుతున్నారు కాబట్టి వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రయాణం చేయాలని కోరుతూ, గౌరవ ముఖ్యమంత్రిగారు, చనిపోయిన వారికి రు 3 లక్షలు, క్షతగాత్రులకు రు 1 లక్ష, తీవ్రంగా గాయపడ్డ వారికి రు 50 వేలు సహాయం ప్రకటించినందుకు వారికి అభినందనలు తెలుపుతూ, చనిపోయిన వారి

కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి మృతి వలన కలిగిన బాధను, నష్టాన్ని కష్టాన్ని తట్టుకునే ధైర్యం ఆ కుటుంబసభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ, ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

డా. ఎన్ శివప్రసాద్ రావు : అధ్యక్షా, నిన్న జరిగిన ఘాతుకచర్యపై ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అందరూ బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది . మీద్వారా అధ్యక్షా, నక్సలైట్లను కొన్ని ప్రశ్నలు అడుగదలచుకున్నాను . ఎవరి మీద మీరు యుద్ధం చేస్తున్నారు ? ఏ లక్ష్యం వైపు మీరు సాయుధపోరాటం సాగిస్తున్నారు ? నక్సలిజం పేరుతో ఏ ఇజాలు తెలియని సామాన్యుల తలలు ఎందుకు తనాతునకలు చేస్తున్నారు ? దీని ద్వారా అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి . మీరు పేలుస్తున్న మందుపాతరలు సామాన్య జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి . వారికి విషాదాన్ని మిగులుస్తున్నాయి . మీ అనాలోచిత చర్యలు సామాన్యులను మాంసపు ముద్దలుగా చేస్తున్నాయి . ఒక ఉద్యమానికీ , వేరొక ఉద్యమానికీ మధ్య సామాన్యుడికి చితి ఏర్పాటుచేస్తున్నారు . పొరబాటయితే పేదలని అనుకోలేదు, వాళ్లను ఉద్దేశించలేదు . మన్నించండి అని ప్రకటించితే వారి ప్రాణాలు తిరిగి వస్తాయా అని సూటిగా ప్రశ్నిస్తున్నాను . అంతే కాకుండా సమాజంలో ఎస్‌సి కులాల వారు, ఎస్‌టి కులాల వారు, అధోవర్గాలలో వునానరు . అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నారు . వారిని అభివృద్ధి పథం వైపు తేవడానికి ఉద్యమాలను సాగిస్తున్నాము అని చెప్పుకునే మీరు నిన్న చేసిన ఘాతుకచర్యపై ఏమి సమాధానం ఇస్తారు అని సభ్యసమాజం ప్రశ్నించితే మీరు ఏ సమాధానం చెబుతారో తెలుసుకోవాలనే కోరిక మాకు ఉంది .
ఉ.11.50

14 మంది గిరిజనులను పొట్టన పెట్టుకున్నారు. మీ సిద్ధాంతాలు బూటకమా అని ప్రశ్నిస్తున్నాను. ఆ అమాయక గిరిజనులు చేసుకున్న పాపం ఏమిటని ప్రశ్నిస్తున్నాను. వారికి అందుబాటులో వున్న బస్సులో వారు ప్రయాణించడమే నేరమా అని నేను ప్రశ్నిస్తున్నాను. ఇప్పటివరకు 107 మంది షెడ్యూల్డు కులాల వారిని బలి తీసుకున్నారు. 983 మంది వెనుకబడిన తరగతుల వారిని, 194 మంది షెడ్యూల్డు తెగల వారిని బలి తీసుకున్నారు. మీరు కోరుకున్న సమసమాజం ఇదేనా ? మీరు సాధించాలనుకున్న నవసమాజం ఇదేనా, ఇప్పుడైనా ఆలోచించండి. జనజీవన స్రవంతిలోకి రండి, తుపాకి గొట్టం ద్వారా కాదు, మంచి పద్ధతుల ద్వారా సమసమాజాన్ని తీసుకు రావడానికి ప్రయత్నించాలని, మనస్సుతో, మనస్ఫూర్తిగా మీరు ఆలోచనా పథంలోకి రావాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, నిన్నటి రాత్రి చింతగూడెం గ్రామం, ఏటూరు నాగారం మండలం, వరంగల్లు జిల్లాలో జరిగిన ఘోర సంఘటనపట్ల సంతాపాన్ని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని నేను హృ దయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఆ ఘోర సంఘటనలో చనిపోయిన కుటుంబాలకు నా పరిపూర్ణ సానుభూతిని తెలియజేస్తూ, ఆ సంఘటనను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

మన రాష్ట్రంలో తీవ్రవాదం 1968-69లో ప్రారంభం అయింది. దాదాపు 32, 33 సంవత్సరాలు గడచిపోయాయి. 1968-69 కాలంలో రాష్ట్రంలో వున్న, ప్రత్యేకంగా తెలంగాణా జిల్లాలలో వున్న రాజకీయ, సామాజిక పరిస్థితులలో దోపిడీకి, బడా పెత్తందార్ల అరాచకాలకు గురవుతున్న సామాన్య జనం వారికి అండగా, రక్షణగా ఎవరో ఒకరు కావాలని ఎదురు చూస్తున్న తరుణంలో ఈ ఉద్యమం వచ్చిన సంగతి, వారికి ఆ ఉద్యమం ద్వారా కొంతవరకు చైతన్యం వచ్చిన విషయం కూడా మనకు తెలుసు. ఆనాడు అనేకమంది మేధావులు, చదువుకున్న వారు ఈ సమాజంలో ఏదైతే అరాచక, అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయో, పేద ప్రజలకు వ్యతిరేకంగా నిర్ణయాలు జరుగుతున్నాయో, వాటిని ఎదిరించాలనే ఆలోచనతో అనేక మంది

మధ్యలోనే వారి చదువులను మానివేసి, చిన్న కుటుంబాలు, పెద్ద కుటుంబాలు అనే తేడా లేకుండా, వున్న వారు, లేనివారు అనే తేడా లేకుండా ఆ ఉద్యమంలో చేరడం జరిగింది.

అయితే 32, 33 సంవత్సరాలు  గడచిపోయాయి.  దేశంలో, రాష్ట్రంలో ప్రధానంగా మన రాజకీయ వ్యవస్థలో, సామాజిక వ్యవస్థలో, ఆర్థిక వ్యవస్థలో  అనేక మార్పులు చోటు చేసుకున్నాయి.  సామాజిక వ్యవస్థలో వచ్చిన మార్పుల వల్ల అనేక మంది, రాజకీయ వ్యవస్థలో వచ్చిన మార్పుల వల్ల అనేక మంది, ఈనాడు రాజకీయ రంగ ప్రవేశం చేయడం, వారి సమస్యలను వారే పరిష్కరించుకునే దిశగా కొంతవరకైనా ఎదగడం జరిగింది.  అయితే ఈ 3 దశాబ్దాల కాలంలో చోటు చేసుకున్న పరిణామాలకు అనుగుణంగా, రాజకీయ సామాజిక పరిణామాలకు అనుగుణంగా పీపుల్స్ వార్ గ్రూప్ కాని, ఇతర తీవ్రవాద సంస్థలు కాని తమ సిద్ధాంతాలను  మార్చుకోలేకపోవడం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయి.

ఆనాడు ఏ దళితులు, ఏ గిరిజనులు, ఏ దళిత పల్లెలు, గిరిజన గూడాలు, బడుగు, బలహీన వర్గాల వారైతే తీవ్రవాదులకు ఆశ్రయం ఇచ్చారో, ఈ వస్తున్న పరిణామాలకు అనుగుణంగా పీపుల్స్ వార్‌లో కూడా సరియైన పరిణామాలు చోటు చేసుకోకపోవడంవల్ల, వస్తున్న పరిణామాలకు అనుగుణంగా పేద వర్గాలకు, దళిత, బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడే పద్ధతిలో వారు వ్యవహరించకపోవడంవల్ల, వీరు కూడా ఉద్యమాలకు దూరం అవుతూ వచ్చారు.  ఈనాడు ఉద్యమం, పీపుల్స్ వార్‌లో పరిణామాలు ఇప్పుడు సమాజంలో వస్తున్న పరిణామాలకు అనుగుణంగా లేకపోవడం వల్ల పీపుల్స్ వార్‌కు మేధావులు దూరం అయిపోయారు, పీపుల్స్ వార్‌కి ఆలోచననిచ్చే నాయకత్వం కొరవడింది.

పీపుల్స్‌వార్ ఒక దూరదృష్టి, ఆలోచన లేకుండా ముందుకు పోతోంది.  ఏ దళిత పల్లెలు, ఏ గిరిజన గూడాలు పీపుల్స్‌వార్ నాయకులకు, కార్యకర్తలకు ఆశ్రయం ఇచ్చారో, వారందరూ దానికి దూరంగా వుంటున్నారు.  వారు ఆశ్రయం ఇవ్వడానికి ఏ మాత్రం ముందుకు రావడం లేదు.  ఈ పరిస్థితులలో పీపుల్స్ వార్ ఈ పరిణామాలను అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేయడం లేదు.  అంతే కాకుండా ఈనాడు కమ్యూనిస్ట్ దేశాలుగా ప్రాచుర్యం పొందిన అనేక దేశాలలో కూడా అనేక రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్న సంఘటనలు మనం దేశ వ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా చూస్తూనే వున్నాము.  కమ్యూనిస్ట్ దేశమైన చైనాలో కూడా ఆర్థిక సంస్కరణలు ఎంతో వేగంగా వస్తున్నాయి, మనం చూస్తున్నాము.  ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని పీపుల్స్‌వార్ వారి సిద్ధాంతాలను పునర్ రచించకుండా ముందుకు వెళుతున్నారు కాబట్టి ఉద్యమం దెబ్బ తింటోంది, వారు కూడా దెబ్బ తింటున్నారు.

వారు కూడా ఈ పరిస్థితులను అర్థం చేసుకోవాలి.  రాజకీయాలలో వచ్చిన అనేక పరిణామాలను తీసుకుంటే, 1983లో తెలుగుదేశం పార్టీ ఏ విధంగా రాజకీయ చైతన్యం తీసుకొచ్చిందో, 1987లో  ఎస్.సి., ఎస్.టి.లకు ఏ విధంగా రాజకీయ రంగ ప్రవేశం చేయడానికి అవకాశం కల్పించిందో, ఈ రోజున వారు ఏ విధంగా రాజకీయాలలోకి వచ్చి వారి సమస్యలను పరిష్కరించుకోడానికి ఏ విధంగా రాజకీయంగా ప్రయత్నిస్తున్నారో, అన్నీ దృష్టిలో పెట్టుకోవాలి.  ఇవన్నీ దృష్టిలో పెట్టుకోకుండా, సామాన్య ప్రజలు, రిజర్వేషన్ల ద్వారా ప్రజా ప్రతినిధులుగా ముందుకు వచ్చిన వారిని సమర్థించడానికి బదులు వారు రాజకీయాలలోంచి తప్పుకునేందుకు వారు చేస్తున్న పనులు దోహదపడుతున్నాయి.

మహిళలలో సర్పంచ్‌లు, ఎం.పి.టి.సి.లుగా ఎన్నికైన వారు వారి ప్రాంతాలలో అనేక అభివృద్ధి, ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టడానికి లేకుండా వారు ఇబ్బందులు కల్పిస్తున్నారు.  వారు అభివృద్ధికి అడ్డంకిగా నిలబడడం వల్ల సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన వారు స్వతంత్రంగా రాజకీయాలలో ముందుకు పోలేకపోవడంవల్ల, దళిత జాతుల నుంచి, సామాన్య ప్రజల నుంచి ఈ ఉద్యమం దూరమవుతున్న పరిణామాన్ని వీరు అర్థం చేసుకోవలసిన అవసరం వుంది.  ఏ విధంగా అయితే హత్యలు

జరుగుతున్నాయో, ఎవరైతే వర్గ శత్రువుని లక్ష్యంగా పెట్టుకుని హత్యలు చేస్తున్నామని వారు చెబుతున్నారో, వారు 1969 లో వర్గ శత్రువు నిర్వచనం ఏ విధంగా వుంది, 2002లో వర్గ శత్రువు నిర్వచనం ఏ విధంగా వుంది అనేది ఆలోచించాలి. అసలు వర్గ శత్రువు ఎవరు, సమాజంలో వుండే ఏ ఆర్థిక వ్యవస్థ, ఏ సామాజిక వ్యవస్థ వారికి వర్గ శత్రువుగా వున్నారు, ఎందుకు ఈ హత్యలు చేస్తున్నారు అనేదానికి స్పష్టంగా సమాధానం చెప్పాలి.

రాజకీయ పక్షాలు ఏ విధంగా ప్రజలకు జవాబుదారీగా వున్నారో, ఉద్యమకారులు, తీవ్రవాద సంస్థలు కూడా ప్రజలకు అదే విధంగా జవాబుదారీగా వుండవలసిన అవసరం వుంది, ఆ విషయం మరచిపోతే ఎవరికీ మనుగడ వుండదు. అది పీపుల్స్ వార్ కావచ్చు, రాజకీయ వర్గాల వారు కావచ్చు, దీనిని గుర్తించవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. సామాన్య కుటుంబాలకు చెందిన వారిని హత్యలు చేయడంవల్ల, ఏ విధంగాను వారి ఉద్యమానికి సంబంధం లేని వారిని హత్య చేయడంవల్ల, వర్గ శత్రువు అని అందరినీ హత్య చేయడంవల్ల, వారి ఉద్యమం ఎటువైపు వెళుతోందో ఆలోచించుకుని, వారి సిద్ధాంతాలను పునర్‌రచించుకోవాలి.

ఈ రోజు మేధావులు, ఆలోచన చేసే నాయకత్వం పీపుల్స్ వార్‌కు దూరమైపోయింది కాబట్టి పీపుల్స్ వార్ ఏ విధంగా కార్యక్రమాలను చేస్తుందో అంతుపట్టని పరిస్థితులలో వున్నాము. ఇటువంటి పెద్ద సంఘటన జరిగిన తరువాత తప్పు జరిగింది, మా ఆలోచనలో తప్పు జరిగింది, మా లక్ష్యం తప్పింది అని ఏదో ఒక ప్రకటన ఇచ్చినంత మాత్రాన జరిగిన డామేజ్‌ని కంట్రోల్ చేయలేము. నిన్న చింతగూడెంలో చనిపోయిన వారు, తుపాకుల గూడెంలో సంత జరిగింది, అక్కడ వారి అటవీ ఉత్పత్తులను అమ్ముకుని, తిరిగి వారు బస్‌లో ప్రయాణం చేస్తున్న సంఘటనలో అనేక మంది గిరిజనులు చనిపోయారు. చిన్న చిన్న కుటుంబాలకు సంబంధించిన వారు చనిపోయారు. ఇది ఏ విధంగా వారి ఉద్యమానకి ఉపయోగిస్తుందో వారు ఆలోచించుకోవాలి. ఇప్పటికైనా పీపుల్స్ వార్ గ్రూప్ వారు మనం చేసే ఉద్యమం ఎటువైపు వెళుతోంది, తుపాకి గొట్టం ద్వారా స్వరాజ్యం సిద్ధిస్తుందనే సిద్ధాంతం ఈనాడు ఉన్న పరిస్థితులలో మనకు ఉపయోగపడుతుందా లేదా అనేది ఆలోచించుకోవలసిన అవసరం వుంది.
మ.12.00

( గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఇప్పటికైనా మీరు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడదలచుకొంటే, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజల్లోకి రండి. వారిని చైతన్యవంతులను చేయండి. ఆయుధం ద్వారానే ఇది సాధ్యమౌతుందన్న ఆలోచన ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. అది సరైంది కాదని, అర్థం చేసుకోవాలని, ఈ సందర్భంగా వారికి సవినయంగా మనవి చేస్తున్నాను.

ఏది ఏమైనప్పటికి, నిన్నటి సంఘటనను రాజకీయాలకు అతీతంగా అందరూ ఖండించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ప్రధానంగా ఇటువంటి సంఘటనలు వరంగల్ జిల్లాలోనే జరుగుతున్నాయి. ఇటువంటి కార్యక్రమాల ప్రభావం వల్ల, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలకు అందించాల్సిన సర్వీసెస్‌ని పూర్తిగా అందించలేకపోతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమైనప్పటికీ, ఆ అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు మారుమూల ప్రాంతాలకు వెళ్లడం లేదు. వరంగల్ జిల్లాలోనే ఇటువంటి ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయి. ఇటు తీవ్రవాదులు, అటు పోలీసుల మధ్య అప్పుడప్పుడు అమాయక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఈ సమస్య పరిష్కారం పట్ల మనందరం ఆలోచన చేయాలి. ఇప్పటికైనా పీపుల్స్‌వార్ తన పంథాను మార్చుకోవాలి. జనజీవన స్రవంతిలోకి వారు రావాలి. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి, ప్రజస్వామ్య పద్ధతిలో పోరాడినప్పుడే ప్రజల మద్దతు లభిస్తుంది. తుపాకీగొట్టం ద్వారా రాజ్యం వస్తుందనే నినాదంతో ఇంకా ముందుకు వెళితే మీరు నష్టపోవడమే కాకుండా సమాజానికి నష్టం చేసిన వారౌతారని తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా ఎవరైతే చనిపోయారో వారికి, క్షతగాత్రులకు ముఖ్యమంత్రి గారు ఒక ప్యాకేజీని ప్రకటించారు. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు, ఇంద్రసేనారెడ్డి గారు చెప్పిన విషయాన్ని నేనూ బలపరుస్తున్నాను. ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ, క్షతగాత్రులకు ముఖ్యమంత్రి గారు ప్రకటించిన రూ.50వేల సహాయం కాకుండా, ఏదైతే

మెడికల్ ఎక్స్‌పెండీచర్ ఔతుందో దాన్ని టోటల్‌గా భరిస్తే బాగుంటుందని చెప్పారు. దానితో నేనూ ఏకీభవిస్తున్నాను. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానానికి ఇంకా కొంత మేర యాడ్ చేయాలని చెప్పారు. మన అప్పీల్ కూడా దాంట్లో ఉండాలని చెప్పారు. అది సరైన సూచన గా నేను భావిస్తున్నాను. దాన్ని కండోలెన్స్ మోషన్‌లో ఇన్‌క్లూడ్ చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి.జనార్ధన్ (చిన్నూరు):- అధ్యక్షా, తెలంగాణా జిల్లా వరంగల్‌లో జరిగిన నక్స్‌లైట్స్ బస్సు పేల్చివేతలో 20 మంది పైచిలుకు దళితులు చనిపోయారు. చనిపోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఆ కుటుంబాలను ఆదుకోడానికి ఒక ప్యాకేజీని ప్రకటించినందుకు నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో 1967-69 సంవత్సరాల్లో, భూమికోసం, భుక్తి కోసం, తెలంగాణాలో వెట్టి చాకిరి నిర్మూలన కోసం ఈ ఉద్యమాన్ని చేపట్టడం జరిగింది. అంతకు ముందు బీహార్ రాష్ట్రంలో కానీ, ఇతర రాష్ట్రాల్లో కానీ ఈ నక్సలిజంని వారు ప్రారంభించి మన రాష్ట్రంలో వారు పునాది వేసుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసుకొంటూ, ప్రజాస్వామ్యం అంటే మేము చెప్పిందే వేదం అనే విధంగా వారు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యం వస్తుందని వారు మాట్లాడి ప్రజలను సమీకరణ చేసుకొని ముందుకు సాగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈనాడు నక్సలిజం శ్రీకాకుళం జిల్లా మొదలుకొని రాష్ట్ర ం మొత్తం పాకింది. ఎక్కడ చూసినా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆస్థులు, బస్సులను మరియు అనేక సంస్థల కార్యాలయాలు వారి దాడిలో మాడి మసి అవుతున్నాయి. ఇదీ కాకుండా ప్రజలతో ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు ప్రజాసేవ చేయాలంటే, మారుమూల ప్రాంతాలకు వెళ్లాలంటే భయపడుతున్నారు. వారి వారి కుటుంబాల వారు కూడా భయపడుతున్నారు. ఈ వ్యవస్థ ఎందుకు వచ్చిందని ఆలోచించినప్పుడు 1964,68కి ముందు గిరిజన, బలహీన వర్గాల ప్రాంతాల్లో, వెట్టిచాకిరి అనేది ఉండేది. భూమిపై హక్కు కొంత మంది కబంద హస్తాల్లో ఉండడం వల్ల, బీద వారు వెట్టిచాకిరి చేస్తూ, కాలం గడిపిన సందర్భంలో ఈ భూమిపై హక్కు పొందాలనే నినాదం తీసుకు వచ్చి ముందుకు సాగారు. కొంత మంది దళిత కుటుంబాల వారు ఆకర్షితులై, ఆనాడు పెత్తందార్లు సాగిస్తున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా నక్స్‌లైట్స్ పోరాటం చేసిన సందర్భాలు ఉన్నాయి. చాలా మంది ఇంజనీర్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, గ్రాడ్యుయేట్లు, యూనివర్శిటీ నుండి బయటకు వచ్చి ర్యాడికల్స్ స్టూడెంట్స్ యూనియన్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసుకొని ఉద్యమంలో చేరి ప్రజలకు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కానీ, 1981వ సంవత్సరంలో స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు తెలుగుదేశం పార్టీ పెట్టిని తరువాత, చాలా మంది యువకులు తెలుగుదేశం పార్టీలో చేరి, ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరిగింది. ఆనాటి నుండి తెలంణాలో చైతన్యం వచ్చింది. వెట్టి చాకిరి నిర్మూలన జరిగింది. భూ పోరాటాలు తగ్గాయి. భూమిపై దళితులకు హక్కు వచ్చింది. 1983వ సంవత్సరం తరువాత ప్రజా ఉద్యమాలను ప్రభుత్వం దృ ష్టికి తీసుకురావడం జరిగింది. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో పనిచేసిన సందర్భంలో సమస్యల పరిష్కారం జరిగాయి. సమస్యలు పరిష్కారమైనా, ఇంకా నక్సలైట్స్ వారి ఉనికి కోసం అనేక పోరాటాలు చేస్తున్నారు. వారి ఉద్దేశ్యం ఏమంటే, ఆనాడు ప్రజాప్రతినిధులుగానీ, ప్రభుత్వాధికారులు కానీ, వారి చెప్పుచేతల్లో ఉండాలనే విధంగా ఆలోచించి, మేము ఏ పని చెపితే అది చేస్తేనే మీరు బ్రతుకుతారు, లేకపోతే చంపేస్తామని చెప్పిన సందర్భాలు కోకొల్లలు ఉన్నాయి.

అదిలాబాద్ జిల్లాలోని, నా నియోజకవర్గం చెన్నూరులో ఇటువంటి సంఘటనలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన తెలుగుదేశం, కాంగ్రెస్ తదితర రాజకీయ పార్టీల వారు దాదాపు పది మంది చనిపోవడం జరిగింది. పెద్ద పెద్ద వాళ్లనే మేము చాలా మందిని చంపాము, మీరు మాకో లెఖ్ఖా అని ప్రజలను భయపెట్టి, ప్రజలను సమీకరించుకొని ఉద్యమాలు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. గిరిజనులను సమీకరించుకొని దోపిడీలు చేసిన సందర్భాలు కూడా అనేకం ఉన్నాయి. దోపిడీలు చేసిన తరువాత పోలీసులు కేసులుపెడితే, ప్రభుత్వం మీ పైన దోపిడీ కేసులు పెట్టిందని, ప్రజలను రెచ్చగొట్టి అనేక అకృత్యాలు చేసిన

సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఇవన్నీ తగ్గాలంటే ప్రభుత్వం చేపడుతున్న చర్యలను రాజకీయ పార్టీలన్నీ బలపరచాల్సిన అవసరం ఉంది. ఈనాడు ఈ సభలో కొన్ని రాజకీయ పార్టీల వారు ఒక విధంగా మాట్లాడి, బయటకు వెళ్లి నేరుగా వారికి చందాలు ఇచ్చి, డబ్బులిచ్చి ఎన్నికల్లో మా పార్టీకి ఓటు వేయించి గెలిపిస్తే ఇంకా ఎదో సహాయం చేస్తామని వారితో మాట్లాడుతున్న సందర్భాలు అనేకం జరుగుతున్నాయి. అటువంటి సందర్భంలో ప్రజలకు మనపై విశ్వాసంపోతోంది. ప్రాణ భయంతో అసెంబ్లీలో ఒకటి చెప్పి, బయటకు వెళ్లి మేము ప్రాణ భయంతొ మాట్లాడామే తప్ప మరొకటి ఎమీ లేదని చెప్పుకోవడం జరుగుతోంది.
మ. 12.10

ఈనాడు ప్రభుత్వం ఒక విషయం ఆలోచించాలి. నక్సల్స్ భోజనం పెట్టిన వారిని , మంచి నీళ్లు ఇచ్చిన వారిని కూడా ఇబ్బందుల పాలు జేస్తున్నారు. తుపాకులు ధరించిన వారిపైన , ప్రేలుడు పదార్థాలను సప్లై చేసిన వారిపైన వాళ్లతో లాలూచీ పడి కొంత మంది వారిపై ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. కంట్రాక్టర్స్, ఫారెస్ట్ ఆఫీసర్స్‌గానీ, పని చేసే వాళ్లుగాని, స్మగ్లర్స్ గానీ, కంట్రాక్టర్స్ గానీ అనేక మంది వాళ్లకు డబ్బులు ఇచ్చి తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఆస్తులు పెంచుకుంటూ పోతున్నారు. ప్రభుత్వానికి వీరు సహకరించడం లేదని తెలియజేస్తున్నాను.

కొంతమంది ఈ రోజు నేరుగా సినిమాలు చూసి నేర్చుకుంటున్నారు. ఆ సినిమాలో ఒక వ్యవస్థను విలన్‌గా పెట్టి , నక్సలిజాన్ని వాళ్లు ఈ దేశానికి, రాష్ట్రానికి, గ్రామానికి సేవ చేసినట్లుగా చూపి, పబ్లిసిటీని పెంచి వాళ్లు ఆర్థికంగా బాగుపడి ముందుకు సాగుతున్నారు. ఇలాంటి సందర్భాలు అన్నీ కూడా తగ్గవలసిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా పౌర హక్కుల గురించి మనం ఆలోచన చేస్తే కొన్ని వేదికలలోకి వెళ్లి వారు చెప్పారు. నక్సల్స్ సమస్యగా తయారయ్యారు. సహకరిస్తున్నామని కొందరంటున్నారు. ఈ సమస్య పరిష్కారం చేయాలని , దీనికి అందరూ బాధ్యులని అన్నారు. కానీ ప్రజా ప్రతినిధులు చనిపోతే ఇక్కడ ఒక పౌర హక్కుల సంఘ నాయకుడుగా పోయి చూసి మాట్లాడి స్పందించిన పాపాన పోలేదు. కానీ అదే ఒక నక్సలైట్ చనిపోతే దాని పైన గగ్గోలు పెడుతూ, ఈ నాడు ప్రభుత్వం ఈ విధంగా అందరినీ చంపేస్తోందని, మానవ హక్కులకు భంగం కలిగిస్తున్నదన్న సందర్భాలు చాలా ఉన్నాయి.

అధ్యక్షా, మీ ద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. దీని పైన మీ స్పందన ఏమిటి? దళిత కుటుంబాలకు చెందిన చాలా మంది ఈ రోజు చనిపోవడం జరిగింది. చాలా మంది చనిపోయిన వారి కుటుంబాల వారు వారికి ఆర్థిక స్థోమత లేక ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. అలాంటి వారికి పౌర హక్కుల సంఘాలు ఇచ్చే సందేశం ఏమిటని సభాముఖంగా నేను అడుగుతున్నాను.

కాబట్టి సమాజంలో అందరికీ హక్కులు ఉన్నాయి. అందరూ జీవించాలి. పౌర హక్కులపై సంఘాలు చెబుతున్న వాటిపై స్పందించి ఈ ఉద్యమాన్ని ఇప్పటికైనా ఆపాలి. నక్సల్స్‌కు మీరు కూడా చెప్పాలి. ఈ నాడు తుపాకి గొట్టం తీసుకుని , తూటాలు తీసుకుని ఈ రాష్ట్రమే కాకుండా , ఇతర రాష్ట్రాలతో కూడా మేము సంఘాలు తయారు చేసుకున్నామని చాలా పత్రికలలో నక్సలైట్స్ మాట్లాడుతున్నారు. మహారాష్ట్ర, అస్సాం, కాశ్మీరు, అదే విధంగా శ్రీలంక గాని, అటుపోతే నేపాల్‌లోని మావోయిస్ట్ తీవ్రవాదులతో కూడా లింక్ పెట్టుకుని ఈ రోజు ఆంధ్రప్రదేశ్ పోలీసు వ్యవస్థలో లేని అత్యధిక ఆయుధాలు తీసుకుని వస్తాం , ఇక్కడ లేని అధికమైన సాంకేతిక పరిజ్ఞానం తీసుకుని ముందుకు పోతామని, అవసరం అయితే మేము సృష్టిస్తామని వాళ్లు మాట్లాడే విధానం చూస్తే ప్రతిఒక్కరూ భయపడే విధంగా ఉంది. అందరికీ ప్రాణ భయం కూడా కలుగుతోంది. ప్రాణం అంటే అందరికీ భయం ఏర్పడింది. బ్రతకాలనే ఆశ అందరికీ ఉంటుంది. కానీ ఈ వ్యవస్థను మార్చవలసిన పని శాసన సభ్యులయిన మన అందరిపైన ఉంది. కాబట్టి నేను అందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఎన్నికలలో ప్రజలకు చాలా స్పష్టమైన హామీలు ఇచ్చాము. అందువలన ప్రజలను కాపాడవలసిన బాధ్యత మన మీద ఉంది. ఎవరి నియోజక వర్గంలో ఈ సంఘన జరిగింది,

ఏ ప్రజా ప్రతినిధి చనిపోవడం అన్న విషయం కాకుండా, అసలు ఈ సమస్యను ఏ విధంగా మనం దీనిని కంట్రోలు చేయాలి, అసలు దీనికి మూల కారణం ఏమిటనే ఆలోచనతో మనం వ్యవహరించాలి. అందుకు ప్రయత్నం చేయాలి. అందువల్ల అందరం ఒకే మాటపై వుండాలి. ముఖ్యమంత్రి గారికి అండగా ఉంటూ ముందుకు పోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.
సృష్టిస్తామని వాళ్లు మాట్లాడే విధానం చూస్తే ప్రతిఒక్కరూ భయపడే విధంగా ఉంది. అందరికీ ప్రాణ భయం కూడా కలుగుతోంది. ప్రాణం అంటే అందరికీ భయం ఏర్పడింది. బ్రతకాలనే ఆశ అందరికీ ఉంటుంది. కానీ ఈ వ్యవస్థను మార్చవలసిన పని శాసన సభ్యులయిన మన అందరిపైన ఉంది. కాబట్టి నేను అందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఎన్నికలలో ప్రజలకు చాలా స్పష్టమైన హామీలు ఇచ్చాము. అందువలన ప్రజలను కాపాడవలసిన బాధ్యత మన మీద ఉంది. ఎవరి నియోజక వర్గంలో ఈ సంఘన జరిగింది, ఏ ప్రజా ప్రతినిధి చనిపోవడం అన్న విషయం కాకుండా, అసలు ఈ సమస్యను ఏ విధంగా మనం దీనిని కంట్రోలు చేయాలి, అసలు దీనికి మూల కారణం ఏమిటనే ఆలోచనతో మనం వ్యవహరించాలి. అందుకు ప్రయత్నం చేయాలి. అందువల్ల అందరం ఒకే మాటపై వుండాలి. ముఖ్యమంత్రి గారికి అండగా ఉంటూ ముందుకు పోవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

తెలంగాణాలో ఉన్న శాసన సభ్యులందరకూ కూడా ఈ రోజు రాత్రులు నిద్రపోయేందుకు కూడా వీలు లేని పరిస్థితులు ఉన్నాయి. అందరూ ప్రాణ భయంతో ఉంటున్నారు. మేమే కాకుండా మా కుటుంబ సభ్యులు, పెద్దలు, మా ఫాలోయర్స్, జెడ్‌పి టిసిలు, ఎమ్‌పి టిసిలు, మండల ప్రెసిడెంట్స్, సర్పంచ్‌లు ఎవరూ కూడా ఇళ్లలో పడుకుని నిద్రపోగలిగే పరిస్థితులు ఇప్పుడు లేవు. చాలా మందికి నేడు ప్రభుత్వం గన్‌మెన్‌లను ఇవ్వడం జరిగింది. అలా వారిని ఇవ్వడంలో ఎస్‌సి, ఎస్‌టిలు చాలా మంది ఎమ్‌పిటిసి, జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, మండల ప్రజా అధ్యక్షులు , ఛైర్మన్స్‌గా ఎన్నుకోబడిన వారు ఆర్థికంగా లేక ఈ గన్‌మెన్‌లను తీసుకుని ఒక స్కూటర్‌పై తిరిగే వీలు లేని పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయి. అలాంటి వారిని కాపాడవలసిన అవసరం , రక్షించవలసిన బాధ్యత మన మీద లేదా అని నేను అడుగుతున్నాను. రాజకీయ లబ్ధి కోసం , ద్వంద్వ ప్రమాణాలను ఆలోచించుకుని అసెంబ్లీలో ఒక విధంగా మాట్లాడి, బైటకు పోయి మరో విధంగా మాట్లాడడం మంచిది కాదు. అలాంటి వారికి చందాలు , వెపన్స్ ఇచ్చి అన్ని విధాలుగా సహకరిస్తూ ముందుకు పోవడం ఏ విధంగా అయినా మాకు పదవులు వుంటే చాలని ఆలోచించడం, మాట్లాడటం మంచిది కాదు.

ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించుకుని ఈ నక్సలైట్స్‌ను ఎదుర్కొనడానికి సంసిద్ధం కావాలని తెలియజేస్తున్నాను. మేము అనుదినం చాలా బాధతో ప్రజలలో తిరగలేని పరిస్థితులలో ప్రజా సేవ చేయలేని పరిస్థితులలో ముందుకు సాగుతున్నాము.

ఇప్పటికి నాపైన దాదాపు పది, పదిహేను సార్లు ఎటాక్ చేయడం జరిగింది. నాకు 12 మంది గన్‌మెన్ ఉన్నారు. నా వెంట ఉన్న వారిలో దాదాపు 7 లేక 8 మందిని ఇప్పటికే చంపివేశారు. అయినప్పటికి కూడా మేము ముందుకు పోయి ప్రజా సేవ చేస్తున్నాము. ఈ నాడు నక్సలైట్స్‌ను తుడిచి పెట్టకపోతే చాలా కష్టం . చాలా మంది నక్సల్స్‌కు పాముకు పాలు పోస్తే అవి కాటేసినట్లుగా వారికి సహకరించడం మంచిది కాదని, అలా ఎవరూ చేయకూడదని సభాముఖంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ నాడు సింగరేణి కాలరీస్ సంస్థలోగాని, ఆర్‌టిసిలో గానీ ఈ పీపుల్స్ వార్ అనుబంధ కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఆ సంస్థలు సింగరేణి కార్మిక సమాఖ్యలు అని, ఆర్‌టిసిలో కూడా యూనియన్స్‌ను ఏర్పాటు చేసుకొని వాటిని బలహీన పరచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒక వైపు ప్రభుత్వాన్ని బలహీన పరచి, ప్రభుత్వాన్ని దెబ్బకొట్టి, మరొక వైపు ప్రభుత్వ సంస్థలను బలహీనపరచి ఏ విధంగా కార్మికులలో అశాంతి రేపాలా, ప్రభుత్వం పై తిరుగుబాటు ఏ విధంగా చేయాలా అన్న ఉద్దేశ్యంతో వాళ్లు ముందుకు పోతున్నారు. సింగరేణి సంస్థల్లో కూడా యూనియన్‌లలో ఎన్నికలు జరిగాయి. ఆ యూనియన్

నాయకులకు కూడా ఈ రోజు రక్షణ లేని పరిస్థితులు ఉన్నాయి. సింగరేణి సంస్థల నుంచి ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు, జెడ్‌పిటిసి, ఎమ్‌పిటిసి, సర్పంచ్ తదితరుల అందరికీ రక్షణ కావాలని ప్రభుత్వ అధికారులు సింగరేణి ఆఫీసర్స్‌కు రాసినా, అక్కడ వారు వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం లేదు. కాబట్టి సభ ద్వారా సింగరేణి కార్మికుల నుంచి ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించవలసిందిగా, యూనియన్ నాయకులకు మీరు రక్షణ కల్పించవలసిందిగా సభా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే సింగరేణి కార్మికుల నుంచి ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించవలసిందిగా యూనియన్ నాయకులకు మీరు రక్షణ కల్పించవలసిందిగా సభా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా సింగరేణికి సంబంధించిన కార్మికుల నాయకులు చనిపోయిన వారికి ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారం అందడం లేదు. చాలా మంది కార్మికులను సికాస లను చంపడం జరుగుతోంది. ఈ పీపుల్స్ వార్ అనుబంధ సంస్థ ఇది. ఈ సంస్థ వాళ్లను చంపుతూ ఉంటే ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం వారి కుటుంబాల వారికి అందడం లేదు. కాబట్టి వారికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ.దయాకర్ రావు :- అధ్యక్షా, చింతల గూడెం వద్ద జరిగిన నక్సలైట్స్ పేల్చివేసిన సంఘటనను గురించి ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, చనిపోయిన వారి కుటుంబాలకు నేను సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. చాలా మంది ఈ విషయాలను సభా దృష్టికి తేవడం జరిగింది. వాస్తవంగా ఈ రోజు ప్రకాశ రెడ్డి గారు, శ్రీ హరి గారు మాట్లాడినపుడు ఉన్న విషయాలలో కొన్ని విషయాలను మరొకసారి నేను సభ దృష్టికి తీసుకు రావాలనుకుంటున్నాను. గత 30 సంవత్సరాల క్రితం ఈ నక్సలైట్స్ ఉద్యమం ఎలా ఉందో, ఇప్పుడు ఈ ఉద్యమం ఎలా ఉందో ఒకసారి మనం చూడాలి. ఎందుకంటే ఆ ప్రాంతం నుంచి నేను శాసన సభ్యునిగాఎన్నికయ్యాను. మా ఆస్తులుగానీ , మా కుటుంబ సభ్యులు గానీ, మమ్మల్ని నమ్ముకుని ఉన్న మా ఫాలోయర్స్ అందరూ ఎన్నో ఇబ్బందులతో రాజకీయం చేస్తున్నాము. గతంలో సిద్ధాంతాల మీద పోరాటం చేయడం జరిగింది. దానిని ఆరోజు చాలా మంది హర్షించడం జరిగింది. ఎందుకంటే గ్రామాలలో భూస్వాముల మీద పోరాటం, పీడించే వ్యక్తులపై పోరాటం గానీ , రౌడీయిజం చేసే వారిపై ఆరోజు నక్సల్స్ కన్ను పడి బలి చేసిన సంఘటనలు జరిగేవి. ఇవి అందరికీ తెలిసిన విషయాలే. ఎక్కడైనా ప్రభుత్వ పరంగా ఒక్క పోరాటమూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం తీసుకు రావడం ఉండేది కాదు.

మ.12.20

భూమిలేని పేద వాళ్లకు భూమి ఇవ్వాలని, గ్రామంలో రోడ్లు లేకపోతే రోడ్లు కావాలని, స్కూల్ లేకపోతే స్కూల్ కావాలని, ఆస్పటల్ లేకపోతే ఆస్పటల్ కావాలని పేద ప్రజల పక్షాన ఉండి నక్సలైట్లు పోరాటం చేయడం జరిగింది. అప్పటి పోరాటానికి ఇప్పటి పోరాటానికి కూడా మనం తేడా గమనించవలసిందిగా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటి పోరాటం వాస్తవంగా మనందరం కూడా ఒకసారి ఆలోచించాలి. ప్రజల మధ్యన ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే వాళ్లనే బలి తీసుకోవడం, ప్రభుత్వం ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తావుంటే వాటిని అపుచేయడం, గుమ్మడి నరసయ్యగారు మంచి ఉదాహరణ చెప్పడం జరిగింది. ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ఏ రూపకంగా అడ్డుకోవాలనేది వారు అలోచించడం కూడా మనం ఒకసారి ఆలోచించాలి. గిరిజనలు, కోయలు నివశించే ప్రాంతాలలో వాళ్లకి రోడ్డు వేడానికి బ్రిడ్జిస్ కట్టడానికి, స్కూల్ బిల్డింగ్స్, వైద్య విషయాలలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటే దానిని ఆపుచేయలనే ధ్యేయంగా పెట్టుకున్నారు, దానిని మనందరం ఒకసారి ఆలోచించాలి. మేడారం జాతరకు ముఖ్యమంత్రిగారు గిరిజన ప్రాంతాలకు, కోయలు నివశించే ప్రాంతాలకు దారి ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో బ్రిడ్జి మంజూరు చేస్తే నక్సలైట్లు బ్రిడ్జిని ఆపుచేయడానికి ప్రయత్నం చేస్తే గిరిజనులు అందరు ధైర్యంగా నిలబడి బ్రిడ్జిని కట్టుకొన్న సంఘటన మనం

ఒకసారి గుర్తుంచుకోవాలి. తుపాకులగూడెం వెళ్లడానికి రోడ్డు లేకపోతే ముఖ్యమంత్రి ఆదేశానుసారం కలెక్టరు గారు మంజూరు చేస్తే అక్కడ కూడా రోడ్డు ఆపేందుకు ప్రయత్నం చేస్తే కలెక్టరుగారు ప్రజలతోటి రోడ్డు వేసిన విషయాన్ని మనం ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఇవాళ బస్సును నక్సలైట్లు అక్కడే పేల్చివేశారు. అప్పటి నక్సలైట్సుకి ఇప్పటి నక్సలైట్సికి తేడా చూడవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అప్పటి నక్సలైట్లు సిద్దాంతం మీద మేధావి వర్గంమీద పోరాటం చేస్తే దానికి వ్యతిరేకంగా పోరాటం చేయడం, పనులు ఆపే ప్రయత్నం చేయడం, పేద ప్రజల లోపల చొచ్చుకొనిపోయిన, పేదల మధ్య ఉండి పనిచేసే నాయకులను చంపడం ఎంతవరకు సమంజసం అనేది మనం ఒకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అమాయక ప్రజలు ఈ రోజు ఎంతమంది బలి అవుతున్నారో అనేది మనం ఒకసారి ఆలోచించాలి. 30 సంవత్సరాల క్రితం నక్సలైట్లు ఉద్యమంలో చంపిన వాళ్లను ఒకసారి చూస్తే గ్రామాల్లో పెంత్తందారి పనిచేసే వాళ్లను రౌడియిజం, గుండాయిజం చేసే వాళ్లను చంపేది. ఈ మధ్యన చంపిన వాళ్లను దృష్టిలో పెట్టుకుంటే కాంగ్రేస్ నాయకులు శ్రీపాదరావు, హయగ్రీవాచారి, రాగ్యానాయక్, తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్లు పురుషోత్తమరావు, ఎంఎల్ఎ, మాధవరెడ్డిగారు,బి.జెపి.లో డా. సుందరయ్యగారు, సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన మంచి వ్యక్తులను చంపడం, మనందరం కూడా ఒకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఒకసారి ఆలోచిస్తే మంచి వ్యక్తులు అందరు బలై, చెడు వ్యక్తులకు ఇవాళ సపోర్టు చేసే నక్సల్సును ఏ రూపకంగా ఖండించాలనో మనం ఒకసారి ఆలోచించాలి. పోలీస్ ఆఫీసర్సును, అవినీతికి దూరంగా ఉన్న ఆఫీసర్సును, ఒక క్రమశిక్షణతో పనిచేసే ఆఫీసర్సును నక్సలైట్లు చంపుతున్నారు. మా వరంగల్ జిల్లాలో 8 మంది మండల అధ్యక్షులు తెలుగుదేశం పార్టీకి చెందిన వారు చనిపోయారు. వెంకటాపురం మండలాధ్యక్షులు మధుకరరెడ్డి, బచ్చనపేట మండలాదుక్షులు అంజయ్యగారు, హనుమకొండ మండల పార్టీ అధ్యక్షులు యాదగిరిగారు, ధర్మసాగరం మండల పార్టీ అధ్యక్షులు రాములుగారు, హనుమకొండ టౌన్ అధ్యక్షులు శ్రీనివాసయాదవ్‌గారు, దేవదాసుగారు, ఎం .పి.పి.లు లేడి రాములు, సురేందర్‌రెడ్డి, ఎక్స్ జడ్‌పి చైర్మన్ ఆదినారాయణ, మంచి, మంచి నాయకులను మా వరంగల్ జిల్లాలో నక్సల్సు చంపడం జరిగింది. జనార్ధన్‌గారు చాలా స్పష్టంగాచెప్పారు. ఇవాళ ప్రజల మధ్యన ఉన్న మా ఫాలోయర్సును ఎప్పుడు చంపుతారో తెలియదు, ఎప్పుడు కూడా తప్పించుకొని తిరగడం జరుగుతున్నది. మా రాత ఎప్పుడు , ఏదో తెలియదు. ఇక్కడ ఉన్న బసవరాజు సారయ్యగారికి, గోవర్దన్ గారికి, మా జిల్లాపరిషత్తు చైర్మన్ బసవారెడ్డిగారికి నక్సలైట్లు తుపాకి గుళ్లు వాళ్ల వంటి లోపల ఉన్నాయి. ఎంత జాగ్రత్త వహించినా కూడా ఏదోరోజు బలి అయ్యేవరకు వాళ్లు ప్రయత్నం చేయడం జరుగుతోంది. అన్నీ రాజకీయ పార్టీలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నక్సలైట్లు రాజకీయ పార్టీల ముసుగులో ఒక పార్టీ అని నేను అనదల్చుకోలేదు. తెలుగుదేశం, కాంగ్రేస్, బిజెపి, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఐ (ఎం) పార్టీలలో ఉండవచ్చు, ఆ నక్సలైట్లు పార్టీల ముసుగు వేసుకొని మన పార్టీల ద్వారా నక్సల్సుకు తుపాకుల సప్లయి చేయడం, డబ్బు సప్లయి చేయడం జరుగుతున్నాయి. రాజకీయ పార్టీలు జాగ్రత్తగా వుండవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పోలీసు వాళ్లు పట్టుకొనిపోతే మా పార్టీ కార్యకర్త అని మనం వాళ్లను సపోర్టు చేయవలసి వస్తున్నది. సంబంధించిన వ్యక్తులను మన పార్టీలో ఉన్నప్పుడు ప్రక్కకు పెట్టవలసిన బాధ్యత అన్నీ రాజకీయ పార్టీలకు ఉన్నది అని తెలియచేస్తున్నాను. ప్రతి ఒక్కరు ఖండించవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కొంతమంది కొమ్ము కాస్తే దగ్గరకు తీస్తే ఇంతకు ముందు జనార్ధన్‌గారు చెప్పినట్టు పాముకు పాలుపోసినట్లే అన్నారు, ఎదో రోజు మనకు కాటు వేయక తప్పదు. దయచేసి అన్ని పార్టీలు వారు కూడా వారిని దూరం పెట్టవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు వారి కుటుంబాలకు ఆత్మ చేకురేలా అన్నీ చర్యలు తీసుకుంటున్నారు. వాళ్ల కుటుంబాల మీద ఆధారపడే వాళ్లకు అనుకున్న రీతిలోకన్నా ఎక్కువ సహాయ చేస్తున్నారు. ఈ రోజు చనిపోయిన వాళ్లు చాలా మంది పేద వాళ్లు ఇంతకుముందు శ్రీహరిగారు చెప్పినట్టు అంగడికిపోయి వస్తూవుంటే ఈసంఘటన జరిగింది. గిరిజనులలో కోయ జాతికి చెందిన వాళ్లు కూడా చాలా మంది ఉన్నారు.

మ.12.30

మైనారిటీలు కూడా 5, 6 గురు ఉన్నారు. చాలా పేదవారు ఉన్నారు. వీరందరికీ గతంలో రూ.1.50 లక్షలు ఇస్తే ఇప్పుడు రూ.3 లక్షలకు పెంచటమే కాకుండా ఆ కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పిస్తామనే నిర్ణయం తీసుకున్నందుకు మా జిల్లా పక్షాన

కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఈనాడు అక్కడి ఎమ్.జి.ఎమ్.లో చికిత్స పొందేవారు సుమారు 9మంది ఉన్నారు. రమేష్, బుచ్చయ్యగారు, నరేష్‌గారు, ఉస్మాన్‌గారు, వేములవాడ రమేష్, గట్ల నాగేశ్వరరావు, సానుల శ్రీహరి, వరిగట్ల బుచ్చయ్య మొదలైన వారందరికీ అక్కడి చికిత్స సదుపాయాలు సరిగా ఉండటంలేదు. డాక్టర్స్ కూడా అనుకున్న రీతిలో దొరకటంలేదు. దయచేసి వారిని హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్‌కు తరలించి వారందరి ప్రాణాలు కాపాడాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. మొన్న ఎమ్.పి.పి. లక్ష్మణ్‌నాయక్‌గారిపై ఎటాక్ చేస్తే ఆయన మిస్ అయి నగేష్ అనే ఒక టీచర్ నక్సలైట్స్ తూటాలకు గురికావటం జరిగింది. వారు చనిపోకుండా కొన ఊపిరితో బ్రతికి ఉంటే గౌరవ ముఖ్యమంత్రిగారు ఆ టీచర్‌ను హెలికాప్టర్‌లో వరంగల్‌కు తెప్పించి అపోలో హాస్పటల్‌లో చేర్పించి మూడు, నాలుగు లక్షలు ఖర్చుపెట్టి వారి ప్రాణాలు నిలబెట్టటం జరిగింది. వరంగల్‌లో ప్రజలు, టీచర్లందరూ మెదడు బయటకు వచ్చింది కాబట్టి నగేష్ ప్రాణాలు పోయినట్లేనని అనుకున్నారు. అటువంటివారి ప్రాణాలు మీరు కాపాడారు. అదేవిధంగా వీరిని కూడా నిమ్స్ హాస్పటల్‌కు తరలించి వారి ప్రాణాలు కాపాడాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. రాము, కృష్ణ , కాజా, సారధి, శివలింగ ప్రసాద్, సమ్మయ్య, మదనయ్య, శంషుద్దీన్‌లు ఏటూరునాగారంలోని హాస్పటల్‌లో ఉన్నారు. వారికి కూడా వైద్య చికిత్స జరిపించటానికి చర్యలు తీసుకున్నారు. వారిని వరంగల్‌కు తరలించేవిధం గా తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. చనిపోయినవారు హబీబు, రెహమాబి, ఓలంబి, రుక్మి, తుమ్మిశెట్టి సమ్మయ్య, యశోద, రవి, రవీందర్, ప్రభాకరరెడ్డి, ఆర్.టి.సి. డ్రైవర్ 9 మందిని గుర్తించారు. ఇప్పటికీ చనిపోయినా గుర్తించనివారు ఇంకా నలుగురు ఉన్నారు. ఆ నలుగురు కూడా కోయవారేనని, పేద కుటుంబాలకు సంబంధించినవారేనని తెలుస్తోంది. ఆ కుటుంబాలను అన్ని విధాలా ఆదుకున్నందుకు మా జిల్లా పక్షాన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ఈనాడు చాలామంది ఎమ్.ఎల్.ఎ., ఎమ్.ఎల్.ఎ. ఫాలోయర్స్ నక్సల్స్ భయంవల్ల గ్రామాలు వదిలిపెట్టి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో, పోలీసుల అధీనంలో ఉంటున్నారు. వారికి ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి, ఎన్నో కష్టాలు ఉన్నాయి. వారికి గన్‌మెన్స్ ఇస్తున్నారు. గన్‌మెన్స్‌కు భోజనం పెట్టాలన్నా, వారిని ఎక్కడకైనా తీసుకెళ్లాలన్నా చాలా ఇబ్బందులుపడుతున్నారు. అటువంటివారిని మీరు ఏదో ఒకరకంగా ఆదుకోవాలని కోరుతున్నాను. ఈనాడు వారు ప్రజల మధ్య ఉంటున్నారు, ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారు. వారు వరంగల్ జిల్లా వదిలిపెట్టి హైదరాబాద్‌లో ఉండే పరిస్థితి లేదు. శ్రీమంతులు, ధనవంతులు ఆ గ్రామాలనుండి వచ్చి హైదరాబాద్‌లో ఉండటానికి అవకాశం ఉంటుందిగాని పేదవారికి ఇక్కడ ఉండే అవకాశమే లేదు. ప్రజల మధ్య ఉండే అటువంటివారికి సరైన జీవనం ఎట్లా కల్పించాలనేది కూడా ఆలోచించి వారిని ఏదో రకంగా ఆదుకోవాలని హోంమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ సందర్భంగా పౌరహక్కులవారికి కూడా ఒక విజ్ఞప్తి చేయదలచాను. ప్రజాప్రతినిధులు, అమాయకులు చనిపోయినప్పుడు కూడా మీ స్పందనను తెలియచేయాలి. మీరు వాటిగురించి కూడా ఆలోచన చేయాలి. అటువంటి సంఘటనలపై మీ ఖండన తెలపాలి. నక్సలైట్స్ చర్యలను గట్టిగా ఖండించవలసిన బాధ్యత ఈనాడు పౌరహక్కుల వారిపై ఉన్నది. మా జిల్లాలో ఈనాడు ఆగం అయ్యే పరిస్థితిలో ఉన్నాము.

ఈనాడు ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో, కోయ ప్రాంతాల్లో ఎన్నో డెవలప్‌మెంట్ ల్ యాక్టివిటీస్ చేస్తున్నది. ఈనాడు అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు, అమాయకులు అక్కడ ఉండేందుకు వారి పొజిషన్‌కు తగ్గట్లుగా ఆర్థికంగా ఇబ్బందిలేకుండా జీవిస్తూ ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు ఒక మార్గం ఆలోచించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తిచేస్తున్నాను. ఇప్పటికైనా మనసు మార్చుకోమని నక్సలైట్లకు విజ్ఞప్తిచేస్తున్నాను. అమాయక ప్రజలు బలయ్యారు, ఇప్పటికైనా కళ్లుతెరవండి, ప్రభుత్వం ఇచ్చే పిలుపందుకొని ఇప్పటికైనా సరెండర్ అవండి. మిమ్మల్ని పిలిచి మాట్లాడదామని ప్రభుత్వం నిర్ణయించుకున్నప్పుడు, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిషేధం ఎత్తివేసిన సమయంలో సద్వినియోగం చేసుకోకుండా ఆ సమయాన్ని కేడర్‌ను పెంచుకోవటానికి వినియోగించుకున్నారు, ఎన్నో అరాచకాలను చేయటానికి అవకాశంగా తీసుకున్నారు. ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే మీరు వారితో ఒకసారి మాట్లాడండి, వారు వింటే విననీయండి, వినకపోతే వారికే వదిలేద్దాం,

ప్రజలే నిర్ణయిస్తారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ధర్మారావు: అధ్యక్షా, మానవత్వాన్ని మంటగలిపే పద్ధతిలో నిన్న జరిగిన ఏటూరునాగారంవద్ద చింతగూడెం–సింగారం గ్రామాల మధ్య నక్సల్స్ చర్యవల్ల అమాయకులైన 14మంది పేద గిరిజనులు చనిపోవటానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మనస్పూర్తిగా సమర్థిస్తున్నాను. గత 32 సంవత్సరాలనుండి నక్సలిజం పేరుతో విచ్చలవిడిగా అమాయకుల ప్రాణాలు తీయటం, పేద ప్రజల ఆస్తులను కొల్లగొట్టటం చేస్తున్నారు. దీనిపై ఈనాడు రాష్ట్ర శాసనసభలో మంచి చర్చ జరుగుతోన్నది. అనేక సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని వణికిస్తోన్న ఈ సమస్యవల్ల రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు నిద్రపోలేకపోతున్నారని వ్రాసే పత్రికలు ఈనాడు అర్థంచేసుకోవాలి. 1994 నుండి జరిగిన వివిధ సంఘటనలవల్ల ఆస్తులు ఏవిధంగా నష్టపోయారు, ఎంతమంది దళితులు, గిరిజనులు, బడుగు, బలహీనవర్గాలవారు బలయ్యారో ఫిగర్స్‌తో సహా ముఖ్యమంత్రిగారు సభలో ప్రస్తావించటం జరిగింది. వాస్తవానికి మావోయిజం సిద్ధాంతం ముసుగులో గత 32 సంవత్సరాలనుండి నక్సల్‌బరి శ్రీకాకుళం జిల్లానుండి ఆదిలాబాద్ జిల్లావరకు తమ సామ్రాజ్యాన్ని విస్తరింపచేస్తామని చెబుతున్న సిద్ధాంతం కారణంగా ఏటూరునాగారం, తుపాకీగూడెంలవద్ద గోదావరి ఒడ్డునగల ఆహ్లాదకర వాతావరణంలో పేదప్రజల ప్రాణాలను హరించే విధంగా ఉత్పన్నమైన పరిస్థితికి నేడు సమాధానం చెప్పవలసిన నైతిక బాధ్యత ఆ సిద్ధాంతానికి రూపకల్పన చేసిన నాయకులది. ఈ మధ్య కాలంలో అందరం చైనాకు వెళ్లాము. తియన్మార్ స్క్వేర్‌కు వెళ్లాము. 87 సంవత్సరాల క్రితం పెద్దయెత్తున్న ఫైరింగ్ జరిగిందని గైడ్ చెప్పాడు. దానిగురించి గైడ్ ఏమి చెబుతాడంటే, it is an incident by accident అని చెబుతాడు, 16మంది చనిపోయారని చెబుతాడు. వార్తాపత్రికలలో, టి.వి.లలో ఆనాడు 5, 10 సంఖ్యలో ప్రజలు చనిపోవటం జరిగిందని చెప్పారు. వాస్తవానికి 26,000 మంది యువకులు, యూనివర్సిటీ విద్యార్థులను పొట్టనపెట్టుకున్న సిద్ధాంతం ఇది. ఇదేమి సిద్ధాంతం? పార్లమెంట్‌ను పందులదొడ్డి అని, ప్రజాస్వామ్యం మిథ్య అని, అసెంబ్లీ అడవి అనే అనేక వ్రాతలు వ్రాస్తూ అమాయకులైన పేదప్రజలను ఆకర్షించే కార్యక్రమాలు చేసి, అనేక ఉద్యమాలు చేపట్టి, ఫైరింగ్‌జరిపి, పేదప్రజలను అండర్‌గ్రౌండ్‌కు తీసుకెళ్లి చివరకు వారినే బలిచేసే ఈ సిద్ధాంతం ఏమి సిద్ధాంతమని ఆ సిద్ధాంతకర్తలనే ప్రశ్నించవలసిన అవసరం ఉన్నది. శాసనసభలో ఇన్ని గంటలపాటు దీనిపై చర్చిస్తున్నాము. ఈనాటి సిద్ధాంతం ప్రజాస్వామ్యం. ఈవిధంగా చర్చించే అవకాశం ప్రజాస్వామ్యంలోనే మనకు లభించింది.

మ.12.40

మరి మీ సిద్ధాంతమేమిటి? తుపాకీ గొట్టం , బుల్లెట్ మా సిద్ధాంతమని మీరు చెబుతున్నారు. మిమ్మల్ని సమర్థించే పేద ప్రజలను పొట్టన పెట్టుకోవడమేనా మీ సిద్ధాంతమని నేను ప్రశ్నిస్తున్నాను. ఇప్పటికైనా ఈ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను, అమాయకులైన దళితులను, గిరిజనులను నిర్దాక్షిణ్యంగాపొట్టన పెట్టుకునే విధానాన్ని, ఈ సిద్ధాంతాన్ని ఉపసంహరించుకోవాలని వి జ్ఞప్తి చేస్తున్నాను. ఇటువంటి హింసాత్మక చర్యలకు పూనుకోవడం మళ్లీ ఆ తరువాత పొరపాటు జరిగిందని క్షమాపణలు చెప్పడం మీకు మామూలు విషయగా మారిపోయిందన్న విషయం ఒకసారి గమనించాలని తెలియజేస్తున్నాను. మొన్న కాకతీయ ఫాస్ట్ ప్యాసెంజర్‌పై పెట్రోల్ పోసి తగలబెట్టడం జరిగింది. కాని జరిగిన వాస్తవమేమిటి? ఆ తరువాత ప్రభుత్వం, పోలీసులు ఆ సంఘటన వెనక వున్న ఉద్దేశాలను బయటికి తీయడం జరిగింది. ఇప్పుడు కూడా పోలీసులు ఆ బస్సులో ప్రయాణిస్తున్నారనుకొని ఆ బస్సును తగులబెట్టే ప్రయత్నం చేశారు. కాని అందులో అమాయకులైన గిరిజనులు ప్రయాణిస్తున్నందున వాళ్లు నిర్దాక్షిణ్యంగా బలయ్యారు. రేపు మళ్లీ మీరు పొరపాటు చేశామని క్షమాపణలు చెప్పి ఏదో సాకుతో మీరు చేసిన తప్పును కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తారు. కాని పోలీసులను చంపే హక్కు మీకు ఎక్కడిది? మీ యొక్క ఈ చంపే కార్యక్రమం ఏమిటి? ఈ పోస్టర్లను వేయడం, కరపత్రాలను పంచడం....ఏమిటి ఈకార్యక్రమాలు? రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటున్న వారిని బలి తీసుకోవడమే మీ కార్యక్రమమా? ఈ మూడేళ్ల కాలంలో ఇదే శాసన సభలోని ముఖ్యమైన నాయకులను,

ప్రజాప్రతినిధులను బలి తీసుకున్నారు. మొన్న అతి పేదవాడు కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేని అతి సాధారణమైన కాంగ్రెస్ గిరిజన శాసనసభ్యుడు రాగ్యానాయక్ శవాన్ని మనం చూశాం. అంతకుముందు సౌమ్యుడు, మెకానికల్ బి.ఇ. చదివి తెలుగుదేశం పార్టీలో చేరి ఆ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని అంచెలంచెలుగా ఎదిగి పార్టీలోనూ ప్రభుత్వంలోనూ కీలకపాత్రలు నిర్వహిస్తూ హోమ్‌శాఖ మంత్రిగా వున్న సమయంలో మందుపాతర పేల్చి దారుణంగా చంపడం జరిగింది. అలాగే అంతకుముందు ఎంతో మంచి వాడు ఎన్నో మంచి పనులు చేసినటువంటివ్యక్తి, ఎన్నో ధార్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న నాయకుడు మాగుంట సుబ్బరామిరెడ్డిని దారుణంగా పొట్టన పెట్టుకున్నారు. అదేవిధంగా మా మిత్రుడు వరంగల్ జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యే సారయ్య గారు.... అదృష్టవశాత్తూ బతికి బయటపడ్డారు. అదేవిధంగా సోదర ఎమ్మెల్యే గోవర్ధన రెడ్డిపై కూడా హత్యా యత్నం చేశారు. ఈ విధంగా ప్రజా సేవలో చురుకుగా పాల్గొంటున్న ప్రజాప్రతినిధులను చంపడమే మీ తత్వమా? వీళ్లను చంపే హక్కు మీకు ఎక్కడిదని నేను ప్రశ్నిస్తున్నాను. మా వరంగల్ జిల్లాలో 1992లో పసలగొండ గ్రామంలో కూలిపనులు చేసుకుని బతుకుతున్న దళిత కుటుంబంలోని స్త్రీని అతి దారుణంగా మెడ నరికి ఆ మెడను ఆమె ఒడిలో పెట్టడం జరిగింది. ఇలాంటి మీ చర్యలను ఎవరైనా సమర్థిస్తారా? ఇటువంటి చర్యల ద్వారా మీరు ఆశిస్తున్నదేమిటి? రాజ్యాధికారమా? రాజ్యాధికారమే అయితే మరి నరసయ్య గారు ఏ విశ్వాసంతో శాసనసభలో ప్రవేశించారు? ఏ విశ్వాసంతో ప్రజాస్వామ్య వ్యవస్థను ఎన్నుకున్నారు? ఏ విషయాన్నయినా పూర్తి స్థాయిలో చర్చించే అవకాశం ఈ శాసనసభలో వుంటుంది కాబట్టి, ఏ విషయాన్నయినా సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకునే వీలుంది కాబట్టి ఈ విధానాన్ని ఎన్నుకున్నారు. ప్రజాస్వామ్యం మాకు అవసరం లేదు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను చంపడం ద్వారా, హింసా మార్గంలో అధికారంలోకి రావడమే మీ సిద్ధాంతమా? మీరు అతి దారుణంగా చంపిన ఈ 14 మంది పేద గిరిజన కుటుంబాలను ఎవరు పోషిస్తారు? వారిని ఎవరు ఆదుకుంటారు? తమ కుటుంబసభ్యులను కోల్పోయిన ఆ కుటుంబంలోని మిగతా వారి పరిస్థితి ఏమిటి? ఈ సంఘటన జరిగిన తరువాత అక్కడ ఈ రోజు అన్ని పార్టీలకు చెందినప్రజాప్రతినిధులు కాని ప్రజలు కాని అందరూ ఆగ్రామం విడిచి వెళ్లిపోయి ఎక్కడో తలదాచుకునే పరిస్థితులు ఏర్పడినందున ఈ రోజు అక్కడ ప్రజలెవరూ లేకపోవడంతో స్మశానవాతావరణమేర్పడింది. ఇలాంటి స్మశాన వాతావరణం ఏర్పరచడమే మీ సిద్ధాంతమా? ఒక సారి ఆలోచించాలని కోరుతున్నాను.ఈ రోజుసివిల్ లిబర్టీస్ పేరుతో ఏకపక్షంగా వ్యవహరిస్తూ పేపర్లలో ప్రకటనలు గుప్పించే ప్రజా సంఘాల వారు ఇటువంటి చర్యలను ఏవిధంగా సమర్థిస్తారు? ఈ 14 మంది అమాయకులైన గిరిజనులను పొట్టన పెట్టుకున్న తరువాత ఆ కుటుంబాలను ఎవరు పోషిస్తారు? ముఖ్యమంత్రి గారు ఒక్కొక్క కుటుంబానికి మూడు లక్షల నష్ట పరిహారం ప్రకటించడం జరిగింది. కాని ప్రాణాలు కోల్పోయిన వారిని తిరిగి తీసుకురాలేరు కదా? ఇప్పటికైనా ఆయా సంఘాలవారు నక్సలైట్లు కొనసాగిస్తున్న హింసాత్మక చర్యల గురించి సుదీర్ఘంగాఆలోచించవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను.ఈ సంఘటనలో దేవాదులకు 11 కిలో మీటర్ల దూరంలోవున్న బుట్టగూడెం సర్పంచ్ ఇద్దరు ఐటిడిఏ లబ్దిదారులను వెంటగబెట్టుకొని ఐటిడిఏకు వెళుతున్న సందర్భంలో తన కాళ్లూ చేతులను పోగొట్టుకున్నాడు.గతంలో వారి ఘాతుక చర్యలలోకోరుట్ల మండలం నాంపల్లి గ్రామంలో బిజేపి కార్యకర్త తన బొటన వేలును కోల్పోయాడు. అదేవిధంగా రేగొండ మండలం గోరుకొత్త పల్లిలో బిసికి చెందిన సింగిల్ విండో ప్రెసిడెంటు మోహన్ రావును విపరీతంగా కొడితే గత ఆరేడేళ్ల నుండి లేవలేని స్థితిలో వున్నాడు ఆయనకు వుండడానికి కనీసం ఇల్లు కూడా లేదు. పెళ్లీడుకొచ్చిన ముగ్గురు ఆడపిల్లలున్నారు. ఆయన కుటుంబాన్ని ఎవరు ఆదుకుంటారు? ఈ విధంగా గత ఐదు పదేళ్ల నుండి ఇలాంటి దుస్సంఘటనలలో గాయాల పాలైన వాళ్లందరికీ మా పార్టీ లీడర్ ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పినట్లు నూటికి నూరు శాతం కోలుకునేవిధంగా ట్రీట్‌మెంట్ ఇప్పించాలి. ప్రభుత్వం అలాంటి బాధితులందరి జాబితా తయారు చేసి వారందరికీ మనోధైర్యం కల్పించవలసిన అవసరముంది.ఇప్పటి దారుణ సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన గిరిజన కుటుంబాలలో చదువుకున్న వారికి వారి చదువుకు తగిన ఉద్యోగం కల్పించాలని, చదువు లేని వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సంపూర్తిగా బలపరుస్తూ నాకుఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ 12.50

శ్రీ ఇ. పెద్దిరెడ్డిః (దర్శి) అధ్యక్షా, ఏటూరు నాగారం మండలంలో నిన్న జరిగిన ఘోర కలిలో, జరిగినటువంటి విధ్వంసంలో మరణించిన బడుగు బలహీన వర్గాల మృతులకు సంతాపాన్ని తెలియజేయడం కోసం ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, ఈనాడు ఈ శాసనసభలో ఎన్నో దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ప్రభుతున్నటువంటి ఎక్స్ట్రిమిజంపై చర్చ జరగడమనేది భవిష్యత్తుకు ఒక మార్గమని నేను అభిప్రాయపడుతున్నాను. ఇది కేవలం ఈ ఒక్కరోజు శాసనసభలో మాట్లాడుకోవడం కాదు, అన్ని రాజకీయ పక్షాలు అన్ని వేదికలపై ఈ చర్చను ఎప్పటికపుడు ముందుకు కొనసాగించవలసిన అవసరం వుంది. ఈ సమాజంలో రకరకాలైన మనుష్యులున్నారు. అతివాదులు, మితవాదులు, ఆవేశంతో, తొందరపాటు తనంతో, అజ్ఞానంతో అనాలోచిత చర్యలకు పాల్పడే అనేక రకాలైన వ్యక్తులుండే ఈ సమాజంలో , ఆనాడున్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా చైనాను, రష్యాను, కొందరి మేధావుల ఆలోచన సరళిని తీసుకుని రాజ్యాంగానికి విరుద్ధంగా బ్యాలెట్ కాదు, బుల్లెట్ ద్వారా రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకుంటాం, ఆ రాజ్యాధికారమే సరైన పరిపాలనను అందించగలుగుతుందనే అనాలోచనతో నక్సలిజం అనే పేరుతో ఇది మన దేశంలో ప్రారంభించబడింది. అందులో ప్రధానంగా మన రాష్ట్రంలో 30 సంవత్సరాల నుంచి ఈ ఉద్యమాన్ని మనం చూస్తున్నాం .

అధ్యక్షా, మానవతా దృక్పథంతో మనుష్యులమైన మన మందరమూ కూడా దీర్ఘమైన ఆలోచన సరళిలో ఆలోచించినట్లయితే, అసలు ఈ నక్సలైట్లు అనే వాళ్లు ఎవరో కాదు, వాళ్లు కూడా ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో పుట్టిన మన తోటి సోదరులే. ఈరోజు యుద్ధమన్నది, పోరాటమన్నది, హింస, ప్రతిహింస అన్నది ఎవరి మధ్యన జరుగుతోందో ఆలోచిస్తే, కేవలం ఒక కుటుంబంలో అన్నదమ్ముల్లా జీవించవలసిన మన మధ్యలోనే జరుగుతోంది, దాన్ని మన కళ్లతో చూస్తున్నాం . చంపబడ్డ వాళ్లు, చంపిన వాళ్లు అందరూ కూడా ఈ దేశీయులే, ఈరాష్ట్ర ప్రజలే, భరతమాత ముద్దు బిడ్డలే, తెలుగు తల్లి కన్న బిడ్డలే అని మనవి చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో నక్సలైట్లు తమ విధానాలు, సిద్ధాంతాలను ఒకసారి పునఃసమీక్షించుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. గతాన్ని ఒకసారి గుర్తు చేసుకుంటే, దానికి విరుద్ధంగా ప్రవరిస్తున్నారు ఈనాడు. పగలు పెంచుకుంటూ, ప్రతీకార చర్యల్లో భాగంగా వికృతమైన చర్యలకు పాల్పడుతున్నారు. మీరు ఆనాడు ఏ సిద్ధాంతాలను ఆలోచనా విధానాలను నమ్ముకుని మేధావులను ఆకట్టుకుని, పేద ప్రజానీకాన్ని బాగు చేయాలని ప్రయత్నం చేశారో, వాటికి పూర్తిగా విరుద్ధమైన ఆలోచన విధానాలతో పేద ప్రజల బాగు కోసం పాటు పడలేరనే విషయాన్ని తప్పకుండా గుర్తించవలసిన అవసరం వుందని వాళ్లకు గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు ప్రజాప్రతినిథుల విషయంలో సర్పంచు స్థాయి నుంచి మొదలుకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, దేశ ప్రధానమంత్రి వరకు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నుకోబడిన వ్యక్తులే. ప్రజల మధ్యలో వుండి, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ఈదేశంలో దారిద్ర్య రేఖకు దిగువన వున్న పేద వర్గాలను పైకి తీసుకరావాలనే సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చే పరిస్థితిని కల్పించడం, ప్రజా ప్రతినిథులు మారుమూల ప్రాంతాలకు, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి పేద ప్రజల బాధలు, సమస్యలను పరిష్కారం చేసే పరిస్థితులు లేకుండా, ఆ ప్రాంతాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా చేయడం ఏవిధంగా సమంజసం? పరిస్థితులు ఈ విధంగా వుంటే మీ సిద్ధాంతాలు అభివృద్ధికి ఏవిధంగా దోహదపడతాయి? ఇదేనా మీ సిద్ధాంతం? ఆలోచించవలసిన అవసరం వుంది. నాగరిక ప్రపంచంతో సంబంధం లేకుండా అడవుల్లో నివశించి ఆటవిక జీవనాన్ని, అనాగరిక జీవనాన్ని గతంలో చూసినప్పటికీ , తిరిగి మళ్లీ దాన్ని పునరుద్ధరించే దిశలో మీరు తీసుకపోతున్నారా? లేదా అనే విషయాన్ని సూటిగా అడుగుతున్నాను. రోడ్ల నిర్మాణాలు జరగడం లేదు. విద్యా ప్రమాణాలు పెరగడం లేదు. ఎలాంటి సౌకర్యాలు మారుమూల అటవీ ప్రాంతాల ప్రజలకు అందనట్లయితే , ఆ ప్రజానీకానికి మీరు ఏవిధంగా మేలు చేసిన వారవుతారు? సిద్ధాంతపరంగా, నైతికంగా మీ విధానాలను ఏవిధంగా సమర్థించుకుంటారని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు మనం ఒకసారి ఆలోచించినట్లయితే నక్సలైట్లు పోలీసులను ప్రధాన శత్రువుగా భావిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా నిర్మాణమైన ఈ ప్రజాప్రభుత్వంలో ప్రజలకు రక్షణ ఇవ్వడం కోసం పోలీసులు పని చేస్తున్నారు. దేశ రక్షణ కోసం మిలటరీ ఏవిధంగా పని చేస్తోందో, అదే విధంగా దేశంలోని ప్రజల రక్షణ కోసం పోలీసు వర్గాలున్నాయి. ఉపాధి కొరకు పేద, బడుగు, బలహీన వర్గాల వాళ్లు మెట్రిక్యులేషన్ అంతకంటె తక్కువ చదువుకున్న పేదవాళ్లే ఎక్కువగా జీవన భృతి కోసం, బతుకు తెరువు కోసం ఈ ఉద్యోగాలలో చేరుతున్నారు. ఉద్యోగరీత్యా వాళ్లు తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చడం కోసం పని చేస్తున్నారు. వాళ్లను మనం తప్పు పడుతున్నాం . వాళ్లను హింసించాలనే ఆలోచన పెట్టుకుని ప్రతీకార చర్యలో భాగంగా భయభ్రాంతులను చేస్తూ పొట్టన పెట్టుకునే సాంప్రదాయం ఎంతవరకు సమర్థనీయం? అని అడుగుతున్నాను. సిద్ధాంతపరంగా మీరు అనవచ్చు. మా పైన కూడా దాడులు జరుగుతున్నాయి, మావాళ్లు కూడా చాలామంది చనిపోయారనే మాట అనవచ్చు. అందుకే అడుగుతున్నాను, ఈ హింసావాదాన్ని మానుకోండి, తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం చేజిక్కించుకోవడం సాధ్యం కాదు. సువిశాలమైన ఈ భారతావనిలో గల వివిధ సంస్కృతులు, వివిధ సాంప్రదాయాలు, వివిధ అభిరుచులు, వివిధ ఆలోచనా సరళిని ఒక రాష్ట్రంలో, ఒక ప్రాంతంలో, ఒక జిల్లాలో పుట్టిన పోరాటం గాని, ఉద్యమం గాని ప్రభావితం చేయలేదు. మీరు అనుకున్నది ఆచరణ సాధ్యం కాదని, ఈ ఉద్యమం మనగడ సాధించనే విషయం మీకు, మాకు అందరికీ తెలిసిందే. మనమంతా సోదరులమే, మనమంతా కూడా ఒక కుటుంబ సభ్యులమే. పట్టింపులు మాని సమాజంలో సామాన్య ప్రజలతో జీవనం గడపడానికి తప్పకుండా ముందుకు రావాలని, చర్చల ద్వారా మీ ఆలోచన విధానాలను ప్రభుత్వం ముందుంచి జనజీవన స్రవంతిలో కలిసి ఈ దేశ అభివృద్ధికి దోహదపడాలని మీద్వారా మనస్ఫూర్తిగా వాళ్లను కోరుతున్నాను.

ఈరోజు మీరు శిక్ష ఎవరికి వేస్తున్నారు? ఒకరిని టార్గెట్ చేస్తున్నారు, హతమారుస్తున్నారు. హతమార్చిన తర్వాత అతను ఎవరో తెలియదు. అమాయకులైన, అన్యంపుణ్యం ఎరుగని వాళ్లను టార్గెట్ చేయడం వల్ల పరోక్షంగా వాళ్ల మీద ఆధారపడిన పిల్లలు అనాధలవుతున్నారు, వారిపై శిక్షలు వేస్తున్నారు. టార్గెట్ పేరుతో చంపిన మరుక్షణమే మరొక మాట చెబుతారు. వేదాలు చెబుతున్నాయి, మనిషికి శారీరకంగా మరణం వుంటుంది కాని ఆత్మకు మరణం లేదని, పునర్జన్మ వుంటుందని. పునర్జన్మ వుంటే వుండవచ్చు గాని అతని మీద ఆధారపడి వారికి మీరు శిక్ష వేస్తున్నారు. బస్సులో వుండే డ్రైవర్, కండక్టర్, ప్రయాణం చేసే సామాన్య ప్రజలు ఎవరికి శత్రువులు? అని అడుగుతున్నాను. అమాయకులను చంపుతూ వాళ్లపై ఆధారపడిన వారికి పరోక్షంగా శిక్షలు వేస్తూ, భయాందోళనలకు గురి చేయడం ఏమాత్రం సమంజసం కాదని తెలియజేస్తున్నాను.
మ. 1.00

జన్మ ఇచ్చిన తల్లిదండ్రులకే తమ బిడ్డను చంపే అధికారం లేని ఈ సమాజంలో ఒక వ్యక్తిని చంపే అధికారం ఎవరు ఇచ్చారని అడుగుతున్నాను. చావే అంతిమం కాదు, చంపడం ద్వారా సాధించేది ఏమీ లేదు, ఇది మంచి విధానం కాదు. ప్రపంచంలో ఎక్కడా లేని విధరగా అహింసా విధానం ద్వారానే స్వాతంత్ర్యం సంపాదించుకొన్న దేశం మన భారత దేశమేనని మరొకసారి గుర్తు చేస్తున్నాను. ఎన్నో చరిత్రలు చూస్తున్నాం, విప్లవ మార్గాల ద్వారా ఉద్యమాలు చేసిన నాయకులను ఎందరినో చూసాం, కాని ఎవరు ఎన్ని ఉద్యమాలు చేసినప్పటికీ చివరకు అహింసా విధానమే, శాంతి మార్గమే ఈ దేశానికి శిరోధార్యం అయింది. అహింసా విధానం ద్వారా మనం ఏదీ సాధించలేకపోయామని మనవిచేస్తున్నాను. అల్లూరి సీతారామరాజుగాని, భగత్ సింగ్ గాని – ఎంతో మంది విప్లవకారులు విప్లవ ఉద్యమాలను నిర్వహించినా సాధించలేని స్వాతంత్ర్యాన్ని మహాత్మా గాంధీ నేతృత్వంలో మనం అహింసా విధానంద్వారా ఈ దేశంలో ఒక మార్పును తీసుకురాగలిగాం , ఈ దేశాన్ని పరిపాలించే బ్రిటిష్‌వారిని వారి దేశానికి పంపగలిగామన్న సాంప్రదాయాన్ని , ఆలోచనా విధానాన్ని , ఈ దేశ ప్రజల అభిమతాన్ని కూడా అర్థం చేసుకొనైనా మనసు మార్చుకోవలసిందని ఈ సందర్భంగా నేను మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు సేవలుఅందించవలసిన అధికార యంత్రాంగానికి పూర్తి స్వేచ్ఛనిచ్చి వారి ద్వారా ప్రజలకు మంచి పనులు జరగడానికి వీలయ్యే పద్ధతిలో మీ సిద్ధాంతపరమైన వ్యవస్థను ముందుకు తీసుకురండి. రాజకీయపరమైన ఆలోచనతో ఈ దేశాన్ని, ఈ రాష్ట్రాన్ని మీరు సుభిక్షంగా మార్చాలనుకొంటే నేను మీకు ఒక సూచన చేస్తున్నాను. కీర్తిశేషులు ఎన్.టి. రామారావుగారు ఒక రాజకీయ పార్టీని స్థాపించి, పార్టీ స్థాపించిన కేవలం 9 మాసాలలోనే ఈ రాష్ట్రాన్ని 35 సంవత్సరాలపాటు పరిపాలించిన రాజకీయ పార్టీని ఎన్నికలలో ఓడించి అధికారంలోకి వచ్చారు. వారు తమ ఆలోచనలను, ఆశయాలను ప్రజలలోకి తీసుకుపోయి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి వారు చేసిన ప్రయత్నాలను మీరు సూచనగా తీసుకోండి, మీరు కూడా అలాంటి రాజకీయ పార్టీని ఏర్పాటుచేస్తే మీపై అభిమానం కలిగినవారు, మీ సిద్ధాంతాన్ని నమ్మేవారు మీ వెంట ఉంటారు. మీరు కూడా ఒకనాడు కాకున్నా ఒకనాడు అధికారంలోకి రావచ్చు , మీరు సాధించాలనుకొన్నది సాధించే అవకాశం వుంది కనుక బుల్లెట్ మానండి, బ్యాలెట్‌ను నమ్మండి, ఇప్పటికైనా మనసు మార్చుకొని చర్చల ద్వారా సామరస్య వాతావరణాన్ని కల్పించి, రాష్ట్ర అభివృద్ధికి, రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమనికి కలిసిరావలసిందిగా మీద్వారా కోరుకుంటూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, నిన్న వరంగల్ జిల్లాలో జరిగిన సంఘటనలో అమాయకులైన ప్రజల ప్రాణాలు ఏ విధంగా బలయ్యాయో, నక్సలైట్ల హింసలో అమాయకులైన ప్రజలు ఏవిధంగా బలిగొనబడ్డారో చూస్తే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు పాల్పడుతున్నటువంటి సంఘటనలకు ఇది పరాకాష్ట అని నేను తెలియజేస్తున్నాను. ఈ హింసాయుతమైన సంఘటనలో ఎవరికీ ఎలాంటి సంబంధంలేని అమాయక ప్రజలు, గిరిజనులు, మైనారిటీ ప్రజలు , అదేవిధంగా ఆ ప్రాంతంలో ఎంతో కష్టపడి జీవనాన్ని గడుపుతున్న ప్రజానీకాన్ని పొట్టన పెట్టుకోవడం చూస్తే నక్సలైట్ల ఉద్యమం ఎటువైపు ప్రయాణం చేస్తున్నదో , వాళ్లు తీసుకొనే చర్యల ఫలితాలు ఏవిధంగా ఉంటున్నాయో ఒకసారి మనందరం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. దారి తప్పిన వారి ఉద్యమం ఎలాంటి సంఘటనలకు దారి తీస్తున్నదో, దీనివల్ల ఎంత మంది అమాయకులు బలైపోతున్నారో మనందరం ఆలోచించవలసిన అవసరం ఉందని కూడా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. అత్యధిక సంఖ్యాకులైన ప్రజలందరం ప్రజాస్వామ్యాన్ని ఎంచుకొన్నాం, దానిలో వున్న ఒడిదుడుగులను అధిగమించుకొంటూ ఈనాటికీ పెద్ద ప్రజాస్వామ్య దేశంగా మనుగడ సాగిస్తున్న భారత దేశంలో ఎన్ని సమస్యలు వచ్చినా ఇప్పటికీ ఈ వ్యవస్థలో తమ సమస్యలు పరిష్కారం కాకపోయినా, తమకు అన్యాయం జరిగినా ప్రజాస్వామ్యం ఒక్కటే మాకు ఈమాత్రమైనా రక్షణ ఇస్తోంది, ఈమాత్రమైనా స్వేచ్ఛనిస్తోంది , ఈ దేశంలో ప్రజాస్వామ్యం వుంటేనే మేము ముందుకు వెళ్లగలుగుతాము అని అనేక సందర్భాలలో ఈ వ్యవస్థలో ప్రజలు పాలు పంచుకొని నిరూపించారు. ఎక్ట్రీమిస్టులు అనేక సందర్భాలలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా మీరెవరూ ఎన్నికలలో పాలు పంచుకోవద్దని బెదిరించినా, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ బూటకపు వ్యవస్థ, ఈ వ్యవస్థలో ఎవరికీ స్థానం లేదని చెప్పినా నూటికి 80 మంది ప్రజలు ఒక్క రోజులో బయటకు వెళ్లి , ఎన్నికలలో పాలు పంచుకొని ప్రతినిధులను ఎన్నుకొని అనేక సంస్థలకు వారిని పంపించారు. ఆవిధంగా ప్రజాస్వామ్య వ్యవస్థపైన ప్రజలకు వున్న ప్రగాఢ విశ్వాసానికి ఇది ఒక నిదర్శనమని మనవిచేస్తున్నాను. ఆవిధంగా ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులను చంపడం, మీరు రాజకీయాలలో వుండకూడదు, రిజైన్ చేయండి అని హెచ్చరించడం – ఈవిధంగా దశలవారీగా ఎన్ని విధాలుగా ఇబ్బంది పెడుతున్నారో ఒకసారి ఆలోచన చేయమని మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు ఈ ఉద్యమ స్వరూపం కూడా పూర్తిగా మారిపోయింది. 30 సంవత్సరాల క్రితం మేము కాలేజీలో చదువుతున్న రోజులలో ఎక్ట్రీమిజం గురించి చాలా గొప్పగా చెప్పుకొనేవారు, వెనుకబడిన ప్రాంతాలలో ఫ్యూడల్ వ్యవస్థను ఎదిరించి పేద ప్రజల హక్కుల రక్షణ కోసం , వారికి మౌళిక సదుపాయాలు కల్పించడంకోసం పోరాటం చేస్తున్నామన్న భావన తీవ్రవాదులలో వుండి అక్కడక్కడా ప్రజల మద్దతును కూడా కూడగట్టుకొన్నారు. చాలా మంది హైలీ ఎడ్యుకేటెడ్ పీపుల్

ముందు వుండి ఉద్యమాన్ని నడిపించారు. కాని ఈనాటి పరిస్థితిని చూసినట్లయితే ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలవల్ల ప్రజలు అభివృద్ధి చెంది ప్రజాస్వామ్యంపై పూర్తి నమ్మకంతో వున్న సమయంలో ఈనాడు తీవ్రవాద ఉద్యమంలోకి ఎవరు వస్తున్నారో మీరు ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. మేము సరెండర్ అవుతున్న వారితో అప్పుడప్పుడు ఇంటరాక్ట్ అవుతుంటాము. ఇటీవల నేను మహబూబ్‌నగర్ వెళ్లినప్పుడు సరెండర్ అయినవారితో మాట్లాడాను. అక్కడ 50 మంది సరెండర్ అయ్యారు. అందులో 18-20 సంవత్సరాల పిల్లలు ఆరు మంది సరెండర్ అయ్యారు. నేను వారితో మాట్లాడితే కనీసం వాళ్లకు మావోఇజం అంటే ఏమిటో తెలియదు, కమ్యూనిజం అంటే తెలియదు. కమ్యూనిజం సిద్ధాంతం అంటే ఏమిటని వారిని అడిగితే ఏమీ చెప్పలేకపోయారు. ఇందులో ఎందుకు చేరారు అని అడిగితే మాకు ఊరిలో కొన్ని తగాదాలు వచ్చాయి, మమ్ములను కొంద మంది ఇబ్బంది పెడుతున్నారు అని చెప్పారు. నక్సలైట్లు వచ్చి పాటలు పాడినప్పుడు మేము బాగా ఆకర్షితులమైనాము, ఆవిధంగా పోయాము తప్ప వారు ఏం చేస్తున్నారో, ఎందుకు చేస్తున్నారో పెద్దగా మాకు తెలియదు అన్నారు. ఈ రకంగా మెజారిటీ ఆఫ్ ది పీపుల్ చెపుతున్నారు, కాబట్టి ఉద్యమం అనేది పూర్తిగా దారి తప్పింది, దారి మళ్లింది అనేది స్పష్టంగా కనపడుతున్నది. మీరు ఏ లక్ష్యాన్ని సాధించాలని అనుకొంటున్నారో, ఆ లక్ష్యం నుంచి, ఆ సిద్ధాంతంనుంచి మీ దిశ ఎంత మారిపోయిందో చెప్పడానికి ఈరోజు జరుగుతున్న సంఘటనలే నిదర్శనం అని తెలియజేస్తున్నాను.

మ.1 . 10

అనేక విధాలుగా వ్యవస్థలున్నాయి . మీరు కూడా మెయిన్ స్ట్రీమ్‌లోకి రండి? ముందుకు వచ్చినట్లయితే ప్రజాస్వామ్యంలో అనేక విధాలుగా అవకాశాలు ఉన్నాయి . అతి పేద ప్రజలకు కూడా ప్రజాస్వామ్యంలో అనేక ఉన్నతమైన పదవులకు పోవడానికి అవకాశం వుంది . ఎన్నికల్లో అన్యాయం జరిగితే దింపివేయడానికి అవకాశం వుంది ఈరోజు . ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ప్రజాస్వామ్య వ్యవస్థ సరైన వేదిక . చైతన్య వంతులైన ప్రజలు సరైన నిర్ణయాలు తీసుకుంటారు . తుపాకీ తూటాలతో, 10 మందికి గురి పెట్టి, పొట్టన పెట్టుకుని సాధిస్తామంటె అది ఎంతమాత్రం కూడా సమంజసమైన పద్ధతి కాదని తెలియచేసుకుంటున్నాను . ఒకసారి చూడండి? ప్రపంచం ఏ దిశలో పోతున్నది చూడండి? ఈవెన్ కమ్యూనిస్టు దేశాలు కూడా మొత్తం ప్రజాస్వామ్యం వైపు పోతున్నవి . ప్రజాస్వామ్యం సరైన విధానం – సరైన పద్ధతి అనే దిశలో ఒక వెపు ప్రపంచం అంతా ప్రయాణం చేస్తున్నది . మన దగ్గర వున్న కొద్ది మంది, 100 మంది వ్యక్తులు, సరైన అవగాహన లేని వ్యక్తులు ఆయుదాలు ధరించి సమసమాజాన్ని నిర్మిస్తామని అనడం ఆచరణ సాధ్యం కాదు – సాధ్యం కాని విధానాలను ముందు పెట్టుకుని వారు ఇబ్బంధి పుడతూ, ప్రజలను ఇబ్బంధి పెడుతూ వున్నారు . వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ఈనాడు ఖర్చు చేసింది నష్టపరుస్తున్నారు . సేకరించిన డబ్బు అంతా కూడా ప్రజల యొక్క సంక్షేమానికి ఖర్చు పెట్టాల్సిన అవసరం వుంది . ఈరోజు గ్రామాలకు రోడ్లు వేయడానికి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఖర్చు పెట్టాల్సిన డబ్బులు కొద్ది మంది చేస్తున్న అరాచక కార్యక్రమాల వల్ల నష్టపోతున్నాము . It is a mindless act. ఒకసారి ఆలోచన చేయండి? వారు చేస్తున్న చర్య ఏ విధంగా వుంది? మిలిటరైజేషన్ చేపట్టి యుద్ధం ప్రకటిస్తున్నారు . ఎవరి మీద, ఎవరికోసం యుద్ధ ం చేస్తున్నారు? ఏ ప్రజల మద్దతు కోసం మాట్లాడుతున్నారు? ఎంతవరకు ఇది ప్రజలకు దోహదపడుతుందో ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరం వుంది . కనుక, ఇట్ ఈజ్ ఎ మైండులెస్ ఏక్టు. చేసే కార్యక్రమం ఏమిటి? అమాయక ప్రజలను, ఏమీ సంబంధం లేని ప్రజలను నష్టపరచడం, నిండు ప్రాణాలను తీయడం జరుగుతున్నది . తరువాత ఒకే ఒక వర్డు వస్తుంది – మాకు తెలియదు – పొరపాటు పడ్డాము – క్షమించాలని – ఇంత

మంది ప్రాణాలు తీయగలుగుతారా? ఒకసారి ఆలోచన చేశారా? కనుక మొదటి నుంచి మీరందరిని కోరుతున్నాను. చాలా స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. సమాజంలో కొన్ని ఇబ్బంధులున్నాయి. సిస్టమ్‌లో కొన్ని ఇబ్బంధులు వున్నాయి. ఇవాళ కొంత మంది సభ్యులు మాట్లాడుతూ అన్నారు – దీనికి ప్రధాన కారణం పేదరికం, నిరుద్యోగం, అసమానతలు కారణమని చెప్పారు. అయితే, మార్చాలి. పేదరికం పోవడానికి ఏమి చేయాలి? ఏమి చేస్తే అసమానతలు పోతాయి. ఏమి చేస్తే దోపిడి సమాజం తగ్గుతుంది? ఆ విషయాలు ఆలోచించాలి. లేదు – మేము చెప్పే పద్ధతిలోనే ఈ సమసమాజం నిర్మాణం అవుతుంది – ఎవరు చెప్పినా అది అంతా తప్పు అనే విధానం ఎంతవరకు సమంజసమో ఒకసారి ఆలోచించాలి? ఏ దేశంలో అయినా సరె డఫరెన్సు ఆఫ్ ఒపినియన్ వుంటుంది. ఆ డిఫరెన్సు ఆఫ్ ఒపినియన్‌ను చెప్పుకోవడానికి అవకాశం వున్న వేదిక ప్రజాస్వామ్య వ్యవస్థ. దీనిపై ఇప్పటికి అయినా వారు ఆలోచన చేయాలి. ఈనాటికి అయినాసరె తప్పుదారి పట్టకుండా యువతీ యువకులు శాసనసభ ద్వారా నేను ఒక రెక్వెస్టు చేస్తున్నాను. ఎలాంటి సమస్యలు అయినాసరే, ప్రజల వద్దుకు పరిపాలన తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాము. అనేక సమస్యలు ఉన్నాయి. అంత ఈజీగా అన్ని సమస్యలు పరిష్కారం కావు. ఎక్కువ కష్టపడాలి, నిధులు కావాలి, వనరులుకావాలి, వాటిని సరిగా వాడాలి. వాటి అన్నిటిని కూడా ప్రయత్నం చేస్తాము. అప్పుడే బీదరికం పోతుంది తప్ప, మాటలతో, ఉపన్యాసాలతో పోదు. ఎక్కడ ఎండ్ అవుతుంది? దానికి కూడా దూరంగా వుండాలి. ఆ విధంగా చేయడానికి ముందుకు పోదాము. పేదరికం వుంటె, ప్రభుత్వాలు వుంటె, ఇలాంటి ఎన్నో అమలు చేయడానికి చర్చించుకుంటున్నాము. కావాలంటె, అభిప్రాయాలు చెప్పుకుంటున్నాము. ప్రభుత్వాలను మార్చుతున్నాము. ఎంతో మంది పేద ప్రజలకు ఇంతకు ముందు రాజకీయ వ్యవస్థలో అవకాశం వుండే కాదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అనేక మంది ప్రజలు ఈనాడు సర్పంచులు, మండలాధ్యక్షులు, మినిష్టర్లు కాగలుగుతున్నారు. ఉత్తమమైన వ్యవస్థ వుంది. వారు భాగస్వాములు అయి నిర్ణయాలు తీసకుంటున్నారు. పాత పద్ధతిలో – ఫ్యూడల్ వ్యవస్థలో ఎవరు అయినాసరె మళ్లీ ప్రయత్నం చేస్తే కబడ్దార్ అని చెప్పడం జరుగుతుంది. ధైర్యం, శక్తి వున్న వీకర్ సెక్షన్స్‌లో చైతన్యం వస్తున్నది – వచ్చింది. అలాంటి శక్తిని పెంపొందించడానికి ప్రయత్నం చేయండి. అలాంటి హక్కులు తీసుకురావడానికి ప్రయత్నం చేయండి. ప్రజలలో చైతన్యం తీసుకు రావడానికి ప్రయత్నం చేయండి. సమాజంలో దోపిడి లేదని చెప్పను – అనేక విధాలుగా సమాజం సాగుతున్న విషయం చెప్పాను. డెమక్రసిలో వున్న వీక్ పాయింట్సును అడ్డం పెట్టుకుని ఇప్పటికీ ఎక్సుప్లాయిట్ చేస్తున్నారు. ప్రజలలో చైతన్యం రావాలి. ఏ ప్రజలు అయితే ప్రభుత్వంలో ముందు వస్తున్నారో, ఏ ప్రజలు అయితే పూర్తిగా అన్నిరకాలుగా ముందుకు వుండాలని చెప్పి మీరు కోరుకుంటున్నారో, ఆ ప్రజలను చైతన్యవంతం చేయకుండా, ఉధ్యమాన్ని నడిపిస్తున్నారో ఒకసారి ఆలోచించాలి. 10 మంది కూర్చుని నిర్ణయం తీసుకుని, వారి నిర్ణయమే సబబు అనుకోవడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఈ విషయంలో మేము మళ్లి విజ్ఞప్తి చేస్తున్నాము. మీరు పోతున్న మార్గం సాధ్యం కాదు. ఈ మార్గం ఇప్పటికే చూస్తున్నాము. అనేక విధాలుగా పబ్లిక్ ప్రాపర్టీస్‌ను డామేజ్ చేస్తున్నారు. టెలిఫోన్ ఎక్సుఛేంజిలను, ఎంఆర్‌వొ ఆఫీసులను, పోలీసు స్టేషన్లను డామేజి చేస్తున్నారు. అనేక ఇబ్బంధులు పడి వనరులను సమీకరించుకుంటుంటె, మీరు వాటిని డామేజి చేస్తున్నారు. ఇంతకు ముందు సభ్యులు చెప్పినట్లుగా, ఒక స్కూలు బిల్డింగు కడతాము. ఇంకో సదుపాయం చేయడానికి వీలు లేని పరిస్థితులను కల్పిస్తున్నారు. ఏ విధంగా ముందుకు పోవాలి? రోడ్డు వేయకూడదు అంటారు, ఏ విధంగా కావాలి? ఎన్ని సంవత్సరాల కావాలి గమ్యం చేరడానికి? ఎంత దూరం చేరగలుగుతారు? ఆవన్ని ఆలోచింకుండా, ప్రజలను ఇబ్బంధి పెట్టడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలని తెలియచేసుకుంటున్నాను. కాబట్టి ఈ విధమైన కార్యక్రమాలను మానుకోవాలని కోరుకుంటున్నాను. శాసనసభలో మాట్లాడిన వ్యక్తులు అందరు కూడా అభిప్రాయాలు చెప్పారు. ప్రజాస్వామ్యము ఒక్కటే సరైన మార్గము. ప్రాజాస్వామ్యంలో, ఒడుదుడుకులు, అవకతవకలు వుంటె, పరిశీలించి వాటిని పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్యం అవుతుంది తప్ప – సాయుధ పోరాటం చేస్తాము, ఆయుధాలు ధరిస్తాము – ఏదో కొంత మందిని చంపడం, నాలుగు పోలీసు స్టేషన్లను, పోలీసులను మట్టుపెట్టడం, తరువాత తప్పిదమని తరువాత చెప్పవచ్చు. అయితే 10 మంది పోసులను, 10

మంది రాజకీయ నాయకులను, 4 మంత్రులను ఇంకెవరినో చంపినంత మాత్రాన మీ ఉద్యమం ముందుకు పోదు . మీరు అనుకున్న ఉద్యమాన్ని సాధించగలుగుతాము అనుకోవడం పొరపాటు . ఒకసారి ఆలోచించాలి . కొంతమంది ప్రాణాలతో కూడిన సమస్య కాదు . ఇది మొత్తం వ్యవస్థమీద ప్రకటించిన యుద్ధం . ప్రతి ఒక్కరూ ఆలోచించాలి . సంఘంలో వారికి వున్న సంబంధాలు తెగిపోతున్నాయి . మిలటరైజేషన్ అయిపోతున్నది . ప్లాటూనుగా తయారు చేసుకుని, ముందుకు పోతామంటున్నారు . ఎవరి కోసం? ఒకసారి ఆలోచించాలి . మళ్లీ అప్పీలు చేస్తున్నాను . మీరు అనుకున్న మార్గం అంత మంచి మార్గం కాదు . ప్రజాస్వామ్యంలోకి రండి. ఇతర వేదికలు ఉన్నాయి . ఎలక్షన్స్‌లో నిలబడి ప్రభుత్వాన్ని ఫామ్ చేయండి. నమ్ముకున్న సిద్ధాంతాలను అమలు చేయండి. ఇదే శాసనసభలో చేయండి? ఈ రాజ్యాంగం స్వేచ్ఛనిచ్చింది. ఏ వ్యక్తి అయిన సరె అతి ఉనతమైన స్థానాన్ని ఆక్రమించడానికి రాజ్యాంగం అవకాశం ఇచ్చింది . దాని ద్వారా రావడానికి ప్రయత్నం చేయాలి . ఈనాడు గౌరవసభ్యులు ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా తీసుకుంటాము . గౌ. ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు చెప్పారు . సాధ్యమైనంతవరకు ప్రభుత్వం పరిధిలో ఆదుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాము . కాని ప్రాణాలు తెప్పించడానికి ఎవరికీ సాధ్యం కాదు . ఇది దురదృష్టకరము . వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియ చేసుకుంటున్నాను .

మ.1.20

వారికీ భయం. ఒకవైపున ఎంతో దూరంలో, అడవి ప్రాంతంలో, ఏ మాత్రం మౌళిక సదుపాయాలు లేని ప్రజానీకం ఇప్పటికీ ఎంతోమంది ఉన్నారు. ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీకి ఏదో ఒక బస్సు వేస్తే, హాస్పటల్‌కు పోవాలనో, పండించిన పంటను అమ్ముకోడానికో, దేనికయినా ఆ ప్రాంతాలలో బస్సు సౌకర్యం ఈ మధ్య కాలంలో వేస్తే, ఆర్.టి.సి సిబ్బంది కూడా భయపడుతున్నారు, వెళ్లము అంటున్నారు. అందరినీ ఒప్పించి, ఈ మాత్రం సౌకర్యం కలుగచేసి, ముందుకు పోతుంటే, ఈ రకంగా జరగడం చాలా ఇబ్బందికరమైన, బాధాకరమైన పరిస్థితిగా ఉంది. గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలు తప్పకుండా తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. మరొక సారి వారికి అప్పీల్ చేస్తున్నాను. ఇప్పటికయినా నక్సలైట్స్ తమ పంథాను మార్చుకుని, జన జీవన స్రవంతిలోకి కలవాలని కోరుతున్నాను. ఎవరు సరెండర్ అయినా, సాధ్యమైనంత వరకూ వారికి సరైన సౌకర్యాలు ఇచ్చి, మెయిన్ స్ట్రీమ్‌లోకి తెచ్చే కార్యక్రమాలు చేస్తున్నాము. చాలా మందికి ఆ రకంగా చాలా డబ్బు ఖర్చు చేస్తున్నాము. సింపాథటిక్‌గా ఆలోచించి, చాలా వరకూ వారి పై గల కేసులను తీసేసే ప్రయత్నం చేస్తున్నాము. సరెండర్ అయిన వారిని కొందరిని కూడా ఇబ్బంది పెట్టడం చూస్తున్నాము. ఈ విషస్ సర్కిల్ నుంచి రావాలంటే, ఆ ఉద్యమ స్వరూపం మారాలి. అప్పుడే తప్ప, ఈ సమస్య పోదు. జన జీవన స్రవంతిలోకి రావాలి. ఏదయినా ఇబ్బంది ఉంటే, చైతన్యవంతులైన ప్రజల ద్వారా ఆ ఇబ్బందులను ఎదుర్కోండని, వాటిని పరిష్కారం చేసుకునే ప్రయత్నం చెయ్యండని కోరుతున్నాను. ఈ విధంగా ల్యాండ్ మైన్స్ పెట్టి, తుపాకులతో మనుషులను చంపి, ఉద్యమం చేస్తామని భ్రమ పడవద్దు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతిని తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, తీవ్ర వాదానికి బలి అయి, జాతి గర్వించదగిన ఇందిరాగాంధీగారి పుట్టిన రోజు. ఈ రోజున చర్చ జరుగుతోంది. ఆమెను కూడా స్మరించుకుంటూ, మంత్రిగారు చెప్పారు కనుక రెండు, మూడు చిన్న విషయాలు వారి దృష్టికి తెస్తున్నాను. ఒకటి. ఇంతకు ముందు నక్సలైట్స్ హింస వల్ల చనిపోయిన వారికి ఇవ్వవలసిన ఎక్స్‌గ్రేషియా చాలా చోట్ల పెండింగ్‌లో ఉంది. అవన్నీ సార్ట్ అవుట్ చేసి క్లియర్ చెయ్యండి. మరొకటి. సరెండర్ అయిన నక్సలైట్స్‌కు చాలా చోట్ల ప్యాకేజీలు ఇచ్చే కార్యక్రమాలు, వారిని రీహ్యాబిలిటేట్ చేసే కార్యక్రమాలు పెండింగ్‌లో ఉన్నాయి. మణుగూరు – ఏటూరునాగారంకు ప్రక్కనే ఉంది, అక్కడకు మేము పోతే తెలిసింది. ఒక సరెండర్ అయిన నక్సలైట్ మా వద్దకు వచ్చి చెప్పాడు. ప్రెస్ కటింగ్ కూడా తెచ్చి చూపారు. సరెండర్ అయ్యాము, ప్రభుత్వం నుంచి మేలు జరగడం లేదు, రీహ్యాబిలిటేషన్ ప్రోగ్రాం జరగడం లేదు అని అన్నారు. చాలా పాతవి పెండింగ్‌లో ఉన్నాయి. వాటి గురించి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఈ పర్టిక్యులర్ ఇన్సిడెంట్‌లో

ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పినట్లుగా బాధితులు అంటే దెబ్బలు తగిలిన వారికి పూర్తిగా రీహ్యాబిలిటేట్ అయ్యే వరకూ ప్రభుత్వమే ఖర్చును భరించాలి. చనిపోయిన వారికి రు. 3 లక్షలు ఇవ్వడం మంచిదే. అయితే కాలు, చెయ్యి పోయిన వారు బతికున్నా, చనిపోయిన వారి కంటే అన్యాయం, వారి కుటుంబాన్ని పోషించుకోలేరు, పైగా వారు భారంగా మిగులుతారు కనుక అటువంటి వారికి కూడా రు. 3 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇప్పించే ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను. ఇంతకు ముందు గవర్నమెంట్–ఎక్స్‌ట్రీమిస్ట్స్‌కు సంబంధించిన నెగోషియేషన్స్ మధ్యలోనే ఆగిపోయాయి. వాటిని కొనసాగించే ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను. దాదాపు అయిదారు సంవత్సరాల క్రితం హైకోర్టు ఈ నక్సలైట్స్ హింస వల్ల చాలా మంది ఇబ్బందులు పడితే చీఫ్ జస్టిస్‌గారు ఒక కమిటీని ఎమినెంట్ లాయర్స్‌తో వేశారు. నక్సలైట్స్ హింసకు గురి అయి, వారు పడిన ఇబ్బందులను అధ్యయనం చేయడానికి, జిల్లాలు తిరిగి, స్టడీ చెయ్యాలని చెప్పారు. అది ఏమయిందో తెలీదు. హైకోర్టు ఏమయినా ప్రభుత్వానికి డైరెక్షన్ ఇచ్చిందా? అది ఏ స్టేజ్‌లో ఉంది అనేది గమనించి దానిని గురించి కూడా పర్స్యూ చెయ్యాలని కోరుతున్నాను. చివరిగా ఒక విషయం. Government may constitute a committee consisting of cross section of the society అంటే ఎమినెంట్ జ్యూరీస్, జర్నలిస్ట్స్, ఫార్మర్ బ్యూరోక్రాట్స్, ఎకనమిస్ట్స్ – డిఫరెంట్ పీపుల్‌తో కమిటీ వేసి, నక్సలైట్స్ హింసకు సంబంధించిన సమస్యలు, వాటి నుంచి బయట పడే మార్గాలు వెతికి, గవర్నమెంట్‌కు సంబంధించి నెగోషియేషన్స్ చేసే కమిటీకి ఎంతోకొంత ఉపయోగించేట్లుగా ఒక ఆలోచన చెయ్యగలుగుతారేమో అనేది కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పారు. గాయాలయి, ఇబ్బంది పడిన వారికి గవర్నమెంట్ పూర్తిగా ట్రీట్‌మెంట్ ఇవ్వాలని అన్నారు. మేజర్‌గా గాయాలు అయిన వారికి రు. 50 వేలు ఎక్స్‌గ్రేషియా, పూర్తిగా ట్రీట్‌మెంట్ ఇచ్చి, ఆదుకుంటాము. ఇంతకు ముందు హోం మంత్రిగారు చాలా వివరంగా చెప్పారు. ఈ సభలోచాలా మంది సభ్యులు చాలా విషయాలు చెప్పారు. మనం ఈ నాడు ప్రజాస్వామ్యంలో ఉన్నాము. హింసకు తావు లేదని అందరం మాట్లాడుతున్నాము. ఎక్స్‌ట్రీమిస్ట్స్ యాక్టివిటీ – పి.డబ్ల్యు.జి యాక్టివిటీస్ ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, బీహార్ – బార్డర్, బార్డర్ వస్తూ, ఇది అస్సాం వరకూ ఉండే పరిస్థితి వచ్చింది. నేపాల్ వరకూ వస్తుంది. చాలా మంది చాలా వివరంగా మాట్లాడారు. ప్రపంచం మొత్తంగా చూస్తే, చైనాలో కమ్యూనిజం పుట్టింది. మావో సిద్ధాంతం వచ్చింది. నిన్న ''జమీన్'' సమావేశంలో చూస్తే చాలా స్పష్టంగా తెలిసింది. మారుతున్న కాలానికి అనుగుణంగా కమ్యూనిస్ట్ పార్టీ మారాలి, ప్రైవేట్ పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలను ఈ వ్యవస్థకు వచ్చి, ఆహ్వానించాలని చైనా అధ్యక్షుడు జియాంగ్ జమీన్ పార్టీ క్యాబినెట్‌ని పిలిచి చెప్పారు. ప్రపంచంలోని కమ్యూనిస్ట్ పార్టీలన్నీ మారే పరిస్థితికి వచ్చాయి. ఇంతకు ముందు మాట్లాడిన వారిలో చాలా మంది లింక్ చేశారు. పేదరికాన్ని, తీవ్రవాదాన్ని, అభివృద్ధిని వీటిని ఐసోలేట్ చేసి చెప్పలేము, మొత్తం పేదరికం ఉంది కనుక పేదరికాన్ని దూరం చేస్తే, సమస్య పోతుందని అంటే అది వచ్చే లోగా ఇంకా ఇదే పని చేస్తామంటే, ఇంకా వెనక్కిపోతాం తప్ప ప్రగతి సాధ్యం కాదు. చాలా మంది సభ్యులు ఆందోళన చెందారు. కొన్ని గ్రామాలకు పోతే, అక్కడ రోడ్డు కావాలంటే వెంటనే రోడ్డు వెయ్యమని చెప్పాము. రోడ్డు వేస్తుంటే, తీవ్రవాదులు అడ్డం పడి, ''ఈ ఊరికి రోడ్డు వేస్తే, మనుషులు వస్తారు, రోడ్డు అవసరం లేదు'' అని చెప్పి అడ్డం పెట్టారు.

సమ్మక్క–సారక్క జాతర చాలా ఫేమస్‌గా వరంగల్‌లో జరుగుతుంది. అక్కడికి కల్వర్ట్ వేస్తే, మెయిన్ రోడ్డుకు కనెక్టివిటీ వస్తుంది. అది వెయ్యాలని అనుకుంటే, అన్ని రాజకీయ పార్టీలు కూర్చుని, సమయం తక్కువగా ఉంది కనుక నామినేషన్ ఇచ్చి చెయ్యమంటే, అందరి ఆమోదంతో నామినేషన్ ఇచ్చి పని ప్రారంభిస్తే, వెయ్యడానికి వీలు లేదని తీవ్రవాదులు బెదిరించిన పరిస్థితి వచ్చింది. అప్పుడు అక్కడి మహిళలు '' మా ఊరికి రోడ్డు వేస్తామంటే కాదనడానికి మీరెవరు'' అని తిరుగుబాటు చేసి, అక్కడ నిలబడి వారు పని చేయించే పరిస్థితికి వచ్చారు. పబ్లిక్ సెంటిమెంట్స్‌ను దృష్టిలో పెట్టుకునే అవసరం ఉంది. నేను అడుగుతున్నాను. చాలా గ్రామాలలో చూస్తున్నాము. రాజశేఖర రెడ్డిగారు చెప్పారు. '' మా పార్టీ చర్చలు ప్రారంభించింది'' అన్నారు. ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. వారు మాట్లాడేటప్పుడు మరొక మాట అన్నారు ''గ్యాంగ్ వార్స్'' అన్నారు. అటు పోలీసులు, ఎక్స్‌ట్రీమిస్ట్‌లు, గ్యాంగ్ వార్స్ అని అన్నారు. మనం ఎనలైజ్ చేసుకోవాలి. ప్రజాస్వామిక ప్రభుత్వంలో ....

(ఇంటరప్షన్ )

మ .1.30

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- గ్యాంగ్ వార్ అని నేను అనలేదు ముఖ్యమంత్రి గారు. వ్యాస్ గారు నాతో అన్నారు అన్న విషయం చెప్పాను. Vyas, senior IPS Officer, who was unfortunately killed by extrimists వారు కూడా అన్నారు అని అన్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అంటే నేను అనేది ఇక్కడ రిలవెన్స్ కాదు అని నా అభిప్రాయం. నేను వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాను.

(అంతరాయం)

శ్రీడి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- వారు అనలేదు అని చెబుతుంటే వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నాను అని రాంగ్ ఇంటర్‌ప్రటేషన్ చేస్తే ఎలా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- దానికి నేను ఏమీ మాట్లాడడం లేదు. రాంగ్ ఇంటర్‌ప్రటేషన్ చేయలేదు. సమయస్ఫూర్తి ఉండాలి. దానికి చెప్పాను. మీరు ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి. జనార్ధన రెడ్డి గారు మాట్లాడినప్పుడు ఆ బాధలు పడేవారికే అర్థం అవుతుంది. సభ్యులు ఏ విధంగా ఫీల్ అయ్యారో ఆయన మీద ఎన్నిసార్లు అటాక్ అయిందో వారు లేనప్పుడు ఆయన ఇంటి మీద అటాక్ అయ్యి గన్‌మాన్‌ను ఒకరిని చంపేసి ఎంత బీభత్సాన్ని సృష్టించారో అనుభవించిన వారికే ఆ బాధ తెలుస్తుంది. దయాకర్ గారు కాని ఇక్కడ ఉండే మెంబర్స్ పరిస్థితి ప్రతి రోజు చూస్తున్నాము. గోవర్ధన్ మీ పార్టీలో ఉన్నారు. సారయ్య గారు ఉన్నారు. చనిపోయిన రాగ్యానాయక్ గారి మిసెస్, మాధవ రెడ్డి గారి మిసెస్ ఉన్నారు. అవన్ని తలచుకుంటే మనకు అర్థం అవుతుంది. ఈ రోజు ఒక మాట మనం గుర్తు పెట్టుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఉంటూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసులను లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడం కోసం మనం నియమించుకున్న వ్యవస్థ. మనం నియమించుకున్నప్పుడు ఈ రోజు కూడా పోలీసులు తప్పు చేస్తే ఏ ఆఫీసర్‌ని సస్పెండ్ చేయడానికైనా, ఏ ఆఫీసర్‌ని అయినా ఉద్యోగం నుంచి తీసి వేయడానికి అయినా సరే మనకు ప్రజాస్వామ్యంలో హక్కు ఉంది. నిన్నా, మొన్నా అందుకే చెప్పాను. పోలీసులను తప్పు పట్టవలసిన అవసరం ఉంది. పోలీసులు తప్పు చేస్తే వారిని తప్పు పట్టవలసిన అవసరం ఉంది. అక్కడ ఇన్సిడెంట్ జరిగిన తరువాత ఆ స్పాట్‌కు పోవాలంటే ముగ్గురు పోలీసు అధికారులలో ఎస్ఐ ఒక పక్క, సిఐ ఒక పక్క ఓఎస్‌డి ఒక పక్క నడిచి వెళ్లారు. జీపులలో వెళ్లాలంటే, తిరిగి రావాలంటే ఏ విధంగా వస్తామో అని భయపడుతూ వచ్చే పరిస్థితి. దారిలో ల్యాండ్ మైన్స్, పక్కన ల్యాండ్‌మైన్స్ పెడుతూ హతమార్చే పరిస్థికి వస్తున్నారు. వారికి 24 గంటలూ ఒకటే కాన్‌సన్‌ట్రేషన్. ప్రజా ప్రతినిధులను, పోలీసులను హతమార్చడమే కార్యక్రమం. మనకు 176 పనులు. ఒకపక్క అభివృద్ధి కార్యక్రమాల పనులు చూడాలి. ప్రజలను చూడాలి. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు చూసుకోవాలి. పోలీసుల పైన ఎక్కువ బాధ్యతలు ఉంటాయి. ఇంత టెన్షన్‌లో పోలీసు స్టేషన్‌లో కూర్చుని ఏమి అవుతుందో తెలియని పరిస్థితిలో పనులు చేసే స్థితికి వస్తున్నాము. దారిలో పోతుంటే ఎప్పుడు ఏమవుతుందో తెలియని పరిస్థితి. ఎందుకు వచ్చింది? ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో దీనిని మనం అందరం కూడా రాజకీయ పార్టీలు ఈ ప్రజాస్వామ్యం పైన బేస్ అయ్యి అదే మాదిరిగా కాన్‌స్టిట్యూషన్ మీద నమ్మకం ఉండి మనం వచ్చాము. ఈ రోజు వారిని మనం అడిగేది మీరు కూడా మెయిన్ స్ట్రీమ్‌లోకి రండి అని ఇక్కడ మాట్లాడినప్పుడు సభ్యులు చెప్పారు. మినిస్టర్ గారు చెప్పారు. అందరూ ఒకటే మాట చెప్పారు. మీరు కూడా మెయిన్ స్ట్రీమ్‌లోకి రండి. జనజీవన స్రవంతిలోకి రండి అదే మాదిరిగా డెమక్రసీ పైన నమ్మకం పెట్టుకోండి. మీరు కూడా ప్రజల దగ్గరకు వెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయండి. ఆ విధంగా ప్రజల వోట్లు వేయించుకుని మీరు గవర్నమెంట్ ఇవ్వమని ఇదే హౌస్‌కు రమ్మని పిలుస్తున్నాము. ఇది తప్పా అని అడుగుతున్నాను. అదే మాదిరిగా గుమ్మడి నర్సయ్య గారు సిపిఎమ్, కమ్యూనిస్ట్ పార్టీ అయినా వారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఆ విధంగా ఉంటే

ఈ రోజు రాజశేఖర రెడ్డి గారు ఒక మాట అన్నారు. వారి పార్టీ సిద్ధాంతం చెప్పారు. డిస్కస్ చేయమన్నారు. నేను కూడా కాదనలేదు. చర్చల కోసం ఇది ఆల్ ఇండియా లెవల్లో చేయాలంటే ఇది సాధ్యం కాదు. ఆల్ ఇండియా లెవల్లో ఈరోజు ఈ పార్టీ ఉంది. ఆల్ ఇండియా లెవల్లో మేము చర్చించము ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో మేము చర్చిస్తాము అంటే ఈ రోజు కమ్యూనిస్ట్ పార్టీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య చాలా స్పష్టంగా చెప్పారు. ఇది సాధ్యం కాదు. మీరు ఏదైతే వయొలెన్స్ అంటున్నారో, మీరు ఏదైతే తుపాకులు అంటున్నారో, దానికి రాజ్యాంగం కావాలి అనుకుంటున్నారు. ఆయుధ పోరాటం పైన నమ్మకం ఉన్నపుడు మేము చర్చించి సాధించేది ఏమిటి అని వెస్ట్ బెంగాల్‌లో చాలా స్పష్టంగా చెప్పారు. వెస్ట్ బెంగాలే కాదు. చాలా రాష్ట్రాలు చాలా స్పష్టంగా చెప్పాయి. మనం కూడా మాట్లాడాము. అయినా కూడా అపోజిషన్ పార్టీలు చెప్పారు. ఎన్ని మాట్లాడినా ఏమి ఫలితం వచ్చింది? వారు ఒక్కటే మాట చెప్పారు. ఫస్ట్ టైమ్ కూడా మేము సాయుధ పోరాటం కంటిన్యూ చేస్తాము అయినా కూడా చర్చకు వస్తాము అంటే మనం ఏమి చర్చలు జరపాలి? మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం కూడా చెప్పాము. చర్చలకు సిద్ధంగా ఉన్నాము. సాయుధ పోరాటం కరక్టు కాదు. ప్రజాస్వామ్యం పైన నమ్మకం ఉంటేఈ రోజు కూడా చర్చిస్తామని చెప్పడం జరిగింది. మీరు కూడా తీర్మానంలో ఎమెండ్‌మెంట్ పెట్టినప్పుడు అదే విషయం మీరు అపీల్ చేశారు. మీరే ఆ ఎమెండ్‌మెంట్ పెట్టారు. ఆ దృష్టితో ప్రభుత్వం ముందుకు పోతున్నది తప్ప ఇంకొకటి కాదు.

ఈ రోజు ప్రభుత్వం కనుక చూస్తే ఆర్‌టిసి డ్రైవర్ కాని, కండక్టర్ కాని వారు ఏమి తప్పు చేశారు? పాపం వారు ఆ ఏరియాలో పని చేయాలి. మనం వారికి ఆ ఏరియాలో డ్యూటీ ఇచ్చాము. వారిద్దరూ చనిపోయారు. ఈ రోజు ఆ వ్యక్తులు చనిపోయినప్పుడు ఆ ప్రాంతంలో ఉండె ఆర్‌టిసి డ్రైవర్స్, కండక్టర్స్ స్ట్రైక్ చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో ఎక్కడా బస్సులు పని చేయడం లేదు. మేము ఎవరమూ పని చేయలేము అని నిలబెట్టే పరిస్థితి వచ్చింది. అయితే దీని మీద మనం అందరమూ కుడా ఆలోచించాలి. వీళ్ల చేసిన పనికి జిల్లా అంతా సఫర్ అవుతోంది. ఏఎన్ఎమ్స్ ఉన్నారు. ఇంకో స్టాఫ్ ఉన్నారు. వారందరూ పని చేయము అంటే మారు మూల ప్రాంతాలకు ప్రభుత్వ సదుపాయాలు, ప్రభుత్వ సౌకర్యాలు ఏ విధంగా ఇవ్వగలుగుతామో ఆలోచించాలి. కొంతమంది మాట్లాడారు. అక్కడ హెల్త్ బాగాలేదు అన్నారు. అక్కడకు డాక్టర్లు పోవాలంటే భయపడే పరిస్థితి వస్తుంది. అక్కడ ఎమ్.ఆర్.ఓ ఉంటున్నారు. ఊరికి పోవాలంటే భయపడే పరిస్థితి ఉంది. ఏ విధంగా న్యాయం జరుగుతుంది అని మిమ్ములను అడుగుతున్నాను. ఈ విధంగా ఆలోచించకుండా మాట్లాడడం కరక్టు కాదు. ప్రజాస్వామ్యంలో ఒకటి గుర్తు పెట్టుకోవాలి. డెమక్రసీ పర్‌ఫెక్ట్‌గా జరగాలంటే ప్రజాస్వామ్యంలో ఎప్పుడు కూడా హింసకు తావు లేదు. మహాత్మాగాంధీ పోరాటం కూడా మన దేశంలో మనం చూశాము. Biggest democracy in the world. అమెరికా తరువాత ఇంత పెద్ద డెమక్రసీ పెట్టుకుని ఈ డెమాక్రసీలో హింసను ప్రతి ఒక్కరు ఖండించకపోతే ప్రజాస్వామ్యానికి ముప్పు వచ్చే పరిస్థితి వస్తుంది. ఇది మనం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. అందుకని మనం అందరమూ కూడా ఆలోచించుకోవాలి. నేను ఒక్కటే చెబుతున్నాను. రాజకీయాలు ఉంటాయి. వ్యక్తులు ఉంటారు. సమాజం శాశ్వతం. ఏ వ్యక్తి అయితే, ఏ రాజకీయ పార్టీ అయితే ప్రజాస్వామ్యం పైన నమ్మకం ఉందో వారందరు కూడా ముక్త కంఠంతో ముందుకు పోవలసిన అవసరం ఉంది. ఇలాంటి వయొలెన్స్ కాని, ఘాతుకాలు కాని అందరమూ ముక్త కంఠంతో ఖండించినప్పుడే ప్రజలకు నమ్మకం ఉంటుంది. ప్రజలకు ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంటుంది. రాజకీయ పార్టీలను అభినందించే పరిస్థితి వస్తుంది. ఒక మాటలో చెప్పాలంటే మనం అందరమూ కూడా పోటీపడి గట్టిగా మాట్లాడవలసిన అవసరం ఉంది. ఈ రోజు ఈ హౌసులో ఆలోచిస్తే నిన్నటి వరకు బయట ఎవరూ మాట్లాడేవారు కాదు. దానికి కూడా కారణం ఉంది. ఈ రోజు మళ్లీ మేము బయటకు పోయిన తరువాత తిరిగి వస్తామా, మా మీద ఏమైనా కాన్‌సన్‌ట్రేట్ చేస్తారా అని చాలా మంది భయపడే పరిస్థితికి వస్తున్నారు. ఇక్కడ అన్ని రాజకీయ పార్టీల వారము ఉన్నాము. ప్రతి ఒక్క ఎమ్.ఎల్.ఏ, ఎమ్‌పిపి మనసులో ఉంది. ప్రజలు మనకు వోట్లు వేస్తే ఆ ఊరికి పోయి రావాలంటే భయపడుతున్నాము. ఎక్కడికైనా పోవాలంటే ఫ్రీగా పోలేము. అదే మాదిరిగా ఎప్పటికప్పుడు పోలీసులు వచ్చి మీరు ఈ ఊరికి పోవద్దు వచ్చేయండి అని చెప్పే పరిస్థితి ఉంది. ఇది ప్రజాస్వామ్యమా అని అడుగుతున్నాను. ఇంత టెన్షన్‌లో పని చేస్తున్నాము. మారు మూల ప్రాంతాలకు పోవాలంటే ఎంతో భయం. ఏ విధంగా తప్పించుకు రావాలా, లేకపోతే అక్కడ నుంచి ఏ విధంగా

బయట పడాలి అన్న ఆలోచన. దీనిని అందరమూ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది అని తెలియజేసుకుంటున్నాను. అందుకని మరొకసారి ఈ హౌస్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాము అని మిమ్ములను అందరినీ విజ్ఞప్తి చేస్తున్నాను. వారిని కూడా మెయిన్ స్ట్రీమ్‌లైన్‌లోకి రమ్మంటున్నాము. ఇలాంటి వయొలెన్స్ చేసి, ప్రజాస్వామ్యానికి విఘాతం చేసే పరిస్థితి కనుక వస్తే మనం అందరం కూడా ప్రజాస్వామ్యం కోసం ప్రజల కోసం ప్రజలకు పీస్ ఇవ్వడం కోసం ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ఎక్కడైతే లా అండ్ ఆర్డర్ ఉండదో మీరు ఎన్ని వందల కోట్లు, ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టినా దాని ఫలితాలు ప్రజలకు పోవు. అభివృద్ధి అన్నది మనం కూడా లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేస్తే తప్ప ప్రజలకు పీస్ ఇస్తే తప్ప మనం అనుకున్న ప్రగతిని సాధించలేము. అందుకే ఈ సభ ద్వారా మళ్లీ ఒకసారి మనవి చేస్తున్నాను. ఇప్పుడు రాజశేఖర రెడ్డి గారు చెబుతున్నారు. మెడికల్ కాని, అవన్నీ కూడా మనం చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

మ. 1.40

బడ్జెట్ లేకపోయినా సరెండరైన తీవ్రవాదులకు కానీ అదే మాదిరిగా చని పోయిన వ్యక్తులకు కానీ ఇమీడియట్‌గా డబ్బులు ఇవ్వమని నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఈ రోజు హోం మినిష్టర్‌గారు చెప్పినట్లు ఎంతో డబ్బులు ఖర్చు పెడుతున్నాము. ఇంకో ప్రక్క నుంచి ఆలోచిస్తే ఈ రోజు ఎవ్వరైతే సరెండర్ అవుతున్నారో వారు జీవితంలో ఒక అలవాటు పడిపోయి హైదరాబాద్‌లో పునరావాసం ఏర్పరచుకుని శాంతి భద్రతల సమస్యలను క్రియేట్ చేసే పరిస్థితికి వచ్చారని మనమే చర్చించుకునే పరిస్థితికి వస్తున్నాము. వాళ్లలో మార్పు తేవడం కోసం ప్రయత్నం చెయ్యాలి. ఎవ్వరైతే చెడు దారి పట్టారో వారిని మరల మెయిన్ స్ట్రీమ్‌కు తీసుకురావాలి. ఈ రోజు పెద్దిరెడ్డిగారు మాట్లాడుతూ వాళ్లు కూడా మన గ్రామాలలో వుండే వారేనని, మనతో వుండే వాళ్లే అని, కొన్ని సందర్భాలలో ఆ విధంగా తప్పుడు దారిలో పోయారని చెప్పారు. నేను చాలా మందితో ఇంటరాక్ట్ అయ్యాను. చాలా మందికి 'మావో ' సిద్ధాంతం కానీ, 'కమ్యూనిస్ట్ ' సిద్ధాంతం కానీ తెలియని వాళ్లు పెద్ద వాళ్లతో విరోధం వుండి తీవ్ర వాదంలోకి వెళ్లారు. కొంత మంది వివాహ సమస్యలు వుండి ఇంటిలో గొడవ వుండి వెళ్లిపోవడం జరిగింది. లోతుకు వెడితే ఇలాంటివి చాలా వున్నాయి. మరొకసారి ఈ హౌస్ ద్వారా రాష్ట్ర ప్రజానీకాన్ని కోరుతున్నాను. తీవ్ర వాదులందరు మెయిన్ స్ట్రీమ్‌కు రావాలి. అలా రాకపోతే ఈ సమస్యలు తప్పవు. అలా గాకుండా ప్రతి ఒక్కరు మెయిన్ స్ట్రీమ్‌కు రావాలని కోరుకుంటున్నాను. సభ్యులు ఇచ్చిన సజషన్స్‌ను గుర్తు పెట్టుకుని వాటిని ఎంత వరకు ఇంప్లిమెంట్ చేయగలమో అంత వరకు చేయడానికి ముందుకు పోతామని తెలియజేసుకుంటున్నాను. చని పోయిన వాళ్లకు కొంత ఆర్థిక సహాయం ఇచ్చాము. అదే మాదిరిగా ఎంప్లాయ్‌మెంట్ కూడా ఇవ్వగలిగాము. ప్రభుత్వం లిబరల్‌గా చేయగలిగినంత చేసింది. కానీ చని పోయిన వారి ప్రాణాలను ఎవ్వరము తేలేము. ఆ చని పోయిన వ్యక్తుల పట్ల నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM SPEAKER: The question is:

"That this House unanimously condemns the brutal killing of innocents in a bus balst incident by the People's War Extremists in Warangal district on 18.11.2002.

This House deeply condoles the death of innocent people and conveys its deep sense of sympathy to the members of the bereaved families.

This House also reiterates its appeal to the People's War Group and other Left Wing Groups to join the mainstream as there is no place for violence and armed struggle in a democracy."

(Pause)

The resolution was adopted.

MADAM SPEAKER: To pay respects to the departed souls I request all the members to rise and observe silence for two minutes.

(The Members stood in silence for two minutes)

MADAM SPEAKER: The subject matters on today's agenda are postponed to tomorrow, the 20th November, 2002.

The House then adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 20th November, 2002.

(The House adjourned at 1.43 p.m. to meet again at 8.30 a.m. on Wednesday, the 20th November, 2002)

--------